ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 12.9.2025
సంపుటి : 21
సంచిక : 358
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## విద్యాభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం

- స్వచ్ఛంద సంస్థల సహకారంతో డిజిటల్ క్లాసులు
- మంచు లక్ష్మికి ప్రత్యేక అభినందనలు
- ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ
- ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- మంథనిలో విస్తృత పర్యటన



5

## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు
# పూర్తి చేయండి



### కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం

- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు
- పర్యాక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు
- శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్
- రైల్వే అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి



పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.

**హైదరాబాద్, (నినాదం):** భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించు కోవాలని ముఖ్యమంత్రి సూచిం చారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖా భివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే ➤ 2వ పేజీలో..

## బిజెపి ఓట్ చోరీకి
# పాల్పడుతుంది

- ఓట్ చోరీపై అణుబాంబులాంటి ఆధారాలు
- పునరుద్ఘటించిన కాంగ్రెస్ నేత రాహుల్



**లక్నో:**ఓట్ చోరీ గురించి త్వరలో 'అణుబాంబు లాంటి ఆధారాలు' వెల్లడిస్తా నని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. బిజెపి ఓట్ చోరీకి పాల్ప డుతుం దని పునరుద్ఘాటించారు. ఓట్ చోరీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సాక్ష్యాధారాలను వెల్లడించానని, భవిష్యత్తులో' హైడ్రోజన్ బాంబ్ వంటి ఆధారాలు బయటపెడతానని అన్నారు. తన నియోజకవర్గం బరేలీలో రెండు రోజుల పర్యటన కోసం రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్ చేరుకున్న సంగతి తెలిసిందే. గురువారం జిల్లా అభివృద్ధి ➤ 2వ పేజీలో..

## సోనియాగాంధీకి ఢిల్లీ కోర్టులో ఊరట



### ఓటర్ నమోదుపై దాఖలైన కేసు కొట్టివేత

**న్యూఢిల్లీ, (నినాదం):** కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీకి ఢిల్లీ కోర్టులో ఊరట లభించింది. ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన ➤ 2వ పేజీలో..

## నేడు రాధాకృష్ణన్
# ప్రమాణం చేసే ఛాన్స్

- రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు
- హాజరుకానున్న మోడీ తదితరులు
- మహా గవర్నర్‌గా రాజీనామా..
- గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, (నినాదం):** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. ➤ 2వ పేజీలో..



2

## చత్తీస్ గడ్‌లో
# భారీ ఎన్‌కౌంటర్

- 10 మంది మావోయిస్టులు మృతి
- మృతుల్లో అగ్రనేత మోడెం బాలకృష్ణ
- హనుమకొండ జిల్లా మడికొండ వాసి

5

## హమాస్ నేతలు లక్ష్యంగా ఖతార్‌పై దాడులు

### దాడులను సమర్థించుకున్న నెతన్యాహు



**టెల్ అవీవ్:**హమాస్ కీలక నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ చేసిన దాడులను పలు దేశాలు ఖండించాయి. అయితే, ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థించుకున్నారు.

మిగతా 2వ పేజీలో..

## ఏపీ లిక్కర్ స్కాంలోసిట్ ముమ్మర దర్యాప్తు

### జగన్ సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సోదాలు

**అమరావతి, (నినాదం):**ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేపట్టారు.



మిగతా 2వ పేజీలో..

## 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

- అక్కడి ప్రజల్లో సర్వత్రా ఆసక్తి
- ఎలాంటి హామీలు ఇస్తారన్న ఉత్కంఠ

**న్యూఢిల్లీ, (నినాదం):**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 13న కల్లోలిత మణిపూర్‌ను సందర్శించనున్నారు. విదేశాలకు వెళుతున్న మోడీ మణిపూర్ మాత్రం ➤ 2వ పేజీలో..



## ట్రంప్ చెలగాటం...
# భారత్‌కు ఇరకాటం


### అమెరికాతో జాగ్రత్తగా ఉండడమే మేలు



**వాషింగ్టన్:**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హఠాత్తుగా భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం, తరవాత స్నేహం కోసం అర్రులు చాచడం చూస్తుంటే ఇదంతా ఓ వ్యూహం ప్రకారమే చేస్తున్నారని తెలుసుకోవచ్చు. బెదిరించి గుప్పిట్లో పెట్టుకోవడం లేదా మరేదో కారణంగా చూడాలి. ఒక దశలో ఆయన ఐరోపా సమాఖ్యకు కూడా భారత్‌పై 100శాతం పన్నులు విధించాలని డిమాండ్ చేశారు. మాస్కోను శిక్షించాలంటే ఇలా చేయాలంటూ ఓ వింత వాదన వినిపించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ తన మిత్రుడని.. భారత్‌తో ఓ ఒప్పందం కుదురు తుందని మళ్లీ స్వరం మార్చారు. గతంలో అమెరికా ఇటువంటి వైఖరిని అనుసరించడాన్ని భారత్ చూసింది. ➤ 2వ పేజీలో..

## గ్రూప్-1 అవకతవకలపై
# నిగ్గు తేల్చాలి

- రేవంత్‌ను సర్కార్‌ను యువత క్షమించదు
- ట్వీట్ చేసిన కెటిఆర్



**హైదరాబాద్, (నినాదం):**గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రె స్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్ధత, కాసుల కక్కుర్తి కల గలిసి అనేక అవకతవకలకు కారణమయిందని చెప్పారు. హైకోర్టు ఆదే శించినట్లు పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'సర్కారు కొలువుకోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలు వైన సమయాన్నీ, అమ్మా, నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ ➤ 2వ పేజీలో..

## గొర్రెల స్కామ్ కేసులో
# ఈడి దూకుడు

- విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు
- కోట్లు గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన ఇడి



2

గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది.

## లిక్కర్ స్కామ్‌లో జగన్
# 3వేల కోట్ల దోపిడీ

- మద్యనిషేధం పేరుతో 30వేల మహిళల తాళ్లు తెంచారు
- కాకాణి అక్రమాలు, భూ దందాలు బయట పెడతా
- విలేకర్ల సమావేశంలో సోమిరెడ్డి హెచ్చరిక

**నెల్లూరు, (నినాదం):** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో జగన్ అండ్ కో రూ.3 వేల కోట్లు దోచుకున్నారని మాజీమంత్రి, సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. వైసీపీ హయాంలో మద్య నిషేధం అని చెప్పి 30వేల మంది మహిళల తాళ్లు తెంచిన ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. గురు వారం నెల్లూరులో సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి టీడీపీని, తనను ➤ 2వ పేజీలో..





## లిక్కర్ స్కామ్‌లో
# జగన్ 3వేల కోట్ల దోపిడీ

తిట్టందే తిన్నది అరగదని... తిన్నది అరగక ఆపరేషన్ చేయిం చుకున్నది కాకణినేనని ఎద్దేవా చేశారు. కాకాణి, రామిరెడ్డిపై ఎనిమిది కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక అర్హత కాకాణికి లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు సంక్షేమం, నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. అనంత పురంలో జరిగిన సూపర్ సిక్స్ సభను ప్రజలు విజయవంతం చేశారని చెప్పుకొచ్చారు. నెల్లూరులో సాగరమాల నేషనల్ హైవే రోడ్డు పనులు అద్భుతంగా జరుగుతున్నాయని వివరించారు. ఏఎంఆర్, మేకపాటి కుటుంబ సభ్యులు నిజాయితీగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. గ్రావెల్, ఇసుకకు వారు డబ్బులు కట్టి తోలుకుంటు-న్నారని స్పష్టం చేశారు. ఆ నిర్మాణ పనులను వైసీపీకి చెందిన వ్యక్తులే చేస్తున్నారని క్లారిటీ ఇచ్చారు. కాకాణికి సిగ్గు, శరం లేదని విమర్శించారు. త్వరలో కాకణి చేసిన భూ దోపిడీని ఆధారాలతో సహా బయట పెడుతానని హెచ్చరించారు. కాకాణివి అన్ని నిరాధార ఆరోప ణలే. ఆయన చేసిన అవినీతి, అన్యాయాల నుంచి తప్పిం చుకోలేడు. కాకాణికి అవినీతి, అక్రమాలు, దోపిడీలు చేసిన దాంట్లో పీహెచ్‌డీ చేసిన అనుభవం ఉంది. 204 రోజులు తప్పించుకొని తిరిగి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తిని జగన్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడుగా చేశాడు. కాకణికి దోపిడీలో పీహెచ్‌డీ క్రింద డాక్టరేట్ ఇవ్వాలి. పుచ్చలపల్లి, నల్లపురెడ్డి, నేదురుమల్లి, బెజవాడ లాంటి వాళ్లు ఏలిన నెల్లూరు జిల్లాలో.. కాకాణి లాంటి వారిని జిల్లాలో చూడాల్సి వస్తోంది. మేము అధికారంలోకి వస్తే అని కాకాణి బెదిరిస్తున్నాడు.. మేము భయ పడం. కోర్టు ఆర్డర్‌ను కాకణి లెక్క చెయడం లేదని.. ఆయన బెయిలును రద్దు చేయాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ఏపీ లిక్కర్ స్కాంలోసిట్ ముమ్మర దర్యాప్తు

సునీల్ రెడ్డికి చెందిన పది కంపెనీల్లో సోదాలు జరుగుతున్నాయి. పది కంపెనీలకు గానూ ఐదు కార్యాలయాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నంల్లోని ఐదు కార్యాలయాల్లో సోదా లు నిర్వహిస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్3 స్నేహ హౌస్, బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2 సాగర్ సొసైటీ, కాటేదాన్ రాజేందర్ నగర్, ఖైరతా బాద్ కమలాపురి కాలనీ ఫేజ్ వన్‌లో ఉన్న కార్యా లయా ల్లో సోదాలు చేస్తున్నారు. వాల్తేర్ రోడ్ వెస్ట్ వింగ్ విశాఖపట్నంలో ఉన్న మరో కార్యాలయంలో సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ విశాఖ పట్నంల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు సిట్ అధికారులు హైదరాబాద్‌లోని 8 కంపెనీలకు గానూ 4 కార్యాలయాలు, విశాఖ పట్నంలోని రెండు కంపెనీల్లో ఒక కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు సునీల్ రెడ్డి. ఆర్ ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ స్మార్ట్ ఇన్‌ఫ్రా కాన్, గ్రీన్ టెక్ ఇంజనీరింగ్ సిస్టమ్స్, శేఖర్ ఫౌండేషన్, గ్రీన్ టెల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ కార్ట్ మీడియా, వయొలేటా ఫర్నిచర్స్, గ్రీన్ స్మార్ట్, జెన్సీస్ పెట్రో కెమికల్స్ అండ్ లాజిస్టిక్స్, గ్రీన్ ఫ్యూయల్స్ గ్లోబల్ ట్రేండింగ్ కంపెనీలు నిర్వహిస్తున్నారు సునీల్ రెడ్డి. ప్రైవేట్ లిమిటెడ్, రర, ఫౌండేషన్ హోదాల్లో సునీల్ రెడ్డి కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేస్తుండటంతో కీలక ఆధారాలు లభ్యమయ్యే అవకాశాలు ఉన్నాయి.

## గొర్రెల స్కామ్ కేసులో ఈడి దూకుడు

**హైదరాబాద్:** గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికా రులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావా లని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు- మేర మోసం చేసినట్టు ఈడీ దృష్టి కి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకు న్నట్టు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. గొర్రెల స్కాంలో మోసపోయా రంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిం దే. బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు కావా లంటూ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఏసీబీ విచారణ ఆధారంగా ఈడీ కూడా దర్యాప్తులోకి దిగింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు గుర్తించింది ఈడీ. ఈ స్కాంకు సంబం ధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు తెలుస్తోంది. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై పథకం నిధులను స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్న క్రమంలో ఈ కేసును సీరియస్‌గా తీసుకుంది ఈడీ. గొర్రెలు కొనకుం డానే కొన్నట్టు రికార్డులు తయారుచేశారని.. కోట్లు కొట్టేశారని ఆరోపి స్తోంది ఏసీబీ. ఈ స్కాం ద్వారా వేలకోట్లు చేతులు మారాయని ఆరోప స్తోంది ఏసీబీ. ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్థక శాఖకు చెందిన సీనియర్ అధికారులను అరెస్ట్ చేయగా.. అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్డీపై కూడా కేసు నమోదయ్యింది.

## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడువు

అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజం గా అలాంటి టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అం శాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమ తుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదిం చారు. అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ ఇవ్వడమే కాకుండా.. ఈ తరహ బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరిం చాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాం శమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

### అటవీ అమరులకు నివాళి అర్పించిన అధికారులు

**నంద్యాల:** భారతదేశంలో ప్రతి ఏటా సెప్టెంబర్ 11న జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం జరుపుకుంటారు. దేశంలోని అడవులు, వన్నె ప్రాణులను రక్షించడానికి తమ ప్రాణాలను త్యాగం చేశారు. పట్టణానికి సమీపాన పాత నగరవణంలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. పవీణ్ కుమార్ డోన్ డిఆర్ఓ రవీంద్రనాయక్, బనగానపల్లె డిఆర్ఓ పాణ్యం డిఆర్ఓ డోన్ ఫారెస్ట్ సిబ్బంది, నంద్యాల జిల్లాలోని అటవీశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో అటవీ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

జనరల్ మేనేజర్ సంజయ్కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతిం చారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. సీఎంతో పాటు ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్లను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాద నలకు అనుగుణంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికా రులకు సూచించారు. హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు- చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపో తుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసర మైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలం గాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. వికారాబాద్ కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో పాటు గద్వాల డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా చేపట్టాలన్నారు. వరంగల్లోనూ రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలని, భూపా లపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని సూచించారు. కాజీపేట జంక్షన్లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరా బాద్తో పాటు వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుం దని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# సోనియాగాంధీకి ఢిల్లీ కోర్టులో ఊరట

పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980లో ఓటర్‌గా రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపిస్తూ ఢిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఆ వ్యవహారంలో ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 1983లో సోనియాకు భారత పౌరసత్వం వచ్చింది. 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గత నెల భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు సోనియా పేరును చేర్చారని పేర్కొన్నారు. అప్పటికీ ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నారని రాసుకొచ్చారు. అయితే దానిపై విమర్శలు రావడంతో 1982లో ఓటర్ జాబితా నుంచి ఆమె పేరు తొల గించారని, 1983లో మళ్లీ కనిపించిందని వెల్లడించారు. అప్పుడు కూడా పౌరసత్వం రావడానికన్నా ముందే మళ్లీ జాబితాలోకి పేరు వచ్చి చేరిందని విమర్శించారు. రాజీవ్‌ను వివాహమాడిన తర్వాత పౌరసత్వం రావడానికి 15 ఏళ్లు ఎందుకు పట్టిందని ఇక్కడ ప్రశ్నించడం లేదు. ముందే ఓటర్ జాబితాలో ఆమె పేరు కనిపించడం ఎన్నికల ప్రక్రియ దుర్వినియోగం కాకపోతే ఇంకేంటని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే దాఖలైన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది.ఈ పిటిషన్‌దారు వికాస్ త్రిపాఠి తరపున హాజరైన సీనియర్ న్యాయవాది పవన్ నారంగ్ బుధవారం ఈ పిటిషన్‌పై వాదన వినిపించారు. ముందుగా పౌరసత్వ పరిమితిని పూర్తి చేయాలని, తర్వాత వారు ఆ ప్రాంత నివాసి అవుతారని పేర్కొన్నారు. 1980లో రేషన్ కార్డు లేదా పాస్‌పోర్ట్ నివాస పత్రంగా ఉండిఉంటుందని అన్నారు. ఆమె భారతీ య పౌరురాలైతే.. 1982లో ఆమె పేరును ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. అప్పుడు ఎన్నికల సంఘం రెండు పేర్లను తొలగించిందని, ఒకటి విమాన ప్రమాదంలో మరణించిన తర్వాత సంజరుగాంధీది, మరొకటి సోనియాగాంధీదని ఆయన అన్నారు. ఎన్నికల సంఘం తప్పును గుర్తించిందని, ఓటర్ల జాబితా నుండి ఆమె పేరును తొలగించాలని ప్రయత్నించిందని నారంగ్ అన్నారు. 1980 సెప్టెంబర్ 4న న్యూఢిల్లీ నియోజకవర్గం ఓటరు జాబితాలో ఆమె చేర్చారని, అనంతరం 1982లో తొలగించారని అన్నారు. భారత పౌరసత్వం పొందిన తర్వాత 1983లో తిరిగి నమోదు చేయబడిందని అన్నారు. 1983లో సోనియాగాంధీ భారత పౌరసత్వం పొందారనే ఆరోపణపై దర్యాప్తు కోసం పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బిఎన్ఎస్ సెక్షన్ 175(4) కింద ఈపిటిషన్ దాఖలు చేయబడింది.

# మెదక్ పట్టణంలో మరోమారు వర్ష భీభత్సం

మెదక్: మెదక్ పట్టణంలో గురువారం ఉదయం వర్షం దంచికొట్టింది. పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మరోమారు ఉదయం వాన దంచి కొట్టడంతో వాగులు ఉధృతంగా ప్రవహించాయి.ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన భారీ వర్షాలు మెదక్ జిల్లాకు అపార నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. చెరువులకు గండ్లు పడడంతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వరద ఉధృతికి ఆర్ అండ్ బీ, పంచాయ తీరాజ్ రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతిన్నా యి. అనేక రూట్లలో రాకపోకలు నిలిచిపో యాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తమయింది. వందలాది విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి, ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయి. సబ్ స్టేషన్లు డ్యామేజీ అయ్యాయి. మైనర్ ఇరిగేషన్ చెరువుల కట్టలకు, కాల్వలకు గండ్లు పడ్డాయి. వందల సంఖ్యలో ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి.

కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన వర్షాలకు మంజీరా నది, హల్దీ, పుష్పాల, పసుపులేరు, గుండు, నక్క వాగులు ఉధృతంగా ప్రవహించాయి. వరద ప్రభావంతో ఆయా మండలాల్లో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నీటమునిగాయి. మెదక్, సిద్దిపేట, రామాయంపేట,

తూప్రాన్ పట్టణాల్లో అనేక కాలనీలు, సంగారెడ్డి జిల్లాలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. సిద్దిపేట జిల్లాలో 99.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కొమురవెల్లి మండలంలో అత్యధికంగా 206.7 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. పట్టణంలోని కోమటిచెరువు మత్తడి దూకింది. శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస నగర్, హైదరాబాద్ రోడ్డు, హౌసింగ్ బోర్డు కాలనీ, ఎన్సాన్ పల్లి రోడ్డు ప్రాంతాల్లో మత్తడి కాలువ పొంగిపొర్లడంతో వరద ఇండ్లలోకి చేరింది.

# 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

వెళ్లడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ ఆయన మణిపూర్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి స్వాంతన కలిగించే అవకాశం ఉంది. బ్రిటిష్ వలసపాలకులు మణి పూర్‌ను కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలుగా విభజించి ఆ రెండిటిని వేర్వేరు పరిపాలనా వ్యవస్థల కింద ఉంచారు. ఈ వేర్పాటు కొండ ప్రాం తాలలో అధికంగా ఉండే కుకీజోలు, మైదాన ప్రాంతా లలో సంపూర్ణ ప్రాబల్యమున్న మెయితీల మధ్య వైమనస్యతను సృష్టించిం చింది. అది క్రమంగా తీవ్రతను సంతరించుకుని ఇప్పటికీ వైష మ్యాలను రగుల్కొలుపుతోంది.కొండ ప్రాంతాలలో ఉండే కుకీజోలు, ఇంకా నాగాలు మొదలైన తెగలవారు రాష్ట్ర జనాభాలో 47 శాతంగా ఉన్నారు. అయితే వీరి అధీనంలో విస్తారమైన భూములు ఉన్నాయి. మైదాన ప్రాం తాలలో ఉండే మెయితీలు రాష్ట్ర జనాభాలో 53 శాతంగా ఉన్నారు వీరికి భూ వసతి తక్కు వే అయినప్పటికీ మొదటి నుంచీ రాజకీయ అధికారం చెలాయిస్తున్న సామాజిక వర్గమిది. భూమి హక్కులతో పాటు- రాజకీయ అధికారంలో అసమ ప్రాతినిధ్యం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. స్వతంత్ర భారతదేశంలో ప్రభుత్వాలు అనుసరిం చిన విధానా లతో ఆ ఘర్షణలు విషమించాయి. రాష్ట్ర రాజకీయాలపై పెత్త నం చెలాయి స్తున్న మెయితీలు తమకు షెడ్యూల్డు తెగ హోదా సాధిం చుకునేం దుకు పూనుకున్నారు. తద్వారా కొండ ప్రాంతాలలోని భూము లను తమ ఆర్థిక బలంతో కైవసం చేసుకోవచ్చనేది వారి ఆలోచన. మణి పూర్ హైకోర్టు 2023 ఏప్రిల్ 14న మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలని ఆనాడు అధికా రంలో ఉన్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వానికి సూచిం చింది. మెయి తీలకు ఎస్టీ హోదా లభిస్తే కొండ ప్రాంతాల భూములు సమ స్తమూ వారి అధీనమవుతాయని తమకు మనుగడే కష్టమవుతుందని కుకీలు ఆందోళనకు గురయ్యారు. తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు కుకీజో లు పోరాటపథం పట్టారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్తిగా మెయితీ పక్ష పాతం వహిం చారు. కుకీజోల అలజడిని నిర్లక్ష్యం చేశారు. పైగా వారిని నార్కో టెర్రరిస్టులు అని నిందించారు. దీంతో కుకీజోలు మే 3న ఒక బృహ త్ నిరసన ప్రదర్శనకు ఉద్యుక్తుల య్యారు. మెయితీలు ప్రతిదా డులకు పూనుకున్నారు. హింస ప్రజ్వరిల్లింది.

అది దావానలంలా రాష్ట్ర మంతటా వ్యాపించింది. వందల మంది బలయ్యారు. వేలాది ప్రజలు నిరా శ్రయుల య్యారు. రెండేళ్లు దాటినా ఆ హింసాగ్నులు ఇంకా పూర్తిగా ఆరనే లేదు. మెయితీలు, కుకీజోలను దహించివేస్తున్న పరస్పర విద్వేషాగ్నులు మణిపురి సమాజాన్ని సైనికీకరణ చేశాయి. సంక్షోభానికి కారకుడైన ముఖ్య మంత్రి బీరేన్ సింగ్ చివరకు పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయిన తరు వాత రాజీ నామా చేశారు. ఆయన స్థానంలో ఎవరిని నియమించాలో తేల్చు కోలేక పోయిన మోదీ సర్కార్ రాష్ట్రపతి పాలనను విధించింది. అయినా పరి స్థితు లు యథాతథంగా కొనసాగుతున్నాయి. మెయితీలతో తమ సహజీ వనం అసాధ్యమని, తమ ప్రాంతాలకు శాసన నిర్మాణ అధికారాలతో కేంద్ర పాలిత ప్రాంత హోదా నివ్వాలని కుకీజోలు డిమాండ్ చేస్తున్నారు. మెయి తీలు, కుకీజోల మధ్య హింసాత్మక ఘర్షణలను నివారించేందుకు ఇరు వర్గా ల ప్రాంతాల మధ్య తటస్థ మండలాల నేర్పాటు చేసి వాటిని కేంద్ర భద్రతా బలగాల కాపలాలో ఉంచారు.

# ట్రంప్ చెలగాటం.. భారత్‌కు ఇరకాటం

భారత్ విషయంలో తియ్యటి కబుర్లు చెబుతూనే.. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పుతున్నారు. ఇదంతా ఆపరేషన్ సిందూర్ తరవాత గమనించవచ్చు. మరో రకంగా చెప్పాలంటే ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకునే క్రమంలో చేస్తున్న విన్యాసంగా చూడాలి. ఎందుకంటే ట్రంప్ మాటలు నిజమే అని నమ్మడం ప్రమాదకరమని విదేశీ నిపుణులు సయితం అభిప్రాయపడ్డారు. సరళంగా జరుగుతున్న భారత్-అమెరికా వాణిజ్య చర్చలు ఆయన పరస్పర విరుద్ధ ప్రకటనల కారణంగా సంక్లిష్టంగా మార్చారు. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పడం, భారత్‌తో చర్చలు జరుపు తానని చెప్పడం, టారిఫ్‌లను 50శాతానికి పెంచడం దీనికి బలమైన ఉదా హరణలు అన్నారు. భారత్‌ను యూరోపియన్ యూనియన్ వ్యతిరేక ట్రాప్ లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నారు. అంటే అధికార బలంతో పరస్పర అంగీ కారంతో ఒప్పందాలు చేసుకొనేలా ఒత్తిడి పెంచడం కావచ్చు. నిజంగానే ఇలాంటి ఒప్పందాలు చేసుకొంటే భారత్‌కు ఎటువంటి ప్రయోజనం ఉండదని నిపుణులు చెప్పారు. ట్రంప్ చేష్టలను తాత్కాలికంగా ఆపినా మన ఎగుమతిదారులకు కష్టాలు తప్పవు. భవిష్యత్తులో అమెరికా కుట్రలకు బలి కాకుండా ఉండలేమని కూడా గ్రహించాలి. ఇలాంటి డీల్స్‌ను తప్పించుకో వాలంటే అమెరికా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఔషధాలు, ఆటోమొబైల్ మార్కెట్లలో మన దేశ ఉత్పత్తులకు ఎంత అవకాశాలు దక్కుతున్నాయో అన్న అంశంపై భారత్ తొలుత స్పష్టత తెచ్చుకోవాలి. ఎందుకంటే టారిఫ్‌ల పెంపు ఇప్పటికే ఎగుమతులు, జీడీపీ అంచనాలపై ప్రభావం చూపిం చాయి. కచ్చితంగా చర్చలు జరిపే బృందం ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లను వెనక్కి తీసుకొనేటట్లు-, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు, బలమైన మార్కె ట్ అనుమతులు సాధించేందుకు ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. లేకపోతే మనకు అందే ప్రతి రాయితీని ట్రంప్ ఒక్క పోస్టుతో దూరం చేసే ప్రమాదం ఉంది. 2030 నాటికి ఇరుదేశాల వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చేలా ప్రయత్నాలు చేయాలి. ఈక్రమంలో అమెరికా చేపట్టిన నాన్ టారిఫ్ చర్యలను కూడా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో కస్టమ్స్ వాల్యు యేషన్ నిబంధనలు, దిగుమతి లైసెన్స్‌లు, వాణిజ్య సంబంధిత పెట్టు బడుల్లో సమస్యలు వంటివి పరిష్కరించుకోవాలి. ఈ ఒప్పందం భారత్ ఆర్థిక శక్తిసామర్థ్యాలు, లౌక్యానికి చిహ్నంగా ఉంటుంది. ట్రంప్‌నకు పట్టు విడుపులతో ఇతర దేశాలతో ఆటలాడటం సరదా కావచ్చు.. కానీ మనకు జీవన్మరణ సమస్యగా మారుతుందని చూడాలి.

## నేడు రాధాకృష్ణన్ ప్రమాణం చేసే ఛాన్స్

సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్ర పతిగా బాధ్యతలు చేపట్టను న్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు చురుగ్గా పూర్తి చేశారు. ప్రాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర విఐపిలు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీ నామా చేశాక జరిగిన ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయం సాధించారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధా కృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోల య్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నా యి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీ నామా చేసారు. మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సి.పి.రాధాకృష్ణన్ వైదొలిగారు. ఈమేరకు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల నూతన ఉపరా ష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో.. గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే తాను రాజీపడని జాతీయవాదినని నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సి.పి.రాధా కృష్ణన్ చెప్పారు. బుధవారం ముంబయిలోని రాజ్‌భవన్‌లో సత్కారం అందు కున్నారు. గవర్నర్‌గా ఇక్కడ కొనసాగిన 13 నెలలు.. ప్రజాజీవితంలో తనకెం తో సంతోషకరమైన సమయమని, ఆ మధుర స్మృతులను ఢిల్లీకి తీసుకువెళ్తున్నానని ఆయన చెప్పారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిదాయక గాథల్ని మా తల్లి చెబుతుండేది. విదేశీ దురాక్రమణదారులపై శివాజీ పోరాడినట్లే దేశంలో అణచివేతపై అంబేద్కర్ పోరు సాగించారు. అలాంటి దార్శనికుల వల్లనే ప్రజాస్వామ్య దేశంగా భారత్ మనుగడ సాగిస్తోంది. ఇదిలావుంటే ఇండియా కూటమి తరఫున పోటీచేసి ఓడిపోయిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి రాధాకృష్ణన్‌ను కలిసి అభినందించారు.

## గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి

పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్. అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకత వకలకు కారణ మయ్యింది. అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతుకోసింది. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ఫెయిల్ అయిన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్న టికీ క్షమించదు. హైకోర్టు ఆదేశం చినట్టు గ్రూప్-1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలి. అవకతవకలపై జుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగ లెవరో తేల్చాలి. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ చేసిన మోస పూరిత వాగ్దానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేస్తున్నానంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## హమాస్ నేతలు లక్ష్యంగా ఖతార్‌పై దాడులు


అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను.. అమెరికా లో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. గురువారం ఆయన ఓ వీడియోలో మాట్లాడారు. హమాస్‌తో యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7 నాటి దాడులను ఆయన ప్రస్తావించారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ.. నాడు యూఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. దాడుల తర్వాత వాటికి కారణమైన ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా చెప్పింది. దీనిపై ఐక్యరాజ్యసమితిలో తీర్మానం కూడా చేసింది. ఇప్పుడు మేము అదే చేశాం' అని నెతన్యాహు పేర్కొ న్నారు. ఈసందర్భంగా అఫ్గానిస్థాన్‌లో అల్-ఖైదా ఉగ్రవాదులను వెంటాడి, అనంతరం పాకిస్థాన్‌లో ఉన్న కరుడుగట్టిన ఉగ్రవాది, అల్‌ఖైదా నేత ఒసామా బిన్‌లాడెన్ ను అమెరికా బలగాలు చంపేసిన విషయాన్ని ఆయన ప్రస్తావిం చారు. తమ చర్యలను ఖండిస్తున్న పలు దేశాలను నెతన్యాహు తప్పుబట్టారు. ఆత్మరక్షణ కోసం, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఇందుకు తమను ప్రశంసించాల్సింది పోయి.. తప్పుబడుతున్నారంటూ అసహ నం వ్యక్తంచేశారు. మరోవైపు.. ఖతార్ పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హమాస్ కు ఆ దేశం సురక్షితమైన స్వర్గధామంగా మారిందన్నారు. ఉగ్రవాదు లకు నిధులు సమకూరుస్తోందన్నారు. ఖతార్‌తో సహా ఉగ్రవాదులకు ఆశ్ర యం కల్పించే దేశాలను ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాం టివారిని బహిష్కరించాలని, లేదంటే చట్టం ముందు నిలబెట్టాలన్నారు. అలా చేయకపోతే.. ఇజ్రాయెల్ చర్యలకు దిగుతుందన్నారు. కాల్పుల విరమణకు సంబంధించి యూఎస్ ప్రతిపాదన మేరకు దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ- అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వారెవరూ ప్రాణా లు కోల్పోలేదు. అయితే, ఈ దాడులను ఖతార్ తీవ్రంగా పరిగణించింది. భారత్‌తో సహా పలు దేశాలు ఈ దాడులను ఖండించాయి.

### యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

**హైదరాబాద్, (నినాదం) :** కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరత ను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా అమీర్ పేట్‌లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైం దని మండిపడ్డారు. గ్రూప్-1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభు త్వానికి ఉందని రామచందర్ తెలియజేశారు. గ్రూప్-1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీలను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్‌రావు కోరారు. ?

## బిజెపి ఓట్ చోరీకి పాల్పడుతుంది

సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిషా) సమావేశానికి అధ్యక్షత వహించారు. కలెక్టరే ట్‌లోని బచత్ భవన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) గురించి మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటక మరియు హర్యానాలో ఎన్నికలు దోచుకో బడ్డాయి. అధికారికంగా మరియు వ్రాతపూర్వకంగా నమోదు చేయబడిన సాక్ష్యాలను సమర్పిం చానని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంచలన, ప్రూఫ్ వెల్లడిం చనున్నామని అన్నారు. ఓట్ చోర్, గద్దిచోర్ అనే నినాదం దేశవ్యాప్తంగా వినిపిస్తోందని అన్నారు. రాష్ట్రాల్లో ఓట్లు- దొంగిలించబడి ప్రభుత్వాలు ఏర్పడు తున్నాయన్నది వాస్తవమని, వాటికి మీకు రుజువు ఇస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. హైడ్రోజన్ బాంబు పేలినపుడు, మొత్తం తుడిచిపెట్టు-కుపోతుందని, ఇప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని బిజెపి నేతలనుద్దేశించి ఎద్దేవా చేశారు.



यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India — A Government of India Undertaking

**దేవరకొండ (SOL ID: 01131) – మహబూబ్‌నగర్ రీజియన్, 9949981994,**
ఇ-మెయిల్ ఐడి: ubin0801135@unionbankofindia.Bank

Ref: 01131/SARFAESIA/Demand Notice/42721771/2025-26 Date: 30.08.2025

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

దిగువవారికి: 1. దరఖాస్తుదారు: శ్రీ గోవిందు చిన అంజయ్య [illegible], చిరునామా: ఇంటి నెం. 20-247, మార్కెట్ రోడ్, దేవరకొండ, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం–508248, మొబైల్ నెం. 9440008828. 2. సహ-దరఖాస్తుదారు: శ్రీమతి గోవిందు దాక్షాయని భర్త గోవిందు చిన అంజయ్య, చిరునామా: ఇంటి నెం. 20-247, మార్కెట్ రోడ్, దేవరకొండ, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం–508248, మొబైల్ నెం. 9440008828. 3. కో-ఆబ్లిగెంట్: [illegible], చిరునామా: ఇంటి నెం. 20-247, మార్కెట్ రోడ్, దేవరకొండ, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం–508248, మొబైల్ నెం. 8985501553. 4. కో-ఆబ్లిగెంట్: [illegible], చిరునామా: ఇంటి నెం. 18-304, [illegible], దేవరకొండ, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం–508248, మొబైల్ నెం. 9948941267.
సర్/మేడమ్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
మీలోని చిరునామాదారులు క్ర.సం. 1 & 2లు గా ఉన్న మీరు మా దేవరకొండ బ్రాంచ్ మరియు చిరునామాలు క్ర.సంలు. 3 & 4 (కో-ఆబ్లిగెంట్స్) నుండి పొందిన క్రింద తెలిపిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు/వాయిదా/వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మరియు ఖాతాలు నిర్వహించుటలో సంతృప్తిగా లేనందున ఇన్‌కం రికగ్నీషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ విధానాలు, ఆర్‌బిఐ సూచనలను అనుసరించి మీ ఖాతా 26.08.2025 నాటికి నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడినది. బకాయి మొత్తం తేది: 30.08.2025 నాటికి రూ. 25,78,105.57 (రూపాయలు ఇరవై ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల నూట ఐదు మరియు పైసలు యాభై ఏడు మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు చార్జీలు అదనము. పైన తెలిపిన ఖాతా/లకు సంబంధించి మీరు బ్యాంక్‌కు చెందిన బకాయిల వివరములు క్రింది విధముగా ఉన్నవి.

| క్ర. సం. | సదుపాయ రకము | ఖాతా నెం. | ఎన్‌పిఏ తేది అనగా 30.08.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం | 30.08.2025 నాటికి వర్తించని వడ్డీ | బ్యాంక్ ద్వారా ఖర్చు చేసిన చార్జీలు | మొత్తం బకాయిలు |
|---|---|---|---|---|---|---|
| 1. | ELGEN | 011330100072545 | రూ. 24,68,922.55 | రూ. 1,09.183.02 | 0.00 | రూ. 25,78,105.57 |

బ్యాంకుకు చెల్లించాల్సిన డబ్బు లేదా చెల్లించాల్సిన డబ్బును తిరిగి చెల్లించడానికి, శ్రీమతి గోవిందు దాక్షాయని భర్త గోవిందు చిన అంజయ్యగారు 23.07.2014న పత్రాలను అమలు చేశారు మరియు 23.07.2014 తేదీ నాటి డాక్యుమెంట్ నెం. MOTD నెం. 4058/2014 ద్వారా సమాన తనఖా ద్వారా భద్రతా ఆసక్తి సృష్టించారు.
**క్రింద తెలిపిన తనఖా స్థిరాస్తి వివరణ:**
శ్రీమతి గోవిందు దాక్షాయణి భర్త గోవిందు చిన అంజయ్య కు చెందియుండి తెలంగాణ రాష్ట్రం–508248, నల్గొండ జిల్లా, దేవరకొండ, మార్కెట్ రోడ్ దగ్గర ఉన్న సర్వే నెం. 684/4లో 146.6 చ॥గ॥ల విస్తీర్ణములోని నివాస గృహము ఇంటి నెం. 20-247 యావదాస్తి. డాక్యుమెంట్ ప్రకారం ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఇంటి నెం. 20-173/2, పడమర: అమ్మకందారుల ఇల్లు, ఉత్తరం: గల్లి, దక్షిణం: రోడ్డు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణ మొత్తం రూ. 25,78,105.57 (రూపాయలు ఇరవై ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల నూట ఐదు మరియు పైసలు యాభై ఏడు మాత్రమే)లను తదుపరి వడ్డీ మరియు చార్జీలతో కలుపుకొని ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా మీచే అమలు పరచబడిన రుణ పత్రములలోని వడ్డీ రేటు ప్రకారం నియమ నిబంధనలను అనుసరించి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టంలోని ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొనుట ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలపై తగు చర్యలు అమలు పరచుటకు మేము ముందుకు సాగెదము.
ఈ నోటీసు స్వీకరణ తరువాత సదరు చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్ వారి ముందస్తు అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలపై ఎటువంటి లావాదేవీలు లేదా అమ్మకములు నిర్వహించుటకు మిమ్మల్ని నిషేధించుట/నిరోధించడమైనది.
మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.
తేది: 30.08.2025 — అధీకృత అధికారి
ప్రదేశం: దేవరకొండ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India — A Government of India Undertaking

**దేవరకొండ (SOL ID: 01131) – మహబూబ్‌నగర్ రీజియన్, 9949981994,**
ఇ-మెయిల్ ఐడి: ubin0801135@unionbankofindia.Bank

Ref: 01131/SARFAESIA/Demand Notice/39161789/2025-26 Date :30.08.2025

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

దిగువవారికి: 1. దరఖాస్తుదారు: శ్రీ కొండోజు మురళి మోహన్ తండ్రి కొండోజు విశ్వనాథం, చిరునామా: ఇంటి నెం. 17-682, బిఎస్ఆర్ కాలనీ, దేవరకొండ, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508248, మొబైల్ నెం. 9493965894. 2. సహ-దరఖాస్తుదారు: శ్రీమతి కొండోజు కల్పన భర్త కొండోజు మురళి మోహన్, చిరునామా: ఇంటి నెం. 17-682, బిఎస్ఆర్ కాలనీ, దేవరకొండ, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508248, మొబైల్ నెం. 9493965894. 3. కో-ఆబ్లిగెంట్స్: శ్రీ కొండోజు అంజ చారి తండ్రి మల్లయ్య, చిరునామా: ఇంటి నెం. 17-619, బిఎస్ఆర్ కాలనీ, దేవరకొండ, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508248. 4. కో-ఆబ్లిగెంట్: శ్రీ కొండోజు నాగ భూషణ చారి తండ్రి కొండోజు విశ్వనాథం, చిరునామా: ఇంటి నెం. 17-672(1), బిఎస్ఆర్ కాలనీ, దేవరకొండ పోస్ట్, దేవరకొండ, నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-508248.
సర్/మేడమ్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
మీలోని చిరునామాదారులు క్ర.సం. 1 & 2లు గా ఉన్న మీరు మా దేవరకొండ బ్రాంచ్ మరియు చిరునామాలు క్ర.సంలు. 3 & 4 (కో-ఆబ్లిగెంట్స్) నుండి పొందిన క్రింద తెలిపిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు/వాయిదా/వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మరియు ఖాతాలు నిర్వహించుటలో సంతృప్తిగా లేనందున ఇన్‌కం రికగ్నీషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ విధానాలు, ఆర్‌బిఐ సూచనలను అనుసరించి మీ ఖాతా 29.08.2025 నాటికి నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడినది. బకాయి మొత్తం తేది: 30.08.2025 నాటికి రూ. 14,58,249.53 (రూపాయలు పధ్నాలుగు లక్షల యాభై ఎనిమిది వేల రెండు వందల నలభై తొమ్మిది మరియు పైసలు యాభై మూడు మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు చార్జీలు అదనము. పైన తెలిపిన ఖాతా/లకు సంబంధించి మీరు బ్యాంక్‌కు చెందిన బకాయిల వివరములు క్రింది విధముగా ఉన్నవి.

| క్ర. సం. | సదుపాయ రకము | ఖాతా నెం. | ఎన్‌పిఏ తేది అనగా 30.08.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం | 30.08.2025 నాటికి వర్తించని వడ్డీ | బ్యాంక్ ద్వారా ఖర్చు చేసిన చార్జీలు | మొత్తం బకాయిలు |
|---|---|---|---|---|---|---|
| 1. | HLPGN | 011330100127915 | రూ. 13,40,812.77 | రూ. 41,645.41 | 0.00 | రూ. 13,82,458.18 |
| 2. | RTREI | 011330100200351 | రూ. 73,846.35 | రూ. 1,945.00 | 0.00 | రూ. 75,791.35 |
| | | మొత్తం | రూ. 14,14,659.12 | రూ. 43,590.41 | 0.00 | రూ. 14,58,249.53 |

బ్యాంకుకు చెల్లించాల్సిన డబ్బు లేదా చెల్లించాల్సిన డబ్బును తిరిగి చెల్లించడానికి, శ్రీ కొండోజు మురళి మోహన్ తండ్రి కొండోజు విశ్వనాథం గారు 29.08.2016న పత్రాలను అమలు చేశారు మరియు 29.08.2016 తేదీ నాటి డాక్యుమెంట్ నెం. MOTD నెం. 10307/2016 ద్వారా సమాన తనఖా ద్వారా భద్రతా ఆసక్తి సృష్టించారు.
**క్రింద తెలిపిన తనఖా స్థిరాస్తి వివరణ:**
శ్రీ కొండోజు మురళి మోహన్ తండ్రి కొండోజు విశ్వనాథం కు చెందియుండి తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, దేవరకొండ గ్రా॥ మరియు మం॥ వద్ద సర్వే నెంలు. 731, 732, 745 భాగములలో మొత్తం 201.66 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 178 గల బ్లాక్ నెం. 19లోని నివాస గృహము యావదాస్తి. డాక్యుమెంట్ ప్రకారం ఆస్తి సరిహద్దులు: తూర్పు: 30-0 అడుగుల వెడల్పు ఇంటర్నల్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 199, ఉత్తరం: ప్లాట్ నెం. 179లో నిర్మించబడిన అమ్మ నాయక్ ఇల్లు, దక్షిణం: ప్లాట్ నెం. 117లో నిర్మించబడిన పిన్నపురెడ్డి సుధాకర్ రెడ్డి ఇల్లు.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణ మొత్తం రూ. 14,58,249.53 (రూపాయలు పధ్నాలుగు లక్షల యాభై ఎనిమిది వేల రెండు వందల నలభై తొమ్మిది మరియు పైసలు యాభై మూడు మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ నాటికి ఇతర చార్జీలతో పాటు తదుపరి వడ్డీ మరియు చార్జీలతో కలుపుకొని ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా మీచే అమలు పరచబడిన రుణ పత్రములలోని వడ్డీ రేటు ప్రకారం నియమ నిబంధనలను అనుసరించి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టంలోని ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొనుట ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలపై తగు చర్యలు అమలు పరచుటకు మేము ముందుకు సాగెదము.
ఈ నోటీసు స్వీకరణ తరువాత సదరు చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్ వారి ముందస్తు అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలపై ఎటువంటి లావాదేవీలు లేదా అమ్మకములు నిర్వహించుటకు మిమ్మల్ని నిషేధించుట/నిరోధించడమైనది.
మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.
తేది: 30.08.2025 — అధీకృత అధికారి
ప్రదేశం: దేవరకొండ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India — भारत सरकार का उपक्रम A Government of India Undertaking

**బ్రాంచ్ : భాగ్యనగర్, గుల్బర్గ**
ఇఎస్ఐసిహాస్పిటల్ ఎదురుగా, 1వ అంతస్తు, సెడం రోడ్, భాగ్యనగర్, కలబురగి-585103

**డిమాండ్ నోటీసు**

Ref:RO/KLB/Shivam13(2)/25-26 తేది: 04.08.2025

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

దిగువవారికి: 1. మెస్సర్స్ శివమ్ సర్వీస్ సెంటర్, దాని భాగస్వాములు శ్రీ విక్రమ్ పాటిల్ & శ్రీమతి ప్రేమలా షెరికార్, సర్వే నెం. 56, 4 కుస్నూర్ గ్రా॥, భాగ్యనగర్ సేడం రోడ్, ఇఎస్ఐసి హాస్పిటల్ దగ్గర, కలబురగి 585106. 2. శ్రీ విక్రమ్ పాటిల్ తండ్రి వైజనాథ్ పాటిల్ (రుణగ్రహీత/భాగస్వామి), నివాసం: ఇంటి నెం. ఎంబిజి 4, (కార్పొరేషన్ నెం. 11-1220/105/5), ఎంఎస్‌కె మిల్, శాంతి నగర్, కలబురగి, కర్ణాటక -585103. 3. శ్రీమతి ప్రేమలా షెరికార్ భర్త శివానంద్ (రుణగ్రహీత/భాగస్వామి), నివాసం: ఇంటి నెం. 13-3-585, 1వ అంతస్తు, లక్ష్మీ నారాయణ నగర్, జియాగూడ, ఆసిఫ్ నగర్, హైదరాబాద్ - 500006. 4. డాక్టర్ బసవేష్ పాటిల్ తండ్రి వైజనాథ్ పాటిల్, (హామీదారు), నివాసం: ఇ/11/5938, శాంతి నగర్, గుల్బర్గా, కలబురగి, కర్ణాటక -585103. 5. శ్రీ గౌతమ్ పాటిల్ తండ్రి వైజనాథ్ పాటిల్, (శ్రీమతి గణనేశ్వరి దేవి పాటిల్ భర్త వైజనాథ్ పాటిల్ (హామీదారు) యొక్క చట్టబద్ధ వారసులు), నివాసం: ఇంటి నెం. ఎంబిజి 4, (కార్పొరేషన్ నెం 11-1220/105/5), ఎంఎస్‌కె మిల్, శాంతి నగర్, కలబురగి, కర్ణాటక -585103. 6. కుమారి భారతి తండ్రి వైజనాథ్ పాటిల్, (శ్రీమతి గణనేశ్వరి దేవి పాటిల్ భర్త వైజనాథ్ పాటిల్ (హామీదారు) యొక్క చట్టబద్ధ వారసులు), నివాసం: ఇంటి నెం. ఎంబిజి 4, (కార్పొరేషన్ నెం 11-1220/105/5), ఎంఎస్‌కె మిల్, శాంతి నగర్, కలబురగి, కర్ణాటక -585103. 7. కుమారి ఆరతి తండ్రి వైజనాథ్ పాటిల్, ((శ్రీమతి గణనేశ్వరి దేవి పాటిల్ భర్త వైజనాథ్ పాటిల్ (హామీదారు) యొక్క చట్టబద్ధ వారసులు)), నివాసం: ఇంటి నెం. ఎంబిజి 4, (కార్పొరేషన్ నెం. 11-1220/105/5), ఎంఎస్‌కె మిల్, శాంతి నగర్, కలబురగి, కర్ణాటక-585103 "మరియు బ్యాంకుకు తెలియని శ్రీమతి గణనేశ్వరి దేవి పాటిల్ భర్త వైజనాథ్ పాటిల్ యొక్క అన్ని ఇతర చట్టపరమైన వారసులు"
సర్/మేడమ్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
మీలోని చిరునామాదారులుగా ఉన్న మీరు మా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భాగ్యనగర్ - గుల్బర్గా బ్రాంచ్ (31042) నుండి పొందిన క్రింద తెలిపిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు/వాయిదా/వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మరియు ఖాతాలు నిర్వహించుటలో సంతృప్తిగా లేనందున ఇన్‌కం రికగ్నీషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ విధానాలు, ఆర్‌బిఐ సూచనలను అనుసరించి మీ ఖాతా 23.07.2025 నాటికి నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడినది. బకాయి మొత్తం తేది: 31.07.2025 నాటికి రూ. 30,15,686.28 (రూపాయలు ముప్పై లక్షల పదిహేను వేల ఆరు వందల ఎనభై ఆరు మరియు పైసలు ఇరవై ఎనిమిది మాత్రమే)లను మీరు మీ ఖాతా/లలోని బకాయి చెల్లించవలసి ఉన్నది. పైన తెలిపిన ఖాతా/లకు సంబంధించి మీరు బ్యాంక్‌కు చెందిన బకాయిల వివరములు క్రింది విధముగా ఉన్నవి.

| క్ర. సం. | సదుపాయ /రుణం | రుణ ఖాతా నెం. | ఎన్‌పిఏ తేది అనగా 23.07.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం (R/L) | వర్తించని వడ్డీ (పునరుద్ధరించబడని వడ్డీ కలుపుకొని) | అపరాధ వడ్డీ) | బ్యాంక్ ద్వారా ఖర్చు చేసిన చార్జీలు/ధరలు | 31.07.2025 నాటికి మొత్తం బకాయిలు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | క్యాష్ క్రెడిట్ (Corp-Vyapar-OD) | 560361000059890 | రూ. 29,79,484.28 | రూ. 36,202.00 | - | - | రూ. 30,15,686.28 |
| | | | రూ. 29,79,484.28 | రూ. 36,202.00 | - | - | రూ. 30,15,686.28 |

బ్యాంకుకు చెల్లించాల్సిన డబ్బు లేదా చెల్లించాల్సిన డబ్బును తిరిగి చెల్లించడానికి, శ్రీ/కుమారి/శ్రీమతి గణనేశ్వరి దేవి పాటిల్ భర్త వైజనాథ్ పాటిల్ గారు 26/10/2016న పత్రాలను అమలు చేశారు మరియు 28-10-2016 తేదీ నాటి డాక్యుమెంట్ నెం. 10442/2016-17 ద్వారా టైటిల్ డీడ్‌ల డిపాజిట్ మెమోరాండం ద్వారా భద్రతా ఆసక్తి సృష్టించారు.
**క్రింద తెలిపిన తనఖా స్థిరాస్తి వివరణ:**
కలబురగి, శాంతి నగర్, కెహెచ్‌బి బ్రహ్మపూర్, కార్పొరేషన్ నెం. 11-1220/105/5, 1800 చ॥అ॥ల విస్తీర్ణము గల ఇంటి నెం. 4 ఎంబిజి (ఎన్‌హెచ్) గాగల నివాస భూమి మరియు భవనము ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కాలనీ రోడ్డు, పడమర: ప్రస్తుతమున్న రోడ్డు, ఉత్తరం: ఇంటి నెం. 03 ఎంబిజి, దక్షిణం: ఇంటి నెం. 05 ఎంబిజి.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణ మొత్తం 31.07.2025 నాటికి రూ. 30,15,686.28 (రూపాయలు ముప్పై లక్షల పదిహేను వేల ఆరు వందల ఎనభై ఆరు మరియు పైసలు ఇరవై ఎనిమిది మాత్రమే)లను తదుపరి వడ్డీ మరియు చార్జీలతో కలుపుకొని ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా మీచే అమలు పరచబడిన రుణ పత్రములలోని వడ్డీ రేటు ప్రకారం నియమ నిబంధనలను అనుసరించి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టంలోని ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొనుట ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలపై తగు చర్యలు అమలు పరచుటకు మేము ముందుకు సాగెదము.
ఈ నోటీసు స్వీకరణ తరువాత సదరు చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్ వారి ముందస్తు అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలపై ఎటువంటి లావాదేవీలు లేదా అమ్మకములు నిర్వహించుటకు మిమ్మల్ని నిషేధించుట/నిరోధించడమైనది.
మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. [illegible]
తేది: 04.09.2025 — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: కలబురగి — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా




# "ఐనా" దేశంలోనే మొట్టమొదటి వాయిస్ ఫస్ట్ ఐ ఆధారిత మెంటార్‌ను విడుదల చేసిన శ్రీ చైతన్య

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నినాదం) :శ్రీ చైతన్య విద్యాసంస్థలో భాగమైన ప్రముఖ హైబ్రిడ్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్, ఇన్ఫినిటీ లెర్న్, విద్యా రంగంలో ఒక విప్లవాత్మక ఆవిష్కరణను తీసుకొచ్చింది. ఐనా (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నర్చరింగ్ అసిస్టెంట్) పేరుతో దేశంలోనే మొట్టమొదటి వాయిస్-ఫస్ట్, ఐ ఆధారిత మెంటార్‌ను అధికారికంగా విడుదల చేసింది. ఇది కేవలం చాట్ బాట్ కాదని, విద్యార్థులకు తక్షణ సందేహ నివృత్తి, లోతైన కాన్సెప్ట్ క్లారిటీ, టెస్ట్ అనాలిటిక్స్, ప్రోత్సాహక సహకారం, వ్యక్తిగత ప్రణాళిక ఇవన్నీ ఒకే వేదికలో అందించే ప్రత్యేక ఐ మెంటార్ అని శ్రీ చైతన్య ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించింది.శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సీఈఓ డైరెక్టర్ సుష్మ బొప్పన మాట్లాడుతూ, సరైన సాధనాలు, వ్యక్తిగత పద్ధతి, సాంకేతిక మద్దతు కలిసివచ్చినప్పుడు నేర్చుకోవడం నిజమైన మార్పుని తెస్తుందని అన్నారు. ఐనా ద్వారా ప్రతి విద్యార్థికి ఒక విశ్వసనీయ మెంటార్ లభిస్తారని, ఇది సమాధానాలు మాత్రమే కాకుండా, ఆత్మవిశ్వాసం, ప్రేరణ కూడా అందిస్తూ విద్యార్థుల అసలైన సామర్థ్యాన్ని వెలికి తీయడమే తమ లక్ష్యమని వివరించారు. ఇన్ఫినిటీ లెర్న్ వ్యవస్థాపక సీఈఓ ఉజ్వల్ సింగ్ మాట్లాడుతూ, ఐనా కేవలం ఒక ఐ ఉత్పత్తి కాదని, ఇది భారతీయ విద్యార్థుల కోసం మేధస్సుతో కూడిన, మానవ కేంద్రీకృత మార్గదర్శకత్వంలో కొత్త శకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. గూగుల్ క్లౌడ్, ఐఐఐటీ-హైదరాబాద్ సహకారంతో రూపొందిన ఈ టెక్నాలజీ ఇప్పటికే 96.7శాతం ఖచ్చితత్వంతో సమాధానాలు ఇస్తోందని, నీట్ 2025లో 97శాతం, జేఈఈ మెయిన్స్ 2025లో 95శాతం ఖచ్చితత్వాన్ని నమోదు చేసిందని తెలిపారు. నెలకు 2 లక్షలకు పైగా విద్యార్థుల సందేహాలను సగటున 5 సెకన్లలో పరిష్కరిస్తోందని, అదనంగా, ఇంగ్లీష్‌తో పాటు 9 భారతీయ భాషల్లో కూడా సహాయం అందిస్తుందని ఉజ్వల్ సింగ్ వివరించారు. ఈ వాయిస్-ఫస్ట్ అనుభవం "పెద్ద అక్క"లా మార్గదర్శకత్వం అందిస్తూ, డేటా ఆధారిత వ్యక్తిగత సూచనలను కూడా అందిస్తుందని తెలిపారు. ప్రస్తుతం, ఇన్ఫినిటీ లెర్న్ దేశవ్యాప్తంగా దాదాపు 10,000 పాఠశాలల్లో 10 లక్షల మంది ప్రీమియం యూజర్లను కలిగి ఉంది. ఐనా ఇప్పుడు చెల్లింపు యూజర్లతో పాటు ఉచిత యూజర్లకు కూడా అందుబాటులోకి వచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలతో భాగస్వామ్యాల కోసం కూడా చర్చలు ముందుకు వెళ్తున్నాయని సంస్థ తెలియజేసింది.

# 13న కుక్కల దత్తత కార్యక్రమం

**స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్**



నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్ 11 (నినాదం) : ఇటీవల కాలంలో ప్రజలపై వీధి కుక్కల దాడులు పెరిగిపోతున్న దృష్ట్యా అవగాహనతో పాటు, వ్యాక్సినేషన్, కుక్కల పట్ల ప్రేమ, దయ చూపించే వారికి నల్గొండ జిల్లాలో ఈనెల 13న కుక్కల దత్తత కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ తెలిపారు. గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో కుక్కలు ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్న సంఘటనలు పెరిగిపోతున్నా యని, అయితే దీనికి ఒక శాస్త్రీయ పరిష్కారం లో భాగంగా నల్గొండ జిల్లా యంత్రాంగం వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ తో పాటు, స్టెరిలైజేషన్ కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా ,కుక్కల పట్ల ప్రజలందరికి అవగాహన కల్పించడం, కుక్కలు కరవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,ఒకవేళ కుక్క కరిస్తే వాక్సినేషన్ తీసుకోవడం, రేబిస్ వ్యాధి సోకాకుండా చూసుకోవడం , వంటి జాగ్రత్తలను ఒకవైపు తెలియజేస్తూనే కుక్కల పట్ల దయ,కరుణ చూపే విధంగా ఎవరైనా కుక్కల ప్రేమికులు ఉన్నట్లయితే వారికి వీధి కుక్కలను దత్తత ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈనెల 13 న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ సమీపంలో ఉన్న రామ్ నగర్ మున్సిపల్ పార్కులో కుక్కల దత్తత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని ఆయన వెల్లడించారు. కుక్కల దాడుల నివారణలో భాగంగా నల్గొండ జిల్లాలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ద్వారా స్టెరిలైజేషన్ కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇదే తరహాలో మిర్యాలగూడలో సైతం 50 లక్షల రూపాయలతో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు ఇటీవలే మిర్యాలగూడ శాసనసభ్యులు, ఎమ్మెల్సీ శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. స్టెరిలైజేషన్‌తోపాటు జిల్లాలోని అన్ని మండలాలలో వ్యాక్సినేషన్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నా మని, ప్రతి మండల కేంద్రంలో కుక్కల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవగాహన, వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ పై పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని ,అలాగే మున్సిపల్ లో కార్యాలయంలో సైతం భారీ ఎత్తున అవగాహన కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. గత రెండు వారాల క్రితం దేవరకొండ డివిజన్లో చేపట్టిన అవగాహన కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని నల్గొండ మున్సిపాలిటీలో 13వ తేదీ ఉదయం 7 గంటలకు రామ్ నగర్ మున్సిపల్ పార్కులో నిర్వహించే కుక్కల దత్తత కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కుక్కలను దత్తత తీసుకోవాలని కోరారు. కుక్కలు కావాల్సినవారు మున్సిపల్ కమిషనర్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు. తాము చేపట్టిన కార్యక్రమానికి ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన వస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇలా ప్రతి ఒక్కరు వీధి కుక్కలను దత్తత తీసుకోవడం వల్ల కుక్కల దాడి నుండి తప్పించుకోవచ్చని, ఇతర ప్రాంతాలకు ఇతర దేశాలకు చెందిన కుక్కలను పెంచుకోవడం ఇక్కడి వాతావరణ పరిస్థితులకు అలవాటు పడడం కష్టం కాబట్టి ఇండియన్ కుక్కలని దత్తత ఇస్తున్నట్లు చెప్పారు. 13వ తేదీ సుమారు 50 కుక్కలు దత్తత ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటుండగా, ఇంకా ఎవరైనా ముందుకు వచ్చినట్లయితే 100 కుక్కల వరకు దత్తత ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ మాదిరిగానే నల్గొండలో పెంపుడు కుక్కల రిజిస్ట్రేషన్ కార్యక్ర మాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిం చిన సర్వేలో సుమారు 40 వేల కుక్కలు నల్గొండ జిల్లాలో ఉన్నట్లు తెలిసిందని, మరోసారి సర్వే నిర్వహించి పూర్తిస్థాయిలో ఎన్ని కుక్కలు ఉన్నాయో తెలియజేస్తామని ఆయన వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఈ మీడియా ప్రతినిధుల సమావేశానికి హాజరయ్యారు.

# పట్టపగలే ఇంట్లో చోరీ

**రెండు తులాల బంగారు ఆభరణాలు అపహరణ**

కోదాడ, సెప్టెంబర్ 11(నినాదం): సుమారు రెండు తులాల బంగారు ఆభరణాలు చోరీ గురైన సంఘటన అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...అమీనాబాద్ గ్రామానికి చెందిన గరిడేపల్లి రాధయ్య ఇంట్లో బుధవారం ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు పక్కన గోడకి గల సీలింగ్ తగిలించి ఉన్న తాళం చెవి తీసుకుని తాళం తెరిచి సుమారు 2 తులాల బంగారు ఆభరణాలను అపహరించుకుపోయినట్లు తెలిపారు. బాధితుడు రాధయ్య కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.క్లూస్‌టీమ్ బృందం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. [illegible] కలుగజేసేలా ఎస్సై స్పష్టం చేశారు.


HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లుకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూలీ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/ హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు & చిరునామా, దరఖాస్తు నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | నాటికి రావలసిన బకాయి మొత్తం | భౌతికంగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ వైద్య అంజనేయులు ....రుణగ్రహీత, 2. శ్రీమతి వైద్య కవిత ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం. 12-47, ప్రశాంత్ నగర్, కరీంనగర్, కరీంనగర్, సెమీఅర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా-505525. రుణ నెం. AP/WGL/KRNR/A000000333. | 07/06/2024 మరియు రూ. 12,51,604/- (రూపాయలు పన్నెండు లక్షల యాభై ఒక్క వేల ఆరు వందల నాలుగు మాత్రమే) | 11-09-2025 & రూ. 17,58,335/- | 10-09-2025 |
| | ఆస్తి వివరణ: పెద్దపల్లి జిల్లా, జూలపల్లి మం॥, జూలపల్లి రెవెన్యూ గ్రా॥ వద్ద 228.67 చ॥గ॥లు దానికి సమానమైన 191.59 చ॥మీ॥ల (బిల్టప్ ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 809.00 చ॥అ॥లు) విస్తీర్ణములోని ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం. 12-47 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దేవసపల్లి లక్ష్మణ్ ఖాళీ ప్రదేశం మరియు ఇంటి నెం. 12-46, పడమర: మయన స్వరూపరాణి యొక్క కూల్చివేసిన ఇంటి నెం. 12-47లోని మిగిలిన భాగము, ఉత్తరం: జి.పి. రోడ్డు, దక్షిణం: వైద్య రాములు ఇంటి నెం.12-72. | | | |

ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లులను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
ప్రదేశం: కరీంనగర్, తేది: 12-09-2025, సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
హెడ్ ఆఫీస్: నెం. "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com
CIN U65922TN2015PLC10093

**అనుబంధము-IV స్వాధీనత ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించదమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ దండంరాజు విక్రమ్‌చంద్ర ...రుణగ్రహీత, 2. కుమారి బురుగుపల్లి నీరజ ....సహ-రుణగ్రహీత, ఇరువురి ఇంటి నెం. 11-2-50, భరత్‌నగర్, సిద్ధిపేట - 502103, హనుమాన్ టెంపుల్, అర్బన్, సిద్ధిపేట, తెలంగాణ, ఇండియా - 502103. రుణ ఖాతా నెంలు. AP-WGL-SDPH-A000000084. | 17.06.2025 రూ. 19,40,245/- | 09.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్ & రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సిద్దిపేట, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట టౌన్ & మున్సిపాలిటీ, భరత్‌నగర్ రెసిడెన్షియల్ ఏరియా వద్ద భూమి విస్తీర్ణము 930.56 చ॥అ॥లలో 28.19 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా గల శ్రీ హరి ప్రియ రెసిడెన్సీ నందు నిర్మించబడిన 1076.11 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగి 120 చ॥అ॥ల పార్కింగ్ ఏరియాతో కలుపుకొని 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 301, నివాస ఫ్లాట్ ఇంటి నెం. 11-2-50 యావదాస్తి. అపార్ట్‌మెంట్ సరిహద్దులు: తూర్పు: గంగిశెట్టి లింగమూర్తి, సామల చంద్రం & ముత్యం శర్మ ల యొక్క ఇంటి నెం. 11-2-47/6/1, పడమర: 21' వెడల్పు రోడ్డు, ఉత్తరం: కె. నర్సిమ్ము యొక్క ఖాళీ భూమి & ఇతరులు, దక్షిణం: 21' వెడల్పు రోడ్డు, ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: 8' కారిడార్, ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం డక్ట్ & ఫ్లాట్ నెం. 302. | | |
| 2 | 1. శ్రీ ధర్మవరం శ్రీనివాస్ ...రుణగ్రహీత, 2. కుమారి ధర్మవరం సరళ ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 6-4-38, బరిమం, సిద్దిపేట - 502103, సిద్దిపేట, మహమ్మయ టెంపుల్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 502103. రుణ ఖాతా నెంలు. AP-WGL-SDPH-A000000006 & AP-WGL-SDPH-A000000363. | 17.06.2025 రూ. 16,60,317/- | 09.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలో సిద్దిపేట ప్రాపర్ మరియు జిల్లా, ధోబిగల్లి లొకాలిటీ వద్ద మొత్తం ఏరియా 66.50 చ॥గ॥లు లేదా 55.50 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఇంటి డోర్ నెం. 6-4-33, 6-4-38 (పాతది), 6-4-33/1 (కొత్తది) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బోడ నరేందర్ యొక్క ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: అమ్మకందారు యొక్క ఖాళీ భూమి మరియు బోడ నరేందర్ ఇల్లు, పడమర: పుట్ల బాలకిషన్ మరియు శ్రీనివాస్ ల ఇల్లు. | | |
| 3 | 1. కుమారి వల్లెపు సంధ్య ...రుణగ్రహీత, 2. శ్రీ పల్లపు రఘు ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 3-128, యాదవ్ నగర్, యాదవ్ నగర్, భీమారం, అర్బన్, హసన్‌పర్తి, తెలంగాణ, ఇండియా - 506015. రుణ ఖాతా నెంలు. AP-WGL-WRNG-A000001098. | 17.06.2025 రూ. 6,66,710/- | 09.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్ఆర్ఓ వరంగల్ ఆర్ఓ పరిధిలో, తెలంగాణ-506015, హన్మకొండ జిల్లా, హసన్‌పర్తి మం॥, భీమారం గ్రా॥, భూమి సర్వే నెం. 614/ఇ లోని 118.66 చ॥గ॥లు కలిగిన భూమి మరియు ఖాళీ ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వెంకటయ్య ఇల్లు, పడమర: రమాదేవి ఖాళీ ప్లాటు, ఉత్తరం: 9 అడుగుల రోడ్డు, దక్షిణం: రోహిత్ ప్లాటు. | | |
| 4 | 1. శ్రీ కొత్తూరి ప్రభాకర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి కొత్తూరి వసంత ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 2-75, బందంపల్లి, మెయిన్ రోడ్, దుగ్గొండి, రూరల్, దుగ్గొండి, తెలంగాణ, ఇండియా-506342 మరియు ఇక్కడ కూడా: ఇంటి నెం.2-5-1, బందంపల్లి (గ్రా॥), దుగ్గొండి (మం॥), వరంగల్ (జిల్లా), దుగ్గొండి, రూరల్, దుగ్గొండి, తెలంగాణ, ఇండియా - 506342. రుణ ఖాతా నెంలు. AP-WGL-WRNG-A000000915. | 17.06.2025 రూ. 7,11,973/- | 08.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): సబ్ రిజిస్ట్రార్ నర్సంపేట, వరంగల్ జిల్లా, దుగ్గొండి మం॥, బందంపల్లి గ్రా॥ వద్ద 544.06 చ॥గ॥ల విస్తీర్ణములో 504 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియాల గల ఖాళీ స్థలంలోని భూమి మరియు ఆర్‌సిసి రూఫ్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మోర్తల బాబురావ్ భూమి మరియు తుమ్మ శివా రెడ్డి ఇల్లు, పడమర: కొట్టూరి కృష్ణ మూర్తి ఖాళీ భూమి, ఉత్తరం: ఆర్ & బి రోడ్డు, దక్షిణం: అల్లం సైమన్ రెడ్డి ఖాళీ ప్రదేశం మరియు ఇల్లు. | | |
| 5 | 1. కుమారి పిసురాం శ్రీజ ...రుణగ్రహీత, 2. శ్రీ పిసురాం రమేష్ ....సహ-రుణగ్రహీత, 6-205, రాంనగర్ గ్రా॥, నందనం, ఇనవోలు మం॥, సెమీఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా-506313 మరియు ఇక్కడ కూడా: 6-205, రాంనగర్ గ్రా॥, ఇనవోలు మం॥, హన్మకొండ జిల్లా, రాంనగర్, సెమీఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా - 506313. రుణ ఖాతా నెంలు. AP/WGL/WRNG/A000000607. | 10.06.2025 రూ. 6,45,487/- | 08.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): వరంగల్ ఫోర్ట్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికార పరిధి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు గ్రామపంచాయతీ బోర్డు రాంనగర్ పరిధిలో, హన్మకొండ జిల్లా (ఇంతకుముందు వరంగల్ (అర్బన్) జిల్లా), ఇనవోలు మం॥, రాంనగర్ గ్రా॥ & గ్రామ పంచాయతీ వద్ద నందనం రెవెన్యూ గ్రా॥లోని 233.33 చ॥గ॥లు లేదా 195.08 చ॥మీ॥లు మరియు ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 384.37.00 చ॥అ॥లు కలుపుకొని ఆర్‌సిసి రూఫ్ ఇంటి ఖాళీ ప్రదేశంలోని ఆస్తి జి.పి. ఇంటి నెం. 6-205 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఆకులపల్లి నర్సయ్య ఖాళీ ప్రదేశం, పడమర: రాంనగర్ నుండి లింగమరిగూడెం రోడ్డు, ఉత్తరం: బుర్రి బుచ్చయ్య ఇల్లు, దక్షిణం: ఆకులపల్లి శ్యాకయ్య ఇల్లు. | | |
| 6 | 1. శ్రీ మంద ఓంప్రకాష్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి మంద శైలజ ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 18-1-78-3, ఉర్సు రోడ్డు, చిన్నమహంకాళీ టెంపుల్, రంగసాయిపేట, వరంగల్, అర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా-506005. రుణ ఖాతా నెంలు. AP-WGL-WRNG-A000000574 | 17.06.2025 రూ. 25,32,718/- | 08.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్ఆర్ఓ వరంగల్ ఫోర్ట్ పరిధిలో, తెలంగాణ రాష్ట్రం-506005, వరంగల్, రంగాసాయిపేట, చిన మహంకాళి టెంపుల్, ఉర్సు రోడ్డు వద్ద సర్వే నెం. 128లో 75.00.00 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ అంతస్తు భూమి మరియు ఆర్‌సిసి భవనము ఇంటి నెం. 18-1-78/3 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 10 అడుగుల రోడ్డు, పడమర: వెంకటేశ్వరరావ్ ఖాళీ భూమి, ఉత్తరం: జి. సారంగపాణి ఖాళీ భూమి, దక్షిణం: అమ్మకందారు యొక్క మిగిలిన ప్లాటు. | | |
| 7 | 1. శ్రీ శ్రీను ఆలకుంట్ల ...రుణగ్రహీత, 2. శ్రీమతి లచ్చమ్మ ఆలకుంట్ల ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 3-56-28, కేసముద్రం మం॥, కాట్రపల్లి, వరంగల్, కేసముద్రం, రూరల్, వరంగల్, తెలంగాణ, ఇండియా-506112. రుణ ఖాతా నెంలు. AP-WGL-WRNG-A000000488. | 17.06.2025 రూ. 5,23,833/- | 08.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్ఆర్ఓ మహబూబాబాద్ పరిధిలో, తెలంగాణ-506112, మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మం॥, కాట్రపల్లి గ్రా॥ వద్ద 210.00 చ॥గ॥ల విస్తీర్ణములో 626.00 చ॥అ॥ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా గల ఇంటి గ్రామ పంచాయతీ డోర్ నెం. 3-56/28 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 12 అడుగుల జి.పి. రోడ్డు, పడమర: కాలెపాక లచ్చులు ఇల్లు, ఉత్తరం: గుండెపాక బాబు ఇల్లు, దక్షిణం: పి.డబ్ల్యు.డి. రోడ్డు. | | |
| 8 | 1. శ్రీ జున్ను లావన్ కుమార్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి కల్పన జున్ను ....సహ-రుణగ్రహీత, 4-83, నందనం, వర్ధన్నపేట, వరంగల్, నందనం, వాటర్ ట్యాంక్, రూరల్, వరంగల్, తెలంగాణ, ఇండియా-506313. రుణ ఖాతా నెంలు. AP-WGL-WRNG-A000000320. | 17.06.2025 రూ. 10,10,578/- | 08.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): సబ్ రిజిస్ట్రార్ వరంగల్ ఫోర్ట్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు హన్మకొండ జిల్లా, ఇనవోలు మం॥, నందనం గ్రా॥ & జి.పి. వద్ద సర్వే నెం. 611లో 278 చ॥గ॥లు లేదా 232.43 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 4-83తో కూడిన తో కూడిన ఖాళీ ప్రదేశం గృహము యావదాస్తి. యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జున్ను చంద్రయ్య ఖాళీ ప్లాటు, పడమర: సిసి రోడ్డు, ఉత్తరం: జున్ను కుమారస్వామి ఇల్లు, దక్షిణం: జున్ను వెంకటయ్య ఇల్లు. | | |
| 9 | 1. శ్రీ శ్రీనివాస్ నోముల ...రుణగ్రహీత, 2. శ్రీమతి రజిత నోముల ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 3-5, వెంకటాద్రిపేట, చిల్పూర్, జనగాం, సెమీఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా-506145 మరియు ఇక్కడ కూడా: ఇంటి నెం. 3-66/2, వెంకటాద్రిపేట గ్రా॥, చిల్పూర్ మం॥, జనగాం, సెమీఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా-506145. రుణ ఖాతా నెంలు. AP/WGL/WRNG/A000000306 & AP/WGL/WRNG/A000001166. | 17.06.2025 రూ. 11,45,782/- | 09.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): సబ్ రిజిస్ట్రార్ ఘన్‌పూర్ (ఎస్‌టిఎస్) మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు జనగాం జిల్లా, చిల్పూర్ మం॥, వెంకటాద్రిపేట గ్రా॥ & జి.పి. వద్ద 123.69 చ॥గ॥లు లేదా 103.420 చ॥మీ॥ల విస్తీర్ణములోని గ్రామ పంచాయతీ ఇంటి నెం. 3-66/2తో కూడిన ఖాళీ ప్రదేశం గృహము యావదాస్తి. 967.24 చ॥అ॥ల ఆర్‌సిసి. సరిహద్దులు: తూర్పు: కొదారి లచ్చమ్మ ఇల్లు, పడమర: నోముల రవి కుమార్ ప్లాటు, ఉత్తరం: 24'0" అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: తొట్టె రాజయ్య ఇల్లు. | | |
| 10 | 1. శ్రీ తిరుపతి రెడ్డి దేవి ...రుణగ్రహీత, 2. శ్రీమతి మంజుల దేవి ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 3-85/42, వెంకటాద్రిపేట గ్రా॥, చిల్పూర్ మం॥, వరంగల్, సెమీఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా-506145 మరియు ఇక్కడ కూడా: ఇంటి నెం. 3-85/47,వెంకటాద్రిపేట గ్రా॥, చిల్పూర్ మం॥, జనగాం జిల్లా, సెమీఅర్బన్, వరంగల్, తెలంగాణ, ఇండియా-506145. రుణ ఖాతా నెంలు. AP/WGL/WRNG/A000000282. | 10.06.2025 రూ. 8,82,693/- | 09.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): సబ్ రిజిస్ట్రార్ ఘన్‌పూర్ పరిధిలో, జనగాం జిల్లా, చిల్పూర్ మం॥, వెంకటాద్రిపేట గ్రా॥ వద్ద 357.50 చ॥గ॥లు మరియు ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 1328 చ॥అ॥ల గల ఇంటి నం. 3-85/47 కలిగిన ఖాళీ ప్రదేశంలో ఉన్న గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 12-00" వెడల్పు రోడ్డు, పడమర: దేవి మధుసూదన్ రెడ్డి వ్యవసాయ భూమి, ఉత్తరం: మధుసూదన్ రెడ్డి ఇల్లు, దక్షిణం: దేవి తిరుపతి రెడ్డి వ్యవసాయ భూమి. | | |
| 11 | 1. శ్రీ మదెగె మల్లేశం ...రుణగ్రహీత, 2. శ్రీమతి మదెగె సరోజన ....సహ-రుణగ్రహీత, 4-51-18-1, అనంతారం, ఎల్లంతకుంట, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా-505402 మరియు ఇక్కడ కూడా: 4-51/18/1, ఎల్లంతకుంట, అనంతారం, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా-505402. రుణ ఖాతా నెంలు. AP/WGL/SDPH/A000000304. | 10.06.2025 రూ. 9,20,307/- | 06.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): జి.పి అనంతరాం పరిధిలో, తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ కరీంనగర్ మరియు సబ్ రిజిస్ట్రార్ సిరిసిల్ల అధికారి పరిధి క్రింద రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లంతకుంట మం॥, అనంతారం గ్రా॥ వద్ద 184 చ॥గ॥లు లేదా 153.45 చ॥మీ॥లు, ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 475 చ॥అ॥లు గల ఆర్‌సిసి గృహము డోర్ నెం. 4-51/18/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు రోడ్డు, పడమర: గరిగె దేవి ఇల్లు, ఉత్తరం: మూల బాలవ్వ ఇల్లు, దక్షిణం: అల్లెపు రాజు ఇల్లు. | | |
| 12 | 1. శ్రీ జెర్రిపోతుల నర్సింహులు ...రుణగ్రహీత, 2. శ్రీమతి జెర్రిపోతుల లక్ష్మి ....సహ-రుణగ్రహీత, 11-28, శభాష్‌గూడెం, 11-28, శభాష్‌గూడెం, నాగపురి, సిద్దిపేట, తెలంగాణ, రూరల్, చేర్యాల, తెలంగాణ, ఇండియా-506223. రుణ ఖాతా నెంలు. AP-WGL-SDPH-A000000300 | 17.06.2025 రూ. 13,25,020/- | 09.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): సబ్ జిల్లా చేర్యాల రిజిస్ట్రార్ అధికారి పరిధిలో, తెలంగాణ రాష్ట్రం, సిద్దిపేట జిల్లా, చేర్యాల మం॥, నాగపురి రెవెన్యూ గ్రా॥, శభాష్‌గూడ గ్రా॥ వద్ద 204.0 చ॥గ॥లు, ఆర్‌సిసి స్లాబ్ ఏరియా 552.0 చ॥అ॥ల గల భవనము ఇంటి నెం. 11-28 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జెర్రిపోతుల కరుణాకర్ ఇల్లు, పడమర: నడక దారి, ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: మ్యాకల ఆండాలు ఖాళీ ప్రదేశం. | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 12.09.2025, (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



IKF Home Finance

**ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ప్లాట్ నెం. 30/ఎ, సర్వే నెం. 83/1, 11వ అంతస్తు, మై హోమ్ ట్విట్జా, ఎపిఐఐసి హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ, రాయిదుర్గ్, హైదరాబాద్-500081.

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకము)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి(లు) సెక్యూర్డ్ క్రెడిటార్ ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి) లో వివరించిన విధముగా నిర్మాణాత్మకముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/తనఖాదారు(లు)/సంబంధిత రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) (మరణించినందున) వారి యొక్క [illegible] www.ikfhomefinance.com & https://www.bankeauctions.com [illegible]

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు) పేర్లు | [B] డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనం రకము | [E & F] రిజర్వ్ ధర (రూ.లలో) / ఇఎమ్‌డి (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం.: LNCHA00422-230004877 [illegible] | 10.09.2025 నాటికి రూ. 30,63,327.66 [illegible] | [illegible] | స్వాధీనం [illegible] | రూ. 18,00,000/- [illegible] / రూ. 1,80,000/- [illegible] | 29.09.2025 [illegible] |

ఇ-బిడ్ దాఖలు చేయుటకు చివరి తేది: 26.09.2025 [illegible] ... 27.09.2025 [illegible]
[illegible]
తేది: 11.09.2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: మల్కాజిగిరి, తెలంగాణ — ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

# సమాజ ఆర్థిక ప్రగతికి బ్యాంకులే కీలకం

**ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు సమయానికి రుణాలు ఇవ్వాలి**

**రుణ పంపిణీ లక్ష్యాలు శాతం వంద సాధించాలి**

**రైతులకు ఎక్కువగా వ్యవసాయ లోన్లు ఇవ్వాలి**

**నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 11 (నినాదం):** గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశాన్ని అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నిర్వహించారు. ఈ సమావేశంలో బ్యాంకు నియంత్రణ అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు. డిసిసి, డి.ఎల్.ఆర్.సి (బ్యాంకర్ల) సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. ప్రభుత్వాలు అర్హులైన లబ్ధిదారులకు అనేక సంక్షేమ పథకాల కింద రుణాలను మంజూరు చేస్తున్నాయని, ఆ రుణాలు నిజమైన అర్హులకు చేరేలా బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం నుంచి వారికి రుణాలు అందించే వరకు బ్యాంకు అధికారులు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించాలన్నారు. బ్యాంకు అధికారులు రుణ పంపిణీలో నిర్దేశించిన లక్ష్యాలను శాతం వందకు సాధించాలనే కట్టుబాటుతో పనిచేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల కింద లబ్ధిదారులకు రుణాలు అందించడం అత్యంత అవసరమని, అలా చేస్తే మాత్రమే సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని వివరించారు. బ్యాంకర్లు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి, ఇంకా పెండింగ్‌లో ఉన్న రుణ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల దరఖాస్తులను ఆలస్యం చేయకుండా పరిశీలించి, అర్హత ఉన్నవారికి వెంటనే రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఏదైనా దరఖాస్తును తిరస్కరించాల్సి వచ్చినా, స్పష్టమైన కారణాలను తెలియజేయడం తప్పనిసరి అని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, పీఎం సూర్యఘర్, స్టాండ్ అప్ ఇండియా, పీఎంఈజీపీ, ముద్రా లోన్స్ వంటి పథకాల కింద ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని హెచ్చరించారు.

వ్యవసాయ రంగంలో రైతులు అవసరమైన రుణాలు పొందేలా బ్యాంకులు చురుకుగా వ్యవహరించాలని, వ్యవసాయరంగ అభివృద్ధికి ఆర్థిక సాయం చేయడం ద్వారా జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని చెప్పారు. అలాగే, ఉన్నత విద్య కోసం ఆసక్తి చూపుతున్న అర్హులైన విద్యార్థులకు విద్యారుణాలు అందించడంలో బ్యాంకులు ముందడుగు వేయాలని కలెక్టర్ సూచించారు. చిన్న వ్యాపారులు, సూక్ష్మ వ్యాపారులకు వేగంగా రుణాలు అందిస్తే, వారు వ్యాపారాలు విస్తరించి ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎటువంటి ఆటంకాలు లేకుండా, లబ్ధిదారులకు త్వరితగతిన రుణాలు అందించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి రుణాలు, మహిళా స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా, విద్యార్థుల ఉన్నత చదువుల కోసం విద్యారుణాలు ఎక్కువ సంఖ్యలో మంజూరు చేయాలని, ఈ విషయంలో ఎటువంటి అభ్యంతరాలు చూపకూడదని స్పష్టం చేశారు. విద్యారుణాలు సమయానికి అందితే విద్యార్థుల భవిష్యత్తు మెరుగవుతుందని, వారి కలలు సాకారం అవుతాయని కలెక్టర్ చెప్పారు. మహిళా శక్తి సంఘాలకు, దివ్యాంగులు కలిగిన గ్రూపులకు తక్షణ రుణాలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, ఇతర వెనుకబడిన వర్గాలకు చెందిన లబ్ధిదారులకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని బ్యాంకులు రుణాలు అందించాలి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వయం ఉపాధి అవకాశాలను వినియోగించుకునేలా బ్యాంకులు చేయూతనివ్వాలని చెప్పారు. అంతేకాక, ఇప్పటికే రుణాలు పొందిన లబ్ధిదారులు వాటితో యూనిట్లు స్థాపించారా లేదా, వారి వ్యాపార పురోగతి ఎలా ఉందో నిశితంగా పరిశీలించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

రుణ మంజూరు తర్వాత లబ్ధిదారుల అభివృద్ధిని కూడా గమనించడం బ్యాంకులు, ప్రభుత్వ శాఖల బాధ్యత అని, పథకాలు సకాలంలో ప్రజలకు చేరాలంటే అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా, సంబంధిత శాఖల అధికారులు, జిల్లా అధికారులు, బ్యాంకర్లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పథకాల అమలులో జాప్యం జరగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. తదుపరి దిశ సమావేశానికి రుణాల వివరాల పూర్తి సమాచారంతో అందరు బ్యాంక్ అధికారులు హాజరు కావాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లా ప్రగతి సాధించడానికి బ్యాంకుల పాత్ర కీలకమని, అంకితభావంతో పనిచేస్తేనే ప్రజలకు ప్రభుత్వం అందించే ఆర్థిక మద్దతు ఫలితాలు సమర్థవంతంగా అందుతాయని కలెక్టర్ బాదావత్ సంతోష్ సమావేశంలో వివరించారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, ఆర్బిఐ దీపోజిట్ బోర్వా, నాబార్డ్ ఏజీఎం మనోహర్ రెడ్డి, ఎస్బిఐ ఆర్ యం సునీత, యూబిఐ ఏజీఎం మురళీకృష్ణ, టిజిబి ఆర్ ఎం వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ శాఖల బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాయు కాలుష్యంతో తీవ్ర ప్రభావం

**నాగర్ కర్నూల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి రవికుమార్**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 11 (నినాదం):** వాయు కాలుష్యం మానవుని జీవనశైలి పై తీవ్ర ప్రభావం చూపుతోందని నాగర్ కర్నూల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ అన్నారు. గురువారం 6 వ అంతర్జాతీయ స్వచ్ఛమైన గాలి, నీలి ఆకాశం పై అవగాహన కార్యక్రమం ర్యాలీని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో డాక్టర్ రవి కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనాల వలన, ఇంటి నుండి వెలువడే చెత్తను మరియు పంట వ్యర్థాలను కాల్చడం తదితర చర్యల ద్వారా కార్బన్ మోనాక్సైడ్ ఇలాంటి ఉద్గాతాలు వెలవడం ద్వారా వాయు కాలుష్యం అవుతుందని . కలుషిత మైన గాలిని దీర్ఘకాలికంగా స్వాసించడం ద్వారా ఊపిరితిత్తులపై తీవ్రమైన ప్రభావం చూపుతుందన్నారు. ఆస్తమా, బ్రాంకైటిస్, సి ఓ పి డి, ఎంపిసీమా దగ్గర శ్వాసకోశ వ్యాధులకు గురవుతారని అసంక్రమిక వ్యాధులైన అధిక రక్తపోటు, మధుమేహం, గుండె జబ్బులు, పక్షవాతం, క్యాన్సర్ తదితర వ్యాధులు కలుగుతాయని. మానసిక ఆరోగ్యం మరియు కుంగుబాటు కు గురవుతారని. కంటి , చర్మ సంబంధ మైన అలర్జీలకు ఏర్పడతాయని. మానవుని ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందన్నారు. వాయు కాలుష్యాన్ని నివారించాలని, క్షేత్రస్థాయిలో విస్తృతమైన అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆరోగ్య సిబ్బందికి సూచనలు చేశారు వాయు కాలుష్యం నివారించడానికి ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో మొక్కలు పెంచడం, వ్యక్తిగత వాహనాలను తగ్గించి ప్రజా రవాణాను వినియోగించుకోవడం, విద్యుత్ వాహనాలను వినియోగించడం, సోలార్ ఎనర్జీని వినియోగించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ వెంకట దాస్, ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్, వైద్యాధికారి డాక్టర్ వాణి, డాక్టర్ నీరజ్, డిప్యూటీ జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, డి పి ఓ రేనయ్య,ఎన్ సి డి కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో**

## జనసురక్ష శిబిరం



**పాలేరు సెప్టెంబర్ 11(నినాదం):** పాలేరు,నియోజకవర్గంలోని కూసుమంచి మండల పరిధిలోని నేలపట్ల గ్రామంలో గురువారం జన సురక్షా ప్రచార శిబిరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో,ఆర్బిఐ, డి ఎఫ్ ఎస్ సూచనల మేరకు ఘనంగా నిర్వహించబడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ ప్రాంతీయ డైరెక్టర్ చిన్మయ్ కుమార్,జనరల్ మేనేజర్ ఎం.జి. సుప్రభాత్, ఎల్ డి ఓ శ్రీ చేతన్ గోరెకర్, భారతీయ స్టేట్ బ్యాంక్ డీజీమ్ ఫ్ ఐ బినోద్ కుమార్ కస్తూరి,ఖమ్మం రీజినల్ మేనేజర్ బి రాజశేఖర్ ఎ జి ఎం సత్యం నాయుడు, సీఎం ఆపరేషన్స్ ఫయాజ్ బాషా,అడిషనల్ పీడీ డి ఆర్ డి ఏ జయశ్రీ ఇతర ఆర్బిఐ,ఎస్బిఐ ఉన్నతాధికారులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించరు.ఈ శిబిరంలో ప్రత్యేకంగా చర్చించబడీ ప్రజలకు,చాలా,ఉపయోగకరమైనఅంశాలుతెలియజేసినారు.ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా వార్షిక ప్రీమియం ?436 తో రెండు లక్షల బీమా రక్షణ ప్రధాన మంత్రి సురక్షా బీమా వార్షిక ప్రీమియం ?20 తో ప్రమాద బీమా రెండు లక్షలు అటల్ పెన్షన్ యోజన 60 ఏళ్ల వయసు తర్వాత జీవితాంతం పెన్షన్ ?1,000 ?5,000 వరకు జీరో బ్యాలెన్స్ పీఎంజే డి వై ఖాతాలు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్,ఉచిత కేవైసీ రీవెరిఫికేషన్ డిజిటల్ మోసాలపై అవగాహన,బ్యాంకు ఫిర్యాదుల పరిష్కారం వెంటనే సహాయం అనవసర నిల్వలు,డార్మెంట్ ఖాతాల యాక్టివేషన్ మీ డబ్బు మీకు తిరిగి తక్షణ రిజిస్ట్రేషన్ సౌకర్యం శిబిరంలోనే నమోద,కార్డులు జారీఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,రైతులు,మహిళా సంఘాలు,యువత,బ్యాంక్ కస్టమర్లు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**వైరా, సెప్టెంబర్ 11 (నినాదం):** వైరా మండల శాఖ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశానికి మండల శాఖ అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి టీవీ కృష్ణయ్య సూరి కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. అనంతరం వైరా మండల కమిటీ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా చల్లా కృష్ణారావు, మాచర్ల జయశంకర్,కోశాధికారిగా సామినేని వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా షేక్ వలీజాన్, ఉపాధ్యక్షులుగా ఎన్ పెంటయ్య,మహిళా ఉపాధ్యక్షురాలుగా శ్రీమతి కే సరస్వతి, కార్యదర్శులుగా జి సుబ్బయ్య,సి హెచ్ ఎస్ వి ప్రసాద్,మహిళా కార్యదర్శిగా కొల్లిపర శారదా దేవి,జిల్లా కౌన్సిలర్లుగా సూతకాని ప్రసాద్,జీవీ కృష్ణారావు, పొన్నం నరసింహారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మధిర మండల శాఖ ప్రధాన కార్యదర్శి మందయ్య,తల్లాడ మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం లక్ష్మయ్య ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. అనంతరం పదవీ ప్రమాణ స్వీకారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు చల్లా కృష్ణారావు మాచర్ల జయశంకర్ లు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర జిల్లా శాఖల పిలుపుమేరకు పోరాట కార్యక్రమాలకు సంసిద్ధులుగా ఉంటామని, పెన్షనర్ల పట్ల పాలకులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని, ఇందుకు వ్యతిరేకంగా రానున్న కాలంలో చేపట్టబోయే దశల వారి పోరాట కార్యక్రమాలలో పాల్గొనడానికి సంసిద్ధులుగా ఉంటామని తెలియజేశారు.

## చరిత్రను వక్రీకరిస్తే జాతి క్షమించదు

**తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మహోత్తర ఘట్టం**

**సాయుధ పోరాట వారోత్సవాలను ప్రారంభించిన బాగం**



**ఖమ్మం, సెప్టెంబర్ 11(నినాదం):** చరిత్రను వక్రీకరిస్తే తెలంగాణ జాతి క్షమించదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ పోరాటాన్ని మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, తెలంగాణ పోరాటంలో బిజెపికి ఎటువంటి పాత్ర లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభ సందర్భంగా గురువారం పాత బస్టాండ్ సమీపంలోని సాయుధ పోరాటయోధుడు, సిపిఐ అగ్ర నాయకులు నల్లమల గిరిప్రసాద్ విగ్రహానికి పూలమాలలు -వేసి వార్షికోత్సవాలను హేమంతరావు ప్రారంభించారు. పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి - ఆవిష్కరించారు. యర్రాబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత -నిజాం స్వాతంత్ర రాజుగా ప్రకటించుకున్న తర్వాత రావి నారాయణరెడ్డి, ముగ్దుం మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి 1947 సెప్టెంబర్ 11న సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని తెలిపారు. నిజాం రక్కసి పాలనకు వ్యతిరేకంగా సాగిన మహత్తర పోరాటంలో సామాన్యులు సాయుధులై పోరాడారని హేమంతరావు తెలిపారు. నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అమరులయ్యారన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన ఈ పోరాటంలో అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారని సాయుధ పోరుకు పిలుపునిచ్చిన వారిలో మగ్ధం మోహినుద్దీన్ కూడా ఉన్నారని హేమంతరావు తెలిపారు. కమ్యూనిస్టుల పోరాటం లేకుంటే భారతదేశపు నడిబొడ్డున తెలంగాణ మరో కాశ్మీర్ రగులుతూనే ఉండేదన్నారు. తెలంగాణకు సంబంధించి సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలన్న విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకే -వైఖరితో ఉండటం దురదృష్టకరమన్నారు. నాటి సాయుధ పోరాట ఘట్టాలను నేటి తరానికి తెలియజేసేందుకు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు హేమంతరావు తెలిపారు. దేశంలో నెలకొన్న ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలను తెలంగాణ పోరాట స్ఫూర్తితో కొనసాగిస్తామన్నారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్ సెంటర్ నుంచి పాత బస్టాండ్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, కొండపర్తి గోవిందరావు, కార్పొరేటర్ బిజి క్లిమెంట్, మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ. తోట రామాంజనేయులు, మిడికంటి వెంకటరెడ్డి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి -సభ్యులు వరదా నర్సింహారావు, తాటి నిర్మల, బోడా వీరన్న, ఎస్ కె సైదా, మోహన్రావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు వీలైనంత త్వరగా నిర్మించుకోండి

**భూమి పూజ కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్**



**ఖమ్మం, సెప్టెంబర్ 11(నినాదం):** ఇందిరమ్మ ఇండ్లను ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా నిర్మించుకోవాలని, బిల్లులు కూడా అంత త్వరగా మీ అకౌంట్లో జమవుతాయని, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. గురువారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో నిర్మిస్తున్న పలుఇందిరమ్మ ఇండ్లకు మల్లి బాబు యాదవ్, పంచాయతీ కార్యదర్శి శంకర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రాజకీయాలు వర్గాలకతీతంగా ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తూ మంజూరు చేసి, ఇండ్లను నిర్మించడం కార్యక్రమం కొనసాగుతూ ఉందని, దానిలో భాగంగా కామేపల్లి మండలంలో 470 ఇండ్లు మంజూరయ్యాయని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కూడా వేల ఇండ్లు నిర్మించడం జరిగిందని, అంతకుముందు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం యొక్క ఖజానా ఖాళీ చేసి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని పట్టించుకోకుండా స్వార్థంతో ఖజానాను లూటీ చేసినప్పటికీ, నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం తో పాటు కొన్ని సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని, రైతులకు ఉచిత విద్యుత్తు కార్యక్రమం, గృహ అవసరాలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్ కార్యక్రమం, మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచితం, లాంటి ఎన్నో సదుపాయాలు కల్పించిందని, ముఖ్యంగా మన ఉమ్మడి ఖమ్మం జిల్లా పై ప్రత్యేక శ్రద్ధ కల్పించినందుకు కృషిచేసిన గౌరవనీయ తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులుపొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గార్ల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ మేకల మల్లికార్జునరావు చల్ల మల్లయ్య, పాటిబండ్ల ప్రసాదు, మేకల లక్ష్మీనారాయణ బొమ్మగాని వెంకన్న గంట శ్రీను బొమ్మగాని నాగేంద్రబాబు, బత్తుల వీరబాబు గొడుగు రమేషు వేముల నరసింహారావు,, వేముల నాగ శంకర్ మొగిలి శ్రీను, శీలం పుల్లయ్య,దేరంగుల తిరపయ్య, తురక, బిక్షం బత్తుల రాంబాబు బండి లక్ష్మీనర్సు, తిరుమల కొండ బాబు, మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, ఇండ్ల లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఇచ్చిన అటవీ సంపదను బాధ్యతగా కాపాడుకోవాలి





**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**అటవీ అమరవీరులకు అడవుల సంరక్షణే నిజమైన నివాళి**

**అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్11(నినాదం):** అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో, అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. అటవీ అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్ పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి, అటవీ వన్యప్రాణి రక్షణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా ఉన్నప్పుడు అటవీ అధికారి శ్రీనివాస్ రావు అకాల మరణం తనను ఎంతో కలిచివేసిందని గుర్తు చేసుకున్నారు. అటవీ సంరక్షణలో ఎన్నో సమస్యలను పరిశీలించిన అనుభవం తనకుందని, ఈ రంగంలో పనిచేసే సిబ్బంది అంకితభావం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. అటవీ సిబ్బందిని సైలెంట్ హీరోస్ గా అభివర్ణించిన కలెక్టర్, అడవుల పరిరక్షణ కోసం వారు పగలు రాత్రి శ్రమిస్తున్నారని అన్నారు. అడవులు నరుక్కుంటే మనుగడ కష్టమవుతుందని, మానవ జీవన విధానంలో చెట్ల ప్రాముఖ్యత అపారమని తెలిపారు. ఖమ్మం జిల్లా అడవులు, వన్యప్రాణులకు నిలయమని, వాటిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిది అని స్పష్టం చేశారు. ఎకో టూరిజం అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలో జిల్లా ముందుండాలని, ఈ క్రమంలో ఖమ్మంలో డిజిటల్ డిటాక్స్ సెంటర్లు ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. అలాగే ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి అటవీ శాఖకు సహకారం అందజేస్తామని చెప్పారు. అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు ప్రతి అధికారి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ, అటవీ అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి అని, వారి ఆదర్శాన్ని అనుసరించి ప్రకృతి వన్యప్రాణులను కాపాడాలని సూచించారు. అటవీ సంరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి కర్తవ్యమని గుర్తు చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ అటవీ సిబ్బందికి సంరక్షణ పరికరాలు, రెయిన్‌కోర్టులు, స్టిక్‌గార్డ్స్ పంపిణీ చేశారు. అనంతరం జిల్లా మానిటరింగ్, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేల్పుల జయరాజు కుటుంబానికి పరామర్శ



**వైరా, సెప్టెంబర్ 11 (నినాదం):** ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం, వైరా మండలం దాచపురం గ్రామం చేరుకొని మాజీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల జయరాజు కుమారుడి వేల్పుల రత్నభారత్ మరియు వారి కుటుంబ సభ్యులను పర్యటనలో భంగంగా కలిసి మనోధైర్యాన్ని కల్పిస్తూ మీకు అన్నివిధాలుగా కాంగ్రెస్ పార్టీ తరుపున మేము మేమందరం మీ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు, పమ్మి అశోక్, అయిలూరి కృష్ణారెడ్డి, సామల భాస్కర్ రెడ్డి, గుడురు రామశేశిరెడ్డి, వేల్పుల జయరాజు, కర్నాటి కృష్ణ రెడ్డి, తెళ్ళూరి వీరయ్య, కంభంపాటి సత్యనారాయణ,కట్ల సాయి, వేల్పుల బాబు, వేల్పుల సుందర్రావు, మదుపల్లి ప్రసాద్, వేల్పల యేసు, వేల్పుల లింగేష్, వేల్పుల మైకెల్, జవ్వాజి రామశేశయ్య, కూరాకుల కృష్ణయ్య, అదురి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగ దివ్యాంగుల జనరల్ బాడీ మీటింగ్




**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 11 (నినాదం):** దివ్యాంగ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జనరల్ బాడీ మీటింగ్ శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని దివ్యాంగ భవన్ లో నిర్వహిస్తున్నామని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కందనూలు నిరంజన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరల్ బాడీ మీటింగ్ లో దివ్యాంగ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు , జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు మన కమిటీ విస్తరణ సభ్యతము మరియు ఇతర విషయాలపై కూలంకుశంగా చర్చించి రాష్ట్ర కమిటీకి నివేదించడం జరుగుతుందని అన్నారు. అనంతరం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నూతన జిల్లా కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు నాగర్ కర్నూల్ జిల్లాలోని దివ్యాంగ ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు.

## శుభోదయం కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆత్మీయ పలకరింపులు



**దమ్మపేట, సెప్టెంబర్ 11(నినాదం):** మండల పరిధిలోని నాచారం, సీతారాంపురం గ్రామ పంచాయతీలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం ఉదయం హలో శుభోదయం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఆప్యాయంగా పలకరిస్తూ వ్యక్తిగత గ్రామాభివృద్ధి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పలువురిని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం తనని సంప్రదించాలని అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన పలు కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం నాచారం గ్రామంలో యర్రగొర్ల రాధాకృష్ణ చిన్నమ్మ నాగరత్నమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకర్ ను ప్రారంభించి వారి కుటుంబాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, గ్రామ శాఖ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, ఎర్రగొర్ల రాధాకృష్ణ, జల్లిపల్లి కిషోర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందుకున్న బొత్తలపాలెం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పోతురాజు నరహరి



**మిర్యాలగూడ సెప్టెంబర్ 11( నినాదం):** దామరచర్ల మండల పరిధిలోని బొత్తలపాలెం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ గా విధులను నిర్వహిస్తున్నటువంటి పోతురాజు నరహరి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డును గురువారం నాడు అందుకున్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడతూ, ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ అవార్డును ప్రతిభ,నిబద్ధత,విద్యార్థుల పట్ల అంకితభావం,సమగ్ర విద్యా సేవలకు కేటాయించడం గుర్తింపుగా భావిస్తున్నానని ఈ అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని తెలియజేశారు. ప్రభుత్వం పేద- మధ్యతరగతి విద్యార్థులకు అందిస్తున్న ఉచిత విద్య,వసతి అవకాశాలను విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందే విధంగా కృషి చేస్తు,వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుంగా విధులను నిర్వహిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకి తన తోటి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**మోతీనగర్ హైదరాబాద్ బ్రాంచ్,** మహాలక్ష్మి భవన్, 17 సర్కిల్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, మోతీ నగర్, హైదరాబాద్, 500018. ఫోన్: +91 040-23832707. సెల్: +91 9502068607.

## బంగారు వేలము ప్రకటన

దిగువ తెలిపిన రుణ గ్రహీతలకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా, తమ లోన్ ఖాతాలలో గల బకాయిలను సకాలంలో చెల్లించడంలో మీరు విఫలమయ్యారు. ఈ విషయమై రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా మీకు పంపిన నోటీసులు బట్వాడా కాకుండా బ్యాంకుకు తిరిగి వచ్చాయి. కనుక, మీరు మీ రుణ ఖాతాలలోని బకాయిలు మరియు ఇతర సంబంధిత ఛార్జీలను తక్షణమే చెల్లించి, తాకట్టు పెట్టిన భద్రతా ఆస్తులను **26.09.2025 (తేది)** న **మ. 12.00 గం॥లలోపు** విడిపించుకోవలసిందిగా విజ్ఞప్తి. తదుపరి ఎటువంటి నోటీసు లేకుండా, బ్యాంకు విచక్షణ మేరకు నిర్దేశించిన **తేది 29.09.2025న మ. 03.00 గం॥లకు** లేదా ఆ తరువాత ఏదైనా అనుకూలమైన తేదీన బ్యాంకు కార్యాలయ ప్రాంగణంలో బహిరంగ వేలం ద్వారా ఆ భద్రతా ఆస్తులను రుణగ్రహీతల యొక్క ఖర్చులపై విక్రయించడం జరుగుతుందని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత పేరు & చిరునామా | గరిష్ట బరువు గ్రాములలో | నికర బరువు గ్రాములలో | బకాయి మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. | 7574060 0004466 | శ్రీ మొహమ్మద్ ముబీన్ | 15.00 | 14.400 | 64,500/- |
| 2. | 7574060 0004172 | శ్రీమతి షాజహాన్ బేగం | 20.500 | 14.700 | 76,000/- |
| 3. | 7574060 0005132 | శ్రీ మొహమ్మద్ జాకీర్ | 42.300 | 32.600 | 1,67,000/- |

తేది: 11.09.2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా


## మెదక్ పట్టణంలో మరోమారు వర్ష బీభత్సం



**మెదక్,సెప్టెంబర్11(నినాదం):** మెదక్ పట్టణంలో గురువారం ఉదయం వర్షం దంచికొట్టింది. పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మరో మారు ఉదయం వాన దంచి కొట్టడంతో వాగులు ఉధృతంగా ప్రవహించాయి. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన భారీ వర్షాలు మెదక్ జిల్లాకు అపార నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. చెరువులకు గండ్లు పడడంతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వరద ఉధృతికి ఆర్ అండ్ బీ, పంచాయ తీరాజ్ రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతి న్నాయి. అనేక రూట్లలో రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా వ్యవ స్థ అస్తవ్యస్తమయింది. వందలాది విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి, ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయి. సబ్ స్టేషన్లు డ్యామేజీ అయ్యాయి. మైనర్ ఇరిగేషన్ చెరువుల కట్టలకు, కాల్వలకు గండ్లు పడ్డాయి. వందల సంఖ్యలో ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన వర్షాలకు మంజీరా నది, హల్దీ, పుష్పాల, పసుపులేరు, గుండు, నక్క వాగులు ఉధృతంగా ప్రవహిం చాయి. వరద ప్రభావంతో ఆయా మండలాల్లో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నీటమునిగాయి. మెదక్, సిద్దిపేట, రామాయంపేట, తూప్రాన్ పట్టణాల్లో అనేక కాలనీలు, సంగారెడ్డి జిల్లాలో లోతట్టు-ప్రాంతాలు జలమయమయ్యాయి. సిద్దిపేట జిల్లాలో 99.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమో దైంది. కొమురవెల్లి మండలంలో అత్యధి కంగా 206.7 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. పట్టణంలోని కోమటిచెరువు మత్తడి దూకింది. శ్రీనగర్ కాలనీ పాల్గొన్నారు.


यूनियन बैंक Union Bank of India

**అమిస్తాన్‌పూర్ బ్రాంచ్ (SOL ID: 29801) - మహబూబ్‌నగర్ రీజియన్,** మొబైల్ నెం. 9493710456, ఇ-మెయిల్ ఐడి: ubin0829803@unionbankofindia.Bank

Ref: 29801/SARFAESIA/Possession Notice/60155628/2025-26 Date :11-09-2025

## స్వాధీనతా ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమిస్తాన్‌పూర్ బ్రాంచ్ (SOL ID: 29801)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 30-04-2025** ప్రకారము రుణగ్రహీత/లు, **రుణగ్రహీత/దరఖాస్తుదారు: శ్రీ బెలగండి రాజేంద్ర ప్రసాద్ తండ్రి బెలగండి వీరేశం, చిరునామా-1:** ఇంటి నెం. 8-6-50, స్ట్రీట్ నెం. 4, పద్మావతి కాలనీ, మహబూబ్‌నగర్ టౌన్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509001. **చిరునామా-2:** ఇంటి నెం. 7-4-16, వెంకటేశ్వర కాలనీ, మహబూబ్‌నగర్ టౌన్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509001. **చిరునామా-3:** ఇంటి నెం. 1-63, శివాజీనగర్, అమర్‌చింత, వనపర్తి జిల్లా, తెలంగాణ-509130, ఫోన్ నెం. 9949471046. **సహ-దరఖాస్తుదారు: శ్రీమతి యాలాల స్వప్న రాణి భర్త బెలగండి రాజేంద్ర ప్రసాద్, చిరునామా-1:** ఇంటి నెం. 8-6-50, స్ట్రీట్ నెం. 4, పద్మావతి కాలనీ, మహబూబ్‌నగర్ టౌన్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509001. **చిరునామా-2:** ఇంటి నెం. 7-4-16, వెంకటేశ్వర కాలనీ, మహబూబ్‌నగర్ టౌన్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ-509130. **చిరునామా-3:** ఇంటి నెం. 1-63, శివాజీనగర్, అమర్‌చింత, వనపర్తి జిల్లా, తెలంగాణ-509002, ఫోన్ నెం. 9491488048. **హామీదారు: శ్రీ గెల్టి శివ కుమార్ తండ్రి జి బక్కన్న, చిరునామా:** ఇంటి నెం. 1-35-155ఎ, ఇందిరా కాలనీ, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ-509102, ఫోన్ నెం. 9491486648 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 7,87,108/- (రూపాయలు ఏడు లక్షల ఎనభై ఏడు వేల నూట ఎనిమిది మాత్రమే) ప్లస్ వడ్డీ ప్లస్ ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **11 సెప్టెంబర్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమిస్తాన్‌పూర్ బ్రాంచ్ (SOL ID: 29801)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 7,87,108/- (రూపాయలు ఏడు లక్షల ఎనభై ఏడు వేల నూట ఎనిమిది మాత్రమే) ప్లస్ వడ్డీ ప్లస్ ఈ తేదీ వరకు ఇతర ఛార్జీల క్రింద వర్తించును.**

రుణగ్రహీత సెక్యూర్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**

శ్రీ బెలగండి రాజేంద్ర ప్రసాద్ తండ్రి బెలగండి వీరేశం యాజమానిగా ఉండి తెలంగాణ, మహబూబ్ నగర్ జిల్లా, జడ్చర్ల, మునావర్ దాబా వెనుక, బృందావనం, ఎల్.పి. నెం. 133/2018/హెచ్, సర్వే నెం. 47/ఎ, 47/ఎఎ, 47/ఇ & 47/ఇఇ లలో 147.00 చ॥గ॥లు లేదా 122.90 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 108లోని నివాస ఇల్లు/ప్లాటు యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 107, **పడమర:** ప్లాట్ నెం. 109, **ఉత్తరం:** ప్లాట్ నెం. 33'-0" అడుగుల రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 113.

తేది: 11.09.2025
ప్రదేశం: అమిస్తాన్‌పూర్
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
అమిస్తాన్‌పూర్ బ్రాంచ్ (SOL ID: 29801),
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# విద్యాభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం



**స్వచ్ఛంద సంస్థల సహకారంతో డిజిటల్ క్లాసులు**

**మంచు లక్ష్మికి ప్రత్యేక అభినందనలు**

**ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ**

**ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**


**మంథని సెప్టెంబర్ 11 (నినాదం ):** విద్యాభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.గురువారం మంథని పట్టణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న నూతన ట్రాన్స్ ఫార్మర్ రిపేర్ సెంటర్ కు ఆయన శంకుస్థాపన చేశారు. ఎంపిపిఎస్ బాలికల పాఠశాల లో టీచ్ ఫర్ చేంజ్ (మంచు లక్ష్మి ఫౌండేషన్) ఆధ్వర్యంలో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన విద్య అందాలని స్వచ్ఛంద సంస్థ టీచ్ ఫర్ చేంజ్ ద్వారా సేవలు అందిస్తున్న మంచు లక్ష్మి, ఇతర ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.విద్య, వైద్య రంగాలలో స్పష్టమైన మార్పు తీసుకరావాలని ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. మంథని నియోజకవర్గ పరిధిలో 6 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుకు టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు.డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుతో పాటు పిల్లల వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో టీచ్ ఫర్ చేంజ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సమాజంలో మంచి జర జరగాలని నిస్వార్థంగా కృషి చేస్తుందన్నారు. విద్యా రంగంలో అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు తమ సహకారం అందించడం సంతోషకరమని తెలిపారు. విద్యతో విజ్ఞానం వస్తుందని, బాగా చదువుకున్న తర్వాత నాయకులుగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని చెప్పారు.మంథని నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు ఏర్పాటు చేస్తూ పిల్లలకు మెరుగైన బోధన అందించేందుకు సహకారం అందిస్తున్న టీచ్ ఫర్ చేంజ్ సంస్థ స్థాపకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు డిజిటల్ తరగతులను, మూడు సంవత్సరాల వరకు టీచ్ ఫర్ చేంజ్ సంస్థ అందించే కరి కులం ను సద్వినియోగం చేసుకుంటూ పిల్లల్లో మంచి మార్పు తీసుకుని రావాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, అవసరమైన పాఠశాలల్లో ప్రహరీ గోడ, అదనపు తరగతులు, టాయిలెట్స్ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టామని అన్నారు. టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ప్రతినిధులు ప్రముఖ నటులు మంచు లక్ష్మి మాట్లాడుతూ మంథని లో 6 తరగతి గదులను డిజిటలైజ్ చేయడం జరిగిందని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మొత్తం మా సంస్థ ద్వారా 51 తరగతి గదులలో డిజిటల్ సౌకర్యాలు కల్పించామని అన్నారు. తమ కుటుంబ నేపథ్యం విద్య రంగం నుంచి వచ్చిందని, తమ తాత హెడ్ మాస్టర్ గా పని చేసేవారని తెలిపారు. మంచి నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యంతో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మా సంస్థ సహకారంతో ఇక్కడి పాఠశాలల్లో మంచి మార్పులు వస్తే మరిన్ని పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ముందుకు వస్తామని అన్నారు. అంతకుముందు ప్రసిద్ధిగాంచిన మంథని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్స్ , మంథని రామగిరి కమాన్ పూర్ మండలంలో ఎంపికైన 205 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి పాల్గొన్నారు.

# చత్తీస్ గడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**10 మంది మావోయిస్టులు మృతి**

**మృతుల్లో అగ్రనేత మోడెం బాలకృష్ణ**

**హనుమకొండ జిల్లా మడికొండ వాసి**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** ఛత్తీస్ గఢ్ అడవుల్లో తుపాకుల మోత దద్దరిల్లింది. గరియాబంద్ జిల్లా అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మావో యిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మోడెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఒడిశా రాష్ట్ర కమిటీ సభ్యుడు పాండు కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.రాయ్ పూర్ రేంజ్ ఐజీ అమ్రేష్ మిశ్రా తెలిపిన వివరాల ప్రకారం.. గరియాబంద్ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం ఉందని సమాచా రం అందుకున్న ఛత్తీస్ గఢ్ పోలీసు ఉన్నతాధికారులు గురువారం స్పెషల్ టాస్క్ ఫోర్స్, కోబ్రా భద్రతా బల గాలను ఆ ప్రాంతంలో మోహరించారు. జవాన్లు కూంబింగ్ ఆపరేషన్ చేపడుతుం డగా, వారికి మావోయిస్టులు తారసపడి కాల్పులు జరిపగా జవాన్లు ఎదురు కాల్పులకు దిగారు. సుమారు అరగంట పాటు జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టులు మృతి చెందారు. సంఘటనా స్థలంలో మావోయిస్టు పార్టీ అగ్రనేత మోడెం బాలకృష్ణతో పాటు మరో తొమ్మిది మంది మావోయిస్టుల మృతదే హాలను గుర్తించారు. మృతి చెందిన వారిలో పార్టీ ఒడిశా రాష్ట్ర కమిటీ సభ్యుడు పాండు ఉన్నట్లు కూడా పోలీసులు ప్రకటించారు. ఈ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు పార్టీ కీలక నేతలే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మోడం బాలకృష్ణ అలియాస్ మనోజ్ స్వస్థలం హనుమ కొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ గ్రామం.


केनरा बैंक Canara Bank
भारत सरकार का उपक्रम
A Government of India Undertaking
सिंडिकेट Syndicate

ప్రాంతీయ కార్యాలయం, అపరేషన్స్ సెక్షన్,
ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్ నార్త్
ఇమెయిల్: oprrohyd2@canarabank.com
సెల్: 9966666005, 9177761439

## లాకర్లు బలవంతముగా తెరుచుటకు నోటీసు

సాధారణ ప్రజానీకానికి మరియు సంబంధిత వ్యక్తులందరికీ ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ నోటీసులో గల పేర్లు వ్యక్తి/లు కెనరా బ్యాంక్ (ఇ-సిండికేట్ బ్యాంక్ యొక్క బ్రాంచ్‌లతో కలుపుకొని) యొక్క దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద సేఫ్ డిపాజిట్ లాకర్ల సదుపాయమును వినియోగించుకున్నారు. సంబంధిత బ్రాంచ్ లాకర్ అద్దె బకాయిలను చెల్లించమని అభ్యర్థిస్తూ మా బ్యాంక్ రికార్డుల ప్రకారం ఇటీవల లభించిన చిరునామాల వద్ద లాకర్ అద్దెదారులు/ఎల్ఓఎ వారికి తిరుగు రశీదు (ఎడి)తో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వ్యక్తిగత లెటర్లు/నోటీసులను ఇంతకుముందే పంపించడమైనది. నోటీసులు పంపినప్పటికీ లాకర్ అద్దెదారులు/ఎల్ఓఎ వారు బ్రాంచ్‌ను సంప్రదించలేదు మరియు లాకర్ అద్దె బకాయిలు చెల్లించలేదు. దిగువ పేర్కొన్న లాకర్ అద్దెదారులు మరియు వారి చట్టబద్ధవారసులను కోరడమేమనగా దీనిని తుది నోటీసుగా భావించి, అవసరమైన డాక్యుమెంట్లతో సంబంధిత బ్రాంచ్‌ను ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజులలోగా లాకర్ యొక్క అద్దె బకాయిలను చెల్లించవలెను, విఫలమైనచో అద్దెదారులు లేదా వారి చట్టబద్ధ ప్రతినిధులు/వారసుల యొక్క ఏకైక నష్టము మరియు వ్యయప్రయాసాల మేరకు ఎటువంటి తదుపరి నోటీసు లేదా సమాచారం లేకుండా బ్యాంకు వారు లాకర్లను బలవంతముగా తెరిచెదరు.

| క్ర.సం | బ్రాంచ్ పేరు/సంప్రదించు నెం. | లాకర్ బాక్స్/లాకర్ నంబరు | లాకర్ అద్దె బకాయిలు | బలవంతముగా తెరవడానికి కారణం | లాకర్ అద్దెదారు పేరు & చిరునామా |
|---|---|---|---|---|---|
| 1 | సుల్తాన్ బజార్ (0844) & 7032047616 | 32 / 123003787925 | 2,360 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | జి. మాయా దేవి, ఇంటి నెం. 2-2-1105/1/3/సి/2, తిలక్‌నగర్, ముషీరాబాద్, హైదరాబాద్-500044. |
| 2 | సుల్తాన్ బజార్ (0844) & 7032047616 | 411 / 123003833090 | 735 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | ఎస్ శారద మరియు ఇంటి నెం. 4-5-925, కృపారం బాగ్, బడిచౌడి, సుల్తాన్ బజార్, హైదరాబాద్-500001. |
| 3 | సుల్తాన్ బజార్ (0844) & 7032047616 | 415 / 123003767886 | 2,357 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | శ్రీనివాస్ మరియు 4-7-341, ఇసామియ బజార్, సుల్తాన్ బజార్, హైదరాబాద్-500095. |
| 4 | సుల్తాన్ బజార్ (0844) & 7032047616 | 444 / 123003769224 | 7,080 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | భారతి సిహెచ్ మరియు 190 సెక్టార్ ఎ ఎడబ్ల్యుహెచ్ఓ కాలనీ, గౌతమ్ ఎన్క్లేవ్, సికింద్రాబాద్-500009. |
| 5 | సోమాజిగూడ (1787) 7382932274 | 506 / 123000652200 | 7,440 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | మురళికృష్ణ కాదల్, ప్లాట్ నెం. 54, మొదటి అంతస్తు, శ్రీనివాస కాలనీ, ఈస్ట్ ఎస్ ఆర్ నగర్, హైదరాబాద్-500038. |
| 6 | సోమాజిగూడ (1787) 7382932274 | 93 / 123000669295 | 7,080 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | కె. ప్రమీల రాణి, ఫ్లాట్ నెం. 103, పికో అపార్ట్‌మెంట్స్, బల్కంపేట, హైదరాబాద్-500082. |
| 7 | సోమాజిగూడ (1787) 7382932274 | 86 / 123000702231 | 4,298 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | జై బున్నీసా బేగం, 6-3-1094, ప్రియా అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, సోమాజిగూడ, హైదరాబాద్-500082 |
| 8 | సోమాజిగూడ (1787) 7382932274 | 466 / 123000678984 | 4,720 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | ఎస్.కె. ఘోస్, 8-3-833, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073 |
| 9 | సోమాజిగూడ (1787) 7382932274 | 65 / 123003769224 | 7,080 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | సుమిత్ర ఎస్ షాహ్, 6-3-887/1/ఎ, సోమాజిగూడ, హైదరాబాద్-500082 |
| 10 | సోమాజిగూడ (1787) 7382932274 | 33 / 123000716400 | 7,080 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | సరిత ఆదికర్ల, ఇంటి నెం. 12-10-336, ఫ్లాట్ నెం. 101, మేడిబావి, సికింద్రాబాద్-500025. |
| 11 | సోమాజిగూడ (1787) 7382932274 | 74 / 123000659395 | 7,080 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | వందన అగర్వాల్, ఫ్లాట్ నెం. 67, ఎల్ అండ్ టి సెరెనెన్ కౌంటీ, గచ్చిబౌలి, హైదరాబాద్-500032. |
| 12 | సోమాజిగూడ (1787) 7382932274 | 304 / 123000665403 | 6,376 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | రేఖ అగర్వాల్, ఫ్లాట్ నెం. 88, రోడ్ నెం. 2, సాగర్ సొసైటీ, బంజారాహిల్స్, హైదరాబాద్ |
| 13 | బంజారాహిల్ 2 (13006) 9004364378 | 116 / 123009654077 | 7,080 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | కె చంద్రశేఖర్ & 6 3 596 26, విఆర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500034 |
| 14 | బంజారాహిల్ 2 (13006) 9004364378 | 279 / 30066010001285 | 7,080 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | మాధవి దర్గా & ఫ్లాట్ నెం. 85, కమలపురి కాలనీ, ఫేజ్ 1, శ్రీనగర్ కాలనీ ఎక్స్‌టెన్షన్, ఖైరతాబాద్, హైదరాబాద్ |
| 15 | బంజారాహిల్ 2 (13006) 9004364378 | 40 / 123009654010 | 2,360 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | సయ్యద్ సజ్జాద్ మెహ్ది & 8-2-413/2, రోడ్ నెం. 4, బంజారాహిల్స్ 500034 |
| 16 | బంజారాహిల్ 2 (13006) 9004364378 | 35 / 30066010001623 | 7,080 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | కె ప్రశాంతి & భర్త వై. దొరయ్య, ఐ సి 78 ఎర్రమంజిల్ కాలనీ, హైదరాబాద్-500082 |
| 17 | బంజారాహిల్ 2 (13006) 9004364378 | 295 / 123009654100 | 4,720 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | పర్వీన్ & ఇంటి నెం.176, రాక్ హిల్ కాలనీ, నాన్న నగర్, హైదరాబాద్-500034 |
| 18 | బంజారాహిల్ 2 (13006) 9004364378 | 155 / 30066010000920 | 4,720 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | మీర్ హస్సన్ అలి & 8 2 6843 కె 31 పి నెం. 31, ఆర్‌డి నెం. 12, దుర్గాదేవి గుడి దగ్గర, హైదరాబాద్-500034 |
| 19 | బంజారాహిల్ 2 (13006) 9004364378 | 205 / 30066010001078 | 2,360 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | ఏనుగుల వెంకటేశ్వర్లు & బి-1/5, ఎర్రమంజిల్ కాలనీ, హైదరాబాద్-500082 |
| 20 | సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 274 / 123006450870 | 2,360 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | బి.వి. రమణ రావ్, ఆర్.పి. రోడ్, సికింద్రాబాద్-500003 |
| 21 | సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 171 / 123006450870 | 2,360 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | శ్రీకాంతి ఇంటి నెం. 6-1-137/7, ఫ్లాట్ నెం. 201, అందల్ నిలయం అపార్ట్‌మెంట్స్, ఎస్ వతంత్ర కాలనీ, పద్మారావ్ నగర్, సికింద్రాబాద్ |
| 22 | సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 292 / 123006497629 | 4,136 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | సాంబ కృష్ణ, ఇంటి నెం. 32-156 (ఎ230), అల్విన్ కాలనీ, ఫేజ్-1, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072 |
| 23 | సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 105 / 123006461026 | 7,080 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | డి మేరీ ప్రసాద్ కేరాఫ్ సి వి హెచ్ ప్రసాద్, ఇంటి నెం. 3-4-633/3వ అంతస్తు, శ్రీ సాయి తారా రెసిడెన్సీ, సికింద్రాబాద్-500080. |
| 24 | సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 132 / 30186020000492 | 14,160 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | ఎస్.కె. శ్యాంబాబు కేరాఫ్ ప్రకాష్ ఐఎన్‌డిఎల్ వర్క్స్, ఎస్‌డి రోడ్, సికింద్రాబాద్-500003 |
| 25 | సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 369 / 123007630797 | 7,080 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | ఎస్. వెంకట రమణి పవర్ గ్రిండ్, ఎంసిహెచ్ కాంప్లెక్స్, ఆర్‌పి రోడ్, సికింద్రాబాద్-500003 |
| 26 | సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 102 / 123006467330 | 7,080 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | టి. బికిలాల్, 9-2-740, మోండ మార్కెట్, సికింద్రాబాద్-500003 |
| 27 | సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 275 / 123006497364 | 2,360 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | జీనత్ ఉన్నీసా భర్త ఎస్.కె. మహబూబ్, 7-2-3, అశోక్ నగర్, సికింద్రాబాద్-500003 |
| 28 | సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 245 / 123006467636 | 2,360 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | ఎన్ ఇ నర్సింగ్ రావ్, ఇంటి నెం. 36 15, ఫ్లాట్ నెం. 522, డిఫెన్స్ కాలనీ, సైనిక్‌పురి, సికింద్రాబాద్-500003 |
| 29 | సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 151 / 123006455260 | 2,360 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | టి కె విశ్వనాథన్ పి శైలజ, ఫ్లాట్ నం. 404, ఇంటి నెం. 11-1-183 మరియు 184, పద్మావతి, రెసిడెన్సీ మైలార్‌గడ్డ, సీతాఫల్‌మండి, సికింద్రాబాద్-500055 |
| 30 | సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 264 / 123006497247 | 7,080 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | దయా ఎల్ సబ్నాని, 26సి, ఎడి, నెహ్రూనగర్, సికింద్రాబాద్-500003 |
| 31 | సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 203 / 123006459436 | 19,696 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | ఎం రాంచందర్ తండ్రి ఎం. లక్ష్మయ్య, ఇంటి నెం. 1-8-50/9, పెండర్‌ఘస్ట్ రోడ్, సికింద్రాబాద్-500003 |
| 32 | సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 168 / 123007630919 | 4,720 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | ఎ కామరాజ్ కేరాఫ్ హెచ్.ఇ.ఐ. బలాన్, హిమాయత్‌నగర్ 500004 |
| 33 | సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్ (13018) 8540917722 | 115/ 30186040000026 | 45,497 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | జయలక్ష్మి శాంత్ను, 10-3-171, హేమ గ్రీన్ కాంప్లెక్స్, సెయింట్ జాన్స్ రోడ్, సికింద్రాబాద్-500003 |
| 34 | అమీర్‌పేట 2 (13039) & 9821526309 | 512/ 30396020000393 | 12,048 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు/ 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | శ్రీకాంత్ చెల్లప్పన్, ఎస్ఎఫ్. 3, కస్యప్ అపార్ట్‌మెంట్స్, 6.3.905/8, సోమాజిగూడ, ఖైరతాబాద్-500082 |
| 35 | న్యూ నల్లకుంట (13013) & 7382932230 | G57/ 30136010002491 | 16,483 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | ఎన్ ఉమా రెడ్డి & ఎన్ శ్యామల & 2-2-647/21, న్యూ నల్లకుంట 500044 |
| 36 | న్యూ నల్లకుంట (13013) & 7382932230 | 240/ 123007063460 | 54,688 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | కె వి శ్రీనివాస్ & 12-13-677/126, తార్నాక, సికింద్రాబాద్-500017 |
| 37 | న్యూ నల్లకుంట (13013) & 7382932230 | G66/ 30136010002598 | 17,110 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | ఎ. కామేశ్వర రావ్ & 2-2-1129/1, వెంకరాయమాన్షన్, న్యూ నల్లకుంట 500044 |
| 38 | న్యూ నల్లకుంట (13013) & 7382932230 | O139/ 30136010003382 | 15,701 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | సయ్యద్ మజుందుల్లా & రిజిస్ట్రార్ ఆఫీస్, ఎం జెడ్ మార్కెట్ 500044 |
| 39 | న్యూ నల్లకుంట (13013) & 7382932230 | 34/ 123007057826 | 17,110 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | చేతన రాజ్ కుమార్, 2 1 564, శంకర్‌పేట ఎదురుగా, నల్లకుంట, హైదరాబాద్ 500044 |
| 40 | న్యూ నల్లకుంట (13013) & 7382932230 | 54/ 30136010001577 | 3,920 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | అమరావతి సి & జగదీష్ సి ఆర్ 2-2-118/ఎ, తిలక్ నగర్, ముషీరాబాద్, హైదరాబాద్-500044 |
| 41 | న్యూ నల్లకుంట (13013) & 7382932230 | 94/ 30136010002680 | 7,612 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | ధర్మేందర్ కుమార్, 3-6-434/7, హిమాయత్ నగర్, ముషీరాబాద్ హైదరాబాద్-500044 |
| 42 | న్యూ నల్లకుంట (13013) & 7382932230 | 205/ 30186040000026 | 11,365 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | అన్నపూర్ణ, 2-2-18/1జి, డి డి కాలనీ, అంబర్‌పేట్, హైదరాబాద్-500013 |
| 43 | న్యూ నల్లకుంట (13013) & 7382932230 | 89/ 30136030000021 | 20,159 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | రవి నీలమ, 2-2-1105/10, తిలక్‌నగర్, ముషీరాబాద్, హైదరాబాద్-500044 |
| 44 | కంటోన్మెంట్ బ్రాంచ్ (2620) & 9966666465 | 88/ 123006382086 | 15,967 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు/ 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | వి. శైలజ/వి. సుబ్బలక్ & ఫ్లాట్ నెం. 34, నేతాజీనగర్, ఇసిఐఎల్ పోస్ట్ 500062 |
| 45 | సోమాజిగూడ 2 (13008) & 6290243460 | 34/ 123009680774 | 7,080 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | నీరజ్ కృష్ణ, ఇంటి నెం. 8 2 120/86/4, రోడ్ నెం. 3, బంజారాహిల్స్-500034 |
| 46 | సోమాజిగూడ 2 (13008) & 6290243460 | 170/ 30086010000890 | 7,080 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | అర్చన గుప్త, 201, హర్రీస్ మాన్షన్, వెంకటరమణ కాలనీ, ఖైరతాబాద్-500082 |
| 47 | సోమాజిగూడ 2 (13008) & 6290243460 | 37/ 30086020000080 | 14,160 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | సుధ గంధం గిరి, 8-2-317/1, రోడ్ నెం. 14, బంజారాహిల్స్-500034 |
| 48 | జీర కాంపౌండ్ సికింద్రాబాద్ (13030) & 9491297926 | 71/ 30306010000387 | 7,080 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | రేఖ సూద్ దుషజ్, 15 జీర సికింద్రాబాద్-500003 |
| 49 | జీర కాంపౌండ్ సికింద్రాబాద్ (13030) & 9491297926 | 52/ 30306010001171 | 7,080 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | సురేష్ బాబు డిఆర్ 4-4-196, లాలా గుడి స్ట్రీట్, రాణిగంజ్, సికింద్రాబాద్-500003 |
| 50 | జీర కాంపౌండ్ సికింద్రాబాద్ (13030) & 9491297926 | 1/ 30306010000594 | 6,472 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | ఎస్‌డి శాంతిలాల్ 1 31 932/ఎస్1 సాయి దామ మాన్షన్, కానాజిగూడ, తిరుమలగిరి, సికింద్రాబాద్-500015 |
| 51 | జూబ్లీహిల్స్ (2493) & 7382932185 | 400/ 123001599799 | 13,174 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | శుభం రాజ్ సింగ్ బయాస్, ఇంటి నెం. 8 2 603 237, ఎఫ్ నెం. టి1, ప్రీతి నికేతన్, ఆర్‌డి 10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 |
| 52 | జూబ్లీహిల్స్ (2493) & 7382932185 | 132/ 123001378919 | 4,149 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | ఎంవిఎస్‌కె రమణి దుర్గ, 4.403, దివ్య శక్తి అపార్ట్‌మెంట్స్, అమీర్‌పేట్, హైదరాబాద్, ఖైరతాబాద్, తెలంగాణ-500045 |
| 53 | జూబ్లీహిల్స్ (2493) & 7382932185 | 216/ 123001800113 | 2,360 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | సయ్యద్ జాహెద్ తండ్రి సయ్యద్ ఇస్మాయిల్ అలి, 8-3-234/66/16, లక్ష్మి నర్సింహా నగర్, యూసుఫ్‌గూడ-500045 |
| 54 | జూబ్లీహిల్స్ (2493) & 7382932185 | 65/ 123001375274 | NIL | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | ఎల్ యశ్వంత్ రావ్, ప్లాట్ నెం. 242/ఎ, రోడ్ నెం. 18, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033 |
| 55 | సికింద్రాబాద్ మారేడ్‌పల్లి (0624) 9821526289 | 176/ 123006328600 | 15,340 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | టి. కమల, ఫ్లాట్ నెం. 401, 4వ అంతస్తు, లక్ష్మి దీపక్ రెసిడెన్సీ, ప్లాట్ నెం. 63, ఆర్‌డి నెం. 2, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్-500026 |
| 56 | సికింద్రాబాద్ మారేడ్‌పల్లి (0624) 9821526289 | 871/ 123006363439 | 26,845 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | టిహెచ్‌వి ప్రసాద్ రావ్, ఫ్లాట్ నెం. 401, 4వ అంతస్తు, లక్ష్మి దీపక్ రెసిడెన్సీ, ప్లాట్ నెం. 63, ఆర్‌డి నెం. 2, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్-500026. |
| 57 | సికింద్రాబాద్ మారేడ్‌పల్లి (0624) 9821526289 | 377/ 123006353409 | 2,950 | 7 సంవత్సరాలుగా లాకర్ ఆపరేట్ చేయడం లేదు | ఎం బాలసుబ్రమణ్యం, ఫ్లాట్ నెం. 49, ఇంటి నెం. 8-7-179/1, సమతా నగర్, ఓల్డ్ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్-500011 |
| 58 | గాంధీనగర్ (0848) 7382566739 | 272/ 123006234125 | 4,720 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | కె. సాయి కృష్ణ 1-1-385/17/ఎ, గాంధీనగర్, హైదరాబాద్-500080 |
| 59 | సరోజిని దేవి రోడ్ (0845) 9916268539 | 415/ 30196020000195 | 9,429 | 3 సంవత్సరాలకు పైబడిన బకాయిలు | ఎం పద్మా రావ్, 3-2-240, సోమ సుందరం, సికింద్రాబాద్, మారెడెప్ప సుజాత, ఎస్ ఇంటి నెం. 2-2-3/బి/6, సుప్రియ ఓటిబి డిడి కాలనీ, సి-51 హైదరాబాద్-500007 |

తేది: 12.09.2025, ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## ఎస్బిఐ బ్యాంకులో జరిగిన
# చోరీ కేసులో విజయం సాధించిన పోలీసులు



**చెన్నూర్ సెప్టెంబర్ 11(నినాదం):** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని ఎస్బిఐ బ్రాంచ్‌టులో జరిగిన చోరీ కేసులో పోలీసులు విజయం సాధించారని చెప్పవచ్చు.ఇ కేసులో ఇప్పటి వరకు దర్యాప్తు అధికారి మొత్తం 44 మంది నిందితులను అరెస్టు చేసి 15.237 కిలోల బంగారం రికవరీ చేసినారు . మిగతా 5 కిలోల బంగారం కోసం పోలీసులు జుడీష్యల్ కస్టడీ నుండి ఉన్న ముద్దాయిలు 1. నరిగె రవీం ధర్, 4. కొంగొండి బీరేష్ మరియు 5. కోదాటి రాజశేఖర్‌లను పోలీస్ కస్టడీకి తీసుకొని విచారిం చి ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ముత్తూట్ ఫిన్ కార్పు, మనపురం ఫైనాన్స్ కంపెనీల నుండి 5.250 రికవరీ చేసినాము.

### ఎదురుదాడి రాజకీయాల్లో

# ఆరితేరిన ఘనులు !

రెండు తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటుకెసిఆర్ కుటుంబం దోచుకుంది. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి వచ్చింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్ కొందరు బాగు పడ్డారు.కానీ రెండు రెండు రాష్ట్రాలు దివాళా తీసాయి. వీరు గతంలో ఎలా పాలించారో ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యింది. అప్పులు చేసి, రాజభోగం అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీయించారు. భూములను ఆక్రమించి, వరదలకు కారణమయ్యారు. బలవంతంగా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలను దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసే వారు లేరు. మళ్లీ అధికారం తమదే అని ఎదురుచూస్తు న్నారు. ఓ మూడేళ్లు ఓపిక పడితే మళ్లీ మనదే సామ్రాజ్యం అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినితి బయటపడకుండా ఇప్పుడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటేమిటి..అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్ పాలనలు ఒకే తరహాలు నియంతల్లాగా సాగాయి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రాలేదు. ఇప్పటికీ ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రావడం లేదు. మరో మూడేళ్లు ఆగితే ..ప్రజలే మళ్లీ దిక్కులేక ఓట్లేస్తారన్న ధీమాలో ఉన్నారు. అందుకు ఇప్పుడున్న ప్రభుత్వాలపై బురదజల్లే పని ఉద్ధృతంగా సాగించాలన్న ధోరణిని కొనసాగిస్తున్నారు. అందుకే ఇప్పుడు బురద రాజకీయాల్లో అటు వైకాపా, ఇక్కడ బిఆర్‌ఎస్ ఆరితేరింది. బురదలో ప్రజలను ఆదుకోవాలన్న సోయి లేకుండా చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు కాక మరోటి కాదు. తమకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవరికీ లేదన్న భావనలో అటు జగన్, ఇటు కెసిఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యతని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా ఇప్పుడు మళ్లీ కెసిఆర్ రావాలని, జగన్ కావాలని గగ్గోలు పెడుతున్నారని బాకా పత్రికల్లో రాసుకుంటున్నారు. ఇలా వారికి వారే నమ్ముతున్న ఈ ఇద్దరు నేతలు ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతున్నట్టుగానూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు గానూ ప్రచారం చేసుకున్నారు. బాకా పత్రికలు ఆహా ఓహో అన్నట్లు రాస్తూ వచ్చాయి. అలాంటి రాష్ట్రాల్లో ఇప్పుడు అంతా అధ్వాన్నంగా అయినట్టుగా కనిపిస్తోందని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. వారి మీడియా ప్రచారం చేసే కథనాలను అనుచరగణం ప్రచారంలో ముందుకు తీసుకుని పోతోంది. సోషల్ మీడియాలో హద్దూపద్దూ లేకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయాలు ఇవే. తెలంగాణలో ఇద్దరు కెసిఆర్ కుటుంబ సభ్యులు రోజూ డజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని చెప్పరు. మూసీ ప్రక్షాళన తప్పంటారు. ఎరువులు కేంద్రం పంపకుండా ఉంటే అది ఇక్కడి ప్రభుత్వాల తప్పంటారు.

ఇలాంటి సుద్దపూసలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నారు. ఇక ఎపిలో కూడా సిఎం చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రజల్లో తిరుగుతున్నాడని జగన్ భావిస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ నమ్ముతున్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా అలాగే అంటున్నారు. కెసిఆర్ తరపున కెటిఆర్, హరీష్ రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించుకోవాల్సి వస్తోంది. అడపాదడపా ఆయన అనుంగు సహచరులు సజ్జల, అంబటి, పేర్ని నాని వంటి వారు గళమెత్తున్నారు. గత తమ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు కొనే తెలుసు. ఎన్ని జరిగాయో ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన వైకాపా, బిఆర్‌ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటున్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన ప్రచారం నిజమని మళ్లీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని మునిగిపోయి ఉంటే బాగుండన్న భావనలో ఉన్నారు. నిత్యం తాము చెప్పే అబద్దాలను కొందరైనా నమ్మకపోతారా అన్నది ఈ రెండు పార్టీల నేతల భావనగా ఉంది. అందుకే రెండు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా వీరి పాలన ఒకే తరహాలో అంటే నిరంకుశం గా సాగింది. తాము దివి నుంచి దిగివచ్చిన నేతలుగా ప్రచారం చేసుకున్న వల్లభులు ఇప్పుడు అదే కోమాలో ఉంటున్నారు. గతంలో అలా నమ్మడం వల్లనే ప్రజలు ఆ ఇద్దరు నేతలకు అధికారం కట్టబెట్టారు. అందుకే ఇప్పుడు కూడా అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మించవచ్చని చూస్తున్నారు. అందుకే అబద్దాలకు పదును పెడుతున్నారు. రోజూ అబద్దాల ప్రచారంలో పోటీ పడుతున్నారు. తెలంగాణలో అయితే గత పాపాలపై ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పడం లేదు. కాళేశ్వరంపై సమాధానం లేదు. ఈ కార్ రేసింగ్ పైనా నోరెత్తరు. లొట్టపీసు కేసంటారు. రేవంత్ పాలన అధ్వాన్నమని ప్రచారం చేస్తే కొందరైనా నమ్ముతారని, తమ పార్టీ వారు నమ్మి జారుకోకుండా ఉంటారని బిఆర్‌ఎస్ నేతల ఆరాటం. అందుకే ఈ బరితెగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, చెరువుల ఆక్రమణలు, బలవంతంగా భూములు లాక్కోవడం, అప్పులు చేయడం వంటి వాటిపై బిఆర్‌ఎస్ నేతలు మాట్లాడడం లేదు. పార్టీ ఫిరాయింపులపైనా సుద్దులు మాట్లాడుతున్నారు. తెలంగాణకు తామే పేటెంట్ అన్నట్లుగా వారిద్దరి వ్యవహార శైలి ఉంది. ప్రజలు మంచిచెడు తెలుసుకోవాలి. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను కూడా సమర్థించరాదు. వారు తప్పుచేస్తే నిలదీయాలి. చంద్రబాబు తప్పు చేసినా నిలదీయాలి. పాలకులను ఎప్పటికప్పుడు నిలదీయగలిగితనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది.

ఎడిటోరియల్

# వీడియో గేమ్స్ మంచివేకానీ ?

**(12 సెప్టెంబర్ "జాతీయ వీడియో గేమ్స్ దినం" సందర్భంగా)**

ఒక ఎలక్ట్రానిక్ దృశ్యశ్రవణ ఉపకరణ ఇన్‌పుట్ కంట్రోలర్‌ల ద్వారా వినియో గదారులు ఆడుకునే ఆసక్తికర అత్యాధునిక క్రీడను "వీడియో గేమ్" లేదా "వీడియో గేమింగ్" అని పులుస్తున్నాం. ఒక టివీ సెట్, కంప్యూటర్ మానిటర్, హ్యాండ్‌హెల్డ్ పరికర డిస్ప్లే, టచ్ స్క్రీన్ ఉపకరణాలు లాంటి వేదికలే క్రీడా మైదానాలుగా డిజిటల్ మానవుడు ఆడుతున్న ఆధునిక ఆటను వీడియో గేమ్‌గా నేటి యువత అబ్బురపడుతూ ఆడుతున్నది. వినోదం, విరామం, కొత్త విషయాలు నేర్చుకోవడం, నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడం, సామాజిక అనుభవం, పోటీల కోసం యాక్షన్, అడ్వెంచర్, రోల్-ప్లేయింగ్ గేమ్‌ల వంటి వీడియో గేమ్స్ ఆడడం జరుగుతున్నది. వీడియో గేమ్ ఆడే వ్యక్తిని 'గేమర్' అని అంటాం. 1940ల్లో వీడియో గేమ్ ఆవిష్కరణలకు పునాదులు పడుతూ 1970ల్లో వాణిజ్యపరంగా అందుబాటులో రావడం, 1980లో వీడియో గేమ్స్ సామాన్యులకు సహితం అందుబాటులోకి రావడంతో నేటి పౌర సమాజంతో విడదీయరాని సంబంధాలను సుస్థిరం చేసుకున్నది ఈ మోడ్రన్ డిజిటల్ క్రీడ. చిన్నారుల నుంచి సీనియర్ సిటిజన్ల వరకు అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్న అసంఖ్యాక వీడియో గేమింగ్ ప్రక్రియలు మారుమూల ప్రాంతాలకు సహితం విస్తరించడం జరిగింది. మైన్‌క్రాఫ్ట్, సూపర్ మారియో బ్రోస్, టెట్రిస్, ఫోర్ట్‌నైట్, ది లెజెండ్ ఆఫ్ జెల్డా లాంటి పలు ప్రఖ్యాత వీడియో గేమ్స్ నేడు మార్కెట్‌ను ముంచేస్తున్నాయి.

**జాతీయ వీడియో గేమ్స్ దినం-2025:**

వీడియో గేమ్స్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, వీటి ప్రభావాలను వివరించడం, ఆవిష్కర్తలను గుర్తు చేసుకోవడం, వినోదంతో పాటు విశ్రాంతి/విరామాలకు దోహదపడడం, ఇతరులతో ఆన్‌లైన్‌లో కనెక్ట్ కావడం, టీమ్‌వర్క్‌ను పెంపొందించడం, అభిప్రాయాలను వ్యక్తం చేయడం లాంటి అంశాలను సవివ రంగా చర్చించడానికి ప్రతి ఏట 12 సెప్టెంబర్ రోజున ప్రపంచ దేశాలు "జాతీయ వీడియో గేమ్స్ దినం" పాటించుట జరుగుతున్నది. మన ముని వేళ్లతో అద్భుత ఆనందాల మైదానంలో విహరింపజేస్తున్న వీడియో గేమింగ్ రోజురోజుకు కటింగ్-ఎడ్జ్ టెక్నాలజీతో కొత్తపుంతలు తొక్కుతున్నది. వీడియో గేమింగ్ డిజిటల్ క్రీడలతో పలు ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొన్ని సందర్భాల్లో నష్టాలను కూడా నమోదు చేస్తున్నాయి.

**వీడియో గేమింగ్ టెక్నాలజీ వరమా, శాపమా !**

వీడియో గేమింగ్ వల్ల పలు వరాల లాంటి ప్రయోజనాలు కలుగుతున్నప్పటికీ హద్దులు మీరి మునిగితే పలు అనర్థాలు లేదా శాపాలను కూడా మూటకట్టుకోవలసి ఉంటుంది. వీడియో గేమ్స్ వల్ల వేగంగా స్పందించడం, కమ్యూనికేషన్-ఇంటర్‌పర్సనల్ స్కిల్స్ పెరగడం, చిన్న చిన్న విషయాలకు సహితం స్పందించడం, నాయకత్వ లక్షణాలు/జ్ఞాపకశక్తి పెరగడం, శ్రేయస్సుకు దోహదపడడం, సామాజిక బంధాలు బలపడడం, కొత్త భాషలు నేర్చుకోవడం, క్రిటికల్ థింకింగ్/ప్రాబ్లమ్ సాల్వింగ్ నైపుణ్యాలు పెరగడం, ఏకాగ్రత పెరగడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి. రోజుకు గంటల కొద్ది వీడియో గేమ్స్ ఆడిన వారిలో శారీరక హాని, సామాజిక ఒంటరితనం, శారీరక అనారోగ్యం, మానసిక సమస్యలు, ప్రవర్తనలో మార్పులు, ఆందోళన-అనవసర ఆవేశం పెరగడం, కంటి జబ్బులు, హద్దుమీరితే దురవాటుగా మారి పిల్లలు-యువత ఉజ్వల భవిష్యత్తుకు అడ్డుపడుతుంది.


డిజిటల్-ఏఐ టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న వేళ వీడియో గేమ్స్‌ను పరిమిత సమయం ఆడితే ఆనందంతో పాటు మానసిక ఉపశమనం కలుగుతాయి. రోజుకు 30 నిమిషాల కన్న ఎక్కువ సమయం ఆడడం మంచిది కాదు. పిల్లలు, యువత వీడియో గేమింగ్ టెక్నాలజీకి వ్యసనపరులు కాకుండా తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలి, ఏ గేమ్ ఆడుతున్నారు, ఎంత సేపు ఆడుతున్నారు అనే విషయాలను నిత్యం తెలుసుకుంటూ ఉండాలి. ఆధునిక టెక్నాలజీని మన ఆరోగ్యకర జీవనశైలిని బలపరిచే విధంగా వాడుతూ ఉండాలి. ప్రతి రోజు మైదాన క్రీడలకు లేదా వ్యాయామ క్రీడలకు, పాఠశాల హోమ్‌వర్క్ చేయడానికి ప్రాధాన్యం ఇవ్వడం కూడా మరిచి పోరాదు. ఏదైనా అతిగా వాడితే అనర్థమే అని తెలుసుకొని అన్ని రకాల ప్రక్రియలకు పరిమితసమయాలను కేటాయించుకుంటూ డిజిటల్-ఏఐ నరుడిగా ముందుకు సాగాలి. టెక్నాలజీని మానసిక-శారీరక ఆరోగ్యానికి అవసరం మేరకు వాడుకుంటూ స్మార్ట్ నరుడిగా రుజువు చేసుకోవాలి.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700038**

# లక్షలాది మందికి దృష్టిని ప్రసాదించిన శివారెడ్డి

రెండు లక్షల యాభై వేలకు పైగా కంటి శుక్లాల ఆపరేషనులు చేసి అత్యధిక కంటి శుక్లాల ఆపరేషనులు చేసిన డాక్టరుగా గిన్నీస్ ప్రపంచ రికార్డులకు ఎక్కిన అసమాన కంటి శస్త్ర చికిత్స నిపుణుడు శివారెడ్డి. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహా దారుగా, భారత రాష్ట్రపతి లి గౌరవ నేత్ర చికిత్సకులుగా పని చేసిన డాక్టర్ పెరుగు శివారెడ్డి (సెప్టెంబర్ 12, 1920 - సెప్టెంబర్ 6, 2005) ఆంధ్రప్రదేశ్ లోని ఒక ప్రఖ్యాత నేత్రవైద్య నిపుణుడు. పెరుగు శివారెడ్డి కర్నూలు జిల్లా దిన్నెదేవర పాడు గ్రామంలో 1920, సెప్టెంబరు 12 న జన్మించారు. ఈయన తండ్రి పి.హెచ్.రెడ్డి. (పెరుగు హుస్సేన్ రెడ్డి - దర్గా దగ్గర జన్మించటంతో ఈ పేరు పెట్టడం జరిగినది). ఆయన 1946లో మద్రాసు విశ్వ విద్యాలయం నుండి ఎం.బి.బి.యస్. (డాక్టరు) పట్టా పొంది 1952లో నేత్ర వైద్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.యస్. పట్టాను స్వీకరించారు.

ప్రారంభ ఉద్యోగం మద్రాసు మెడికల్ సర్వీసెస్ లో అసిస్టెంట్ సర్జన్ (1949-53) ఆంధ్ర మెడికల్ కాలేజి, కె.జి (కింగ్ జార్జి) హాస్పిటల్, విశాఖ పట్టణంలో ఆఫ్తాల్మోలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, అసిస్టెంట్ సర్జన్ గా (1953-56) పనిచేశారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ, హైదరాబాద్ (1958 - 61) సరోజినీ ఐ హాస్పటల్ ఆహ్వానం మీద అక్కడ సూపరిండెంట్ గా, అఫ్తాల్మాలజీ ప్రొఫెసర్ గా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. 1961-75 కాలంలో రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులో చేరారు. అప్తాల్మాలజీ డైరక్టరుగా (1978-81) పోస్టు గ్రాడ్యుయేషన్ స్టడీస్ కు ప్రొఫెసరుగా (1975-78) వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహా దారుగా, దేశ ప్రథమ పౌరుడి (రాష్ట్రపతి) కి గౌరవ నేత్ర చికిత్సకులుగా నియమితు లయ్యారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ అఫ్తాల్మాలజీ విభాగానికి ఎమెరిటస్ ప్రొఫెసర్ గా, చైనా లోని సన్-యట్ సెన్ యూనివర్శిటీ ఆఫ్ మెడిసన్ సంస్థకు విజిటింగ్ ప్రొఫెసర్ గా రాణించారు. గుండె పోటుతో మరణించే వరకు ఆయన హైదరాబాదులోని సరోజినీదేవి కంటి ఆసుపత్రికి డైరెక్టరుగా ఉన్నారు. అనేక దేశాలు పర్యటించారు.



అమెరికా అకాడమీ ఆఫ్ ఆప్తల్మోలజీ వారు కొంతకాలం తమతో ఉండేందుకు ఆహ్వానించి, అపూర్వ గౌరవ మర్యాదలు అందించారు. అనేక దేశాల్లోని సన్నిహిత మిత్రులు తమ దేశాలు వచ్చి, స్థిరపడాలని కోరి ఒత్తిడి చేసినా ఈయన యిష్టపడలేదు.

డాక్టర్ శివారెడ్డి ఆంధ్రప్రదేశ్ స్టేట్ అఫ్తాల్మోలాజికల్ అసోషియేషన్ అధ్యక్షులుగాబీ ఆల్ ఇండియా అఫ్తాల్మోజాలికల్ సొసైటీ అధ్యక్షులుగాబీ ఆసియా ఫసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆఫ్తాలజీ ఉపాధ్యక్షులుగాబీ స్థాపక సభ్యులుగాబీ అమెరికన్ అకాడమీ ఆఫ్ అఫ్తాల్మాలజీ గౌరవ సభ్యులుగాబీ ఇండియన్ నేషనల్ ప్రోగ్రాం ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ బ్లయిండ్‌నెస్ గౌరవ సభ్యులుగాబీ ఇంటర్నేషనల్ ఏజన్సీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ మొదలగు పదవులను నిర్వహించారు.

మద్రాసు యూనివర్శిటీలో గ్రాడ్యుయేషన్ (1946), ఆంధ్ర యూనివర్శిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (1952) పూర్తయిన తర్వాత కూడా మూడు దశాబ్దాల పాటు నేత్ర వైద్య చికిత్సను బోధించారు. 500 మందికి పైగా పోస్ట్ గ్రాడ్యుయేట్లకు శిక్షన అందించారు. దేశ, విదేశాలలో ఈయన శిష్యులు అఫ్తాల్మోజిక్ సర్జన్ లుగా అనేకమంది కీర్తి ప్రతిష్ఠలు పొందుతున్నారు. అనేక గ్రామాలలో కాటరాక్ట్ సమస్యలతో బాధపడే వారున్నారని, ఊరూరా క్యాంపులు నిర్వహించి ప్రజలను ఎడ్యుకేట్ చేశారు. ఆపరేషన్లు నిర్వహించారు. మన దేశంలో ఈ తరహాగా కంటి క్యాంపులు, నిర్వహించడం తొలిసారి. 500 క్యాంపులు, దాదాపు మూడు లక్షల కాటరేక్ట్ ఆపరేషన్లు చేశారు. సొంత డబ్బు చాలా ఖర్చు చేశారు. మొబైల్ సర్వీస్ కూడా ఆర్గనైజ్ చేశారు. రిటైర్ అయిన తర్వాత కూడా రెండు శతాబ్దాల పాటు క్యాంపులు నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలోకూడా క్యాంపులు నిర్వహించి, తద్వారా చికిత్సతో పాటు మందులు కూడా యిచ్చేవారు. ఫుడ్ కూడా పెట్టేవారు. అద్దాలు కూడా యిచ్చేవారు.

స్వంత డబ్బు కూడా వ్యయ పరిచేవారు. దేశంలో అత్యున్నత హోదాలలో ఉన్న చాలామందికి చికిత్స చేసి, "విజన్" కల్పించారు.రెండు లక్షల యాభై వేలకు పైగా కంటి శుక్లాల ఆపరేషనులు చేసి అత్యధిక కంటి శుక్లాల ఆపరేషనులు చేసిన డాక్టరుగా గిన్నీస్ ప్రపంచ రికార్డుల కెక్కారు. భారత ప్రభుత్వం నుండి 1971లో పద్మశ్రీ, 1977లో పద్మభూషణ్ పురస్కారాలను పొందారు. ఈయన విశాఖపట్నం, వరంగల్, కర్నూలులలో ప్రాంతీయ నేత్ర వైద్యశాలల యేర్పాటుకు చాల కృషి చేశారు. 1990లో కర్నూలులో స్థాపించబడిన ప్రభుత్వ నేత్ర వైద్యశాల ఆయన పేరున స్థాపింప బడింది. ప్రఖ్యాత తెలుగు హీరో మెగాస్టార్ చిరంజీవి తన పేరున స్థాపించిన చిరంజీవి నేత్ర వైద్యశాల కొరకు శివారెడ్డి గారి సలహాలను కోరి, ఆయన సూచనలను పాటించారు. డాక్టర్ శివారెడ్డికి అనేక ప్రతిష్ఠాత్మక గౌరవాలు, అవార్డులు అందాయి. 1970 లో పద్మశ్రీబీ 1977 లో పద్మభూషణ్‌బీ వెంకటేశ్వర యూనివర్శిటీ వారిచే డి.ఎస్.సి. (1980) బీ 1981 లో అమెరికన్ అకాడమీ ఆఫ్ అఫ్తాల్మోలజీ వారి గెస్ట్ ఆఫ్ హానర్‌బీ 1981 లో డాక్టర్ బి.సి.రాయ్ నేషనల్ అవార్డుబీ లక్ష కాటరేక్ట్ ఆపరేషన్లు పూర్తిచేసిన సందర్భంగా దేశ ప్రధానిచే మేమెంటో బహూకరణబీ 1985 లో ఆసియా-పసిఫిక్ అకాడమీ ఆఫ్ అఫ్తాల్మోలజీ వారి జీన్ రిజాల్ మెడల్ (ఆసియా - పసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆఫ్తాల్ మొకజీ వారిచే) ఆడెన్ వాలా ఓరేషన్ గోల్డ్ మెడల్ మొదలగునవి. ఈయన 2005 ఆగస్టులో పార్కిన్‌సన్స్ వ్యాధికి గురై, సెప్టెంబరు 6న గుండెపోటుతో మరణించారు. 85 ఏళ్లు జీవించి, స్ఫూర్తిదాతగా నిలిచిన డాక్టర్ శివారెడ్డి తెలుగు వారికి గర్వకారకులు, చిరస్మరణీయులు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# కన్నడరాని ఆటోవాలాలకు కష్టాలు

## వారు ఇక్కడి నుంచి వెళ్లి పోవాలని ప్రకటనలు



ఇటీవల తెలంగాణలో మార్వాడీ గో బ్యాక్ అన్న నినాదాలు వినిపించాయి. బంద్‌లు జరిగాయి. తమ కిరాణా వ్యాపారాలకు వారు అడ్డు వస్తు న్నారన్నకారణంగా స్థానిక వ్యాపారులు వ్యతిరే కతను చాటారు. అయితే పరిస్థితి సద్దుమ ణిగింది. కర్ణాటక ప్రజలకు తమ భాషతో పాటుతమ సంస్కృతిపై ఉన్న ఎనలేని అభిమా నం గురించి మనకు తెలిసిందే. దీనికి తోడు చాలా కాలం నుంచి స్థానిక ప్రజలకు ఉపాధి అనే మరో అంశం కూడా వారి మదిలో అలాగే నాటుకుపో యింది. పెద్ద ఉద్యోగం అయినా లేక చిన్న రోజువారీ పని అయినా తమ నేలపై తమ వారికే దక్కాలనే ఆలోచన చాలా మంది కన్నడిగుల్లో ఉంది. ఈ క్రమంలోనే తాజాగా బెంగళూరులో కొత్త నినాదం ఊపిరి పోసు కుంది. కన్నడ మాట్లాడని ఆటోవాలాలు అంటే వేరే ప్రాంతం నుంచి వచ్చి ఉపాధి పొందు తున్న వారిని టార్గెట్ చేస్తూ ఆటోల వెనుక స్టిక్కర్లు వెలియటంపై దుమారం కొనసాగు తోంది. అనధికారికంగా ఆటోలు నడుపుతున్న హిందీవాలాస్ గోబ్యాక్ అంటూ అందులో ఉంది. పర్మిట్లు, పోలీస్ వెరిఫికేషన్, డిస్ ప్లే, బ్యాడ్జి, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు కూడా ఆటోలు నడుపుతున్నారంటూ అందులో ఉంది. బెంగళూరులోని కేఆర్ పురమ్, మహదేవ్‌పురా ప్రాంతాల్లో దాదాపు ఇలాంటి ఆటోల సంఖ్య 10 వేలకు పైనే ఉన్నాయని స్టిక్కర్లో ఉంది. సోషల్ మీడియాలో ఇది తెగ వైరల్ అవుతుం డటంతో చాలా మంది తమ అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు. ఇలాంటి స్టిక్కర్లు చూడ టం బాధగా ఉందని, మరీ ఇంత విద్వేషం పరికిరాదంటూ నమ్మబెంగళూరు అనే అకౌం ట్లో పోస్టుపై క్యాప్షన్ పెట్టబడింది. కొందరు యూజర్లు ఉపాధి కోసం వచ్చిన వ్యక్తులు స్థానిక బాషతో పాటు కల్చర్ నేర్చుకుంటే సరిపోతుందని దీనికోసం ఇలా పోస్టర్లు వేసి మరీ రచ్చ చేయటం సరికాదని అంటున్నారు. మరో వ్యక్తి మాట్లాడుతూ అందరూ సొంత కార్లలో ప్రయా ణం వల్ల ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయని, బెంగళూరులో ప్రజలు విచక్ష కోల్పోయి ప్రవర్తిస్తు న్నారన్నారు. జంతువులు కూడా మనుషుల కంటే మంచిగా కలిసి జీవిస్తున్నా యని రాసుకొచ్చారు. మరొకరు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలతో బెంగళూరు ప్రస్తుతం వివాదాలకు అడ్డాగా మారిందటూ పోస్ట్ చేశా రు. మరొకరు బెంగళూరు ప్రత్యేక దేశంగా కొందరు ఫీలవుతున్నారని.. ఇతర ప్రాంతాల ప్రజలపై ఇలా విషం కక్కటం సరికాదంటూ పోస్ట్ పెట్టారు. బెంగళూరులో ఆటో డ్రైవర్లు మీటర్లు లేకుండా నడపటం అక్రమం కాదా అంటూ మరొకరు ప్రశ్నించారు. మొత్తంగా ప్రాంతీయవాదం వివిధ రకాల్లో పొచివుంది. దీనిని గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది.

# జ్ఞాన సముపార్జన ముఖ్యం ! (ఆధ్యాత్మికం )



**తిరుమల,సెప్టెంబర్11(నినాదం):** మన జ్ఞానం అందరికీ ఉపయో గపడాలి. ఎందుకంటే మనం సాధించా లనుకొన్న కార్యంలో సన్నిహి తులు మనకు సహాయం చేస్తారు. అప్పుడు మన సాధన సులువవుతుంది. జ్ఞానాన్ని సముపా ర్జించాలి. అదే మనకు మార్గదర్శనం చేస్తుంది. అది మనవరకే కాకుండా నలుగురితో పంచుకోవాలి.

నువ్వు ఈకార్యం సాధించగలవు అంటూ హితులు, మిత్రులు, సహ చరులు ధైర్యం చెబితేనే హనుమ సముద్రం దాటిలంకకు చేరి కార్యం సాధిం చుకొని వచ్చి 'చూశాను సీతను'అనగలిగాడు. మనం ఏదైనా గొప్పకార్యాన్ని తలపెట్టి పూర్తి చేయా లనుకొంటే మనకో మంచి స్నేహితుడు ఉండాలి. అతడు విమర్శకుడు, మార్గదర్శకుడైతే ఎన్నో మంచి మాటలను ఉపదేశిస్తాడు. అప్పుడు మనం అనుకొన్న సాధన సఫలమై తీరుతుంది. మనందరిలో ప్రత్యేకత ఉంది.

కానీ, దాన్ని కనిపెట్టే తీరిక ఓపిక ఉంటే ఏది సాధిం చడంలోనైనా మనలో ప్రాజ్ఞత వికసిస్తుంది. సూర్యవం శానికి చెందిన భగీం థుడు సగరుడి వారసులకు ఉత్తమ గతులను కలగజేసేందుకు దివిజ గంగను భువికి తెచ్చే మహా ప్రయత్నం చేశాడు. ఈ సాధననే భగీరథ సాధన అన్నారు. ప్రతిమనిషీ అద్భుతంగా జీవించా లని ఆదిశంకరా చార్యులు తరచూ అనేవారట. అలా బతికితే ప్రతి రోజూ సాధనకు మనసు ఉరకలు వేస్తుంది. రాబోయే రోజులన్నీ ఆశాజ్యోతులవుతాయి. ఆదిశంక రులు దేశాన్ని మొత్తం కాలినడకన పర్యటించి తాను తలపెట్టినట్లు నాలుగు పీఠాలను

నెలకొల్పగలిగారు. పాశ్చాత్య పురాణాల్లోని నాయకులు కండ బలం కలవారు. మన భార తీయ ఇతిహాసాల్లో ధీరులు నైతికంగా ధార్మికంగా బలవంతులు. కండ బలం కంటే గుండెబలం మనో బలం శక్తిమంతమైనవి. ఇలాంటి సాధకులే రామాయణ మహాభారత వీర గాథలకు కారకులు.


## అవినీతి, కుళ్ళు, కంపు కొడుతున్న రాజకీయాలు




రాజకీయం అంటే ఒక పవిత్ర వ్యాసాగం.కానీ నేడు రాజకీయం అంటే చీ అనే కాడికి వచ్చింది.నేడు రాజకీ యం ప్రక్షాళన చేయాలంటే ఉన్నత విద్యావంతులైన యువత కే సాధ్యం!ముఖ్యంగా నేటి రాజకీయాలలో నీతి, నైతిక విలువలు అనేవి పూర్తిగా అడగంటిపోయా యి..ఎందుకంటే ముఖ్యంగా ఈ సమాజం లో విద్యావం తులైన యువతకు భ్రష్టు పట్టిన నేటి రాజకీయాలలో ఉన్నత స్థానం అంటూ లేకుండా పోయింది. ఒక వేళ చదువుకున్న యువతకు నేటి రాజకీయాలలో అవకాశం వస్తున్న అది బహు స్వల్పమే అంటే నూటికి కేవలం 30 %శాతం మాత్రమే. అదేమీ దురదృష్టమో గాని ఎక్కు వగా నేటి దేశ, రాష్ట్ర రాజకీయాలను అవినీతి మకిలి అంటిన వారు,దౌర్జన్యకారులు,ప్రజల ఆస్తులను కొల్ల గొట్టే దుర్మార్గపు వ్యవహారశైలి వున్న వారే శాసిస్తుండటం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి అత్యంత బాధాక రమైన,ఆందోళన కలిగించే విషయం. కాబట్టి ఈ అనారోగ్య, అనాగరిక పరిస్థితుల్లో మార్పు రావాలంటే మరింతమంది ఉన్నత విద్యావంతులైన యువత రాజకీ యాలలోకి రావాలి, ప్రజలకు స్ఫూర్తిదాయకమైన, ఆదర్శవంతమైన, నీతి,నిజాయితీతో కూడిన పాలన అందించాలి.అడుగడుగున ఉడుకు రక్తంతో కదంతొక్కే యువత అనుకోవాలేగాని కొండల్ని సైతం పిండి చేయ గలరు,నేటిరాజకీయాలలోవిప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చే సత్తా వారి సొంతం.ఇందులో ఎలాంటి సందేహా నికి తావు లేదు.ఏదిఏమైనా నేటి ఉన్నత విద్యా వంతు లైన యువత అత్యంత వివేకంతో ఆలోచించి తమ మేధ స్సునంతా ఉపయోగించి, రంగరించి మరీ నేటి రాజకీ యాలకు అనుసంధానం చేయగలిగితే,పనిలో పనిగా ప్రజల మెప్పు, మద్దతు పొందగలిగితే రాబోయే కాలం అంతా మెజారిటీ విద్యావంతులైన యువత మా త్రమే రాజకీయాలను శాసించే రోజు అతి దగ్గరలోనే వుంది. ఏమైన విద్యావంతులైన యువతకు రాజకీయా లలో ముందున్నది అంతా మంచి కాలమే, అయితే అందుకు అత్యంత ఆశావాద దృక్పథం,అంతులేని దృఢ చిత్తం తో ముందడుగు వేయగలిగితే రాబోయే కాలంలో ఒక ఆరోగ్యవంతమైన రాజకీయాలకు వారు బీజం వేసినవారవుతారు.యువత రాజకీయాల్లోకి రావాలి.ఈ సమాజాన్ని ప్రక్షాళన చేయాలి.

**కామిడి సతీష్ రెడ్డి,**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా.**
**9848445134.**

# మొఘల్ సామ్రాజ్యంలో బీజాపూర్ రాజ్యం కలిసిన రోజు



**చరిత్ర పుటలను తిరగ వేస్తే సెప్టెంబర్, 12వ తేదీన అదిల్ షాహీ వంశం పతనమైన ఘటన కన్పిస్తుంది. ఔరంగ జేబుతో 1686వ సంవత్సరంలో జరిగిన యుద్ధంలో బీజాపూర్ రాజ్యం ఓడిపోయింది. దానితో మొఘల్ సామ్రాజ్యంలో కలిసిపోయింది. ఆదిల్షా షాహి వంశము పతనమైంది. అదిల్‌షాహీ వంశము 1490 నుండి 1686 వరకు బీజాపూర్ కేంద్రంగా దక్షిణ భారతదేశంలోని పశ్చిమ ప్రాంతాన్ని ఏలిన షియా ముస్లిం సుల్తానుల వంశము. బీజాపూర్ 1347 నుండి 1518 వరకు బహమనీ సుల్తానుల రాజధానిగా ఉంది. 15వ శతాబ్దం చివరలో ఈ సామ్రాజ్యం క్షీణించింది. తుదకు 1518లో అంతరించి పోయింది. బహమనీ సుల్తానుల సామంతులుగా ఉన్న ఆదిల్ షాహీలు బహమనీ సామ్రాజ్య పతనం తరువాత స్వతంత్ర రాజులైనారు. ఆదిల్‌షాహీ వంశపు స్థాపకుడు యూసుఫ్ ఆదిల్‌షా. బీజాపూరు సుల్తాన్ 1686, సెప్టెంబరు 12న ఔరంగజేబుతో యుద్ధంలో ఓడిపోయి, మొఘల్ సామ్రాజ్యంలో కలిసిపోయింది.**


1620లో రెండవ ఇబ్రహీం ఆదిల్‌షా పాలనలో బీజాపూర్ స్వతంత్ర రాజ్యంగా కాక ముందు ఈ వంశ వ్యవస్థాపకుడు యూసఫ్ ఆదిల్ షా (1490-1510), బీజాపూర్ రాజ్య విభాగానికి గవర్నర్ గా నియమింప బడ్డాడు. యూసఫ్ ను, ఆయన కొడుకు ఇస్మాయిల్ ను ఆదిల్ ఖాన్ బిరుదుతో వ్యవహరించే వారు.

ఖాన్ అంటే పర్షియన్, మంగోలియన్ భాషల్లో నాయకుడు అని అర్థం. షా బిరుదు కన్నా తక్కువ స్థాయి కలిగినదే అయినా ఖాన్ అనేది రాచ మర్యాదే కలిగిన బిరుదు. యూసఫ్ మనవడు ఇబ్రహీం ఆదిల్ షా 1 (1534-1558), తో "ఆదిల్ షా" బిరుదు సామాన్య వాడుకలోకి వచ్చింది.

బీజాపూర్ సుల్తానుల సరిహద్దులు కాలానుగు ణంగా మారుతూ వచ్చాయి. ఈ రాజ్య ఉత్తరపు టెల్లలు ఎప్పుడూ స్థిరంగానే ఉన్నాయి. ప్రస్తుత దక్షిణ మహారాష్ట్ర నుంచి ఉత్తర కర్ణాటక వరకూ ఈ రాజ్యం విస్తరించి ఉండేది. రాయచూరు అంతర్వేది ప్రాంతాన్ని గెలవడంతో దక్షిణం వైపు వారి విస్తరణ ప్రారంభమైంది. 1565లో తళ్ళికోట యుద్ధంలో గెలుపుతో విజయనగర సామ్రాజ్యాన్ని గెలుచుకుని ఇంకా దక్షిణానికి జరిగారు. మొహమద్ ఆదిల్ షా (1627%-%1657), తరువాతి దండయాత్రలతో బీజాపూర్ అధికారపు సరిహద్దు మరింత దక్షిణాన ఉన్న బెంగళూరు వరకూ వచ్చాయి. పశ్చిమాన పోర్చుగీస్ పరిపాలనలో ఉన్న గోవా, తూర్పున కుతుబ్ షాహీ వంశం పాలిస్తున్న గోల్కొండ రాజ్యం వరకూ బీజాపూర్ రాజ్యం విస్తరించి ఉండేది.

బహమనీ ప్రావిన్సు రాజధాని అయిన బీజాపూర్ నే వీరు కూడా చివరి వరకూ రాజధానిగా కొనసాగించారు. ఇబ్రహీం ఆదిల్ షా × (1534-1558), అలీ ఆదిల్ షా × (1558-1579) బీజాపూర్ నగరాన్ని పునర్నిర్మించారు. వీరిద్దరి పరిపాలనా కాలంలో నగరానికి ప్రహరీ, కాంగ్రిగేషన్ మసీదు, రాజభవనాలు, ప్రధాన నీటి సరఫరా మౌలిక సదుపాయాల నిర్మాణాలు చేపట్టారు. వారి వారసులు అయిన ఇబ్రహం ఆదిల్ షా ×× (1580-1627), ఆదిల్ షా (1627-1657), అలీ ఆదిల్ షా ×× (1657-1672)లు బీజాపూర్‌ను సుందరమైన రాజ భవ నాలు, మసీదులు, సమాధులు, ఇతర కట్టడాలతో మరింత అలంకరించారు. దక్కన్ సుల్తనేట్, ఇండో - ఇస్లామిక్ నిర్మాణశైలికి అత్యుత్తమ ఉదాహరణా లలో ఒకటిగా నిలిచింది బీజాపూర్ నగరం.

బహమనీ సామ్రాజ్యం పతనం కావడంతో బీజా పూర్‌లో అస్థిరత నెలకొంది. విజయ నగర సామ్రా జ్యం, ఇతర దక్కన్ సుల్తానేట్ లతో నిరంతర యు ద్ధాల కారణంగా రాజ్యంలో అభివృద్ధి క్షీణించింది. దక్కన్ సుల్తానేట్ మిత్ర రాజ్యాలన్నీ కూటమిగా కలసి 1565లో తళ్ళికోటలో విజయనగర రాజుల్ని ఓడించి, సామ్రాజ్యాన్ని గెలుచు కున్నారు. బీజాపూర్ ఎన్నో ప్రయత్నాల తరువాత ఆఖరుకి పొరుగు సుల్తా నేట్ అయిన బీదర్ ను 1619లో గెలుచు కున్నారు. పోర్చుగీస్ సామ్రాజ్యం గోవాలోని ఆదిల్ షాహీకు చెందిన రేవు పట్టణంపై తీవ్ర ఒత్తిడి కొనసాగించే వారు. ఈ రేవుపై పోర్చుగీస్ వారు పెత్తనం చెలాయించేవారు. ఆఖరుకు ఇబ్రహీం పరిపాలనా కాలంలో ఆ రేవు పట్టణాన్ని పోర్చుగీస్ వారు గెలుచు కున్నారు. ఛత్రపతి శివాజీ తిరుగుబాటుతో కొంత ఇబ్బంది ఎదుర్కున్నా, కొన్నాళ్ళు బీజాపూర్ రాజ్యం స్థిరంగానే కొనసాగింది. శివాజీ తండ్రి షాజీ బోన్స్లే ఆదిల్ షా పాలనలో మరాఠా ప్రాంతానికి ప్రధాన సేనాధిపతిగా పనిచేశాడు. తరువాతి కాలంలో శివాజీ మరాఠా ప్రాంతాన్ని గెలుచుకుని స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించాడు. బ్రిటిష్ సామ్రా జ్యానికి ముందు మరాఠా సామ్రాజ్యం భారతదేశం లోని అతిపెద్ద సామ్రాజ్యంగా నిలిచింది. 16వ శతాబ్దం చివరి భాగంలో బీజాపూర్ సామ్రాజ్యానికి మొఘల్ సామ్రాజ్యం దక్కన్ ప్రాంతంలో విస్తరణ ప్రారంభం వల్ల అతిపెద్ద ముప్పు మొదలైంది. శివాజీ తిరుగు బాటుతో బలహీనపడిన బీజాపూర్ సామ్రాజ్యంపై మొఘల్ రాజులు సులువుగా అదుపు సంపాదించ గలిగారు. ఆదిల్ షాహీ సామ్రాజ్యంపై వివిధ ఒప్పందాలు విధించడం ద్వారా మొఘలులు బీజాపూర్‌లో విదేశీ పరిపాలన చేయడం ప్రారంభిం చారు. కొన్ని దశల అనంతరం 1636లో బీజాపూర్ రాజ్యం అధికారికంగా మొఘలుల అధీనంలోకి పాక్షి కంగా వెళ్ళిపోయింది. 1686లో బీజాపూర్ రాజ్యా న్ని ఆక్రమించు కోవడానికి ముందు నుంచీ ఆదిల్ షాహీల ఖజానాను ఖాళీ చేస్తూ వచ్చారు మొఘ లులు.వాస్తవానికి 13వ శతాబ్దం ఆఖరి కాలంలో జిల్లాభూభాగం ఖిల్జీ సుల్తానేట్, ఢిల్లీ సుల్తానేట్ లోకి చేర్చబడింది. 1347లో జిల్లా భూభాగాన్ని గుల్బర్గాకు చెందిన బహ్మనీ సుల్తానులు ఆక్రమించు కున్నారు. ఈ సమయంలో విజయపూర్ బీజాపూర్ అని పిలువబడింది.








1518లో బహ్మనీ సుల్తానేట్ ఐదు రాజాస్థానాలుగా (దక్కన్ సుల్తానేట్‌గా ) విభజించ బడింది. వీటిలో ఒకటి ఆదిల్షాహీరాజ్యంగా (1490-1686) పాలిం చబడింది. స్వతంత్ర బీజపూర్ సామ్రాజ్య స్థాపన చేసిన యూసఫ్ ఆదిల్‌షా కాలంలో బీజపూర్ ఉన్నత స్థితికి చేరింది. 1686 నాటికి మొగల్ చక్రవర్తులు బీజాపూర్‌ను ఆక్రమించుకున్న తరువాత ఆదిల్షా పాలన ముగింపుకు చేరింది. 1724లో హైదరా బాదు నిజాం స్వాతంత్ర్యం ప్రకటించుకుని దక్కన్‌లో నిజాం సామ్రాజ్య స్థాపన చేసాడు. తరువాత నిజాం బీజాపూర్‌ను తనరాజ్యంలో విలీనం చేసుకున్నాడు. 1760లో మరాఠీల ద్వారా నిజాంను ఓటమితో తరువాత బీజపూరును నిజాం మరాఠీల వశంచేసా డు. 1818 నాటికి పేష్వా మూడవ బ్రిటిష్ - మరాఠీ యుద్ధంలో బ్రిటిష్ చేతిలో ఓడించ బడ్డాడు. తరువాత బీజపూర్ బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగం అయింది.

**- రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**



## మీ వయస్సును బట్టి.. ఎంత సేపు నిద్రపోవాలంటే!

అవును మన వయస్సును బట్టి మనకు ఎంత నిద్ర అవసరమో వైద్య నిపుణులు చెబుతున్నారు. నిపుణుల ప్రకారం.. మూడు నెలల లోపు నవజాత శిశువులు 14 నుండి 17 గంటలు నిద్రపోతావాలి. లేదంటే వారి ఆరోగ్యంపై నిద్ర ప్రభావితం పడుతుంది. అలాగే నాలుగు నుండి 11 నెలల వయస్సు గల పిల్లలు 12 నుండి 15 గంటలు పాటు నిద్రపోవాలి. దీన్ని తగ్గించడం మంచిది కాదు. ఒకటి నుండి రెండు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రతిరోజూ 11 నుండి 14 గంటలు నిద్ర అవసరం. మూడు నుండి ఐదు సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలు 10 నుండి 13 గంటలు నిద్రపోవాలి. ఈ వయస్సులో పిల్లలు చాలా నేర్చుకుంటారు.



అర్థం చేసుకుంటారు, కాబట్టి వీళ్లకు విశ్రాంతి తప్పనిసరి. ఆరు నుండి 12 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలు ప్రతిరోజూ తొమ్మిది నుండి 12 గంటలు నిద్రపోవాలి. వారు పాఠశాలకు వెళ్లే పిల్లలు కాబట్టి, వారికి అవసరమైన నిద్ర వచ్చేలా చూసుకోవడం చాలా ముఖ్యం. 13 నుంచి 18 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న పిల్లలు ఎనిమిది నుంచి పది గంటలు నిద్రపోవాలి. టీనేజర్లుగా వారి శరీరాలు, మనస్సులు గణనీయమైన మార్పులకు గురవుతున్న సమయం ఇది. కాబట్టి, ఈ దశలో వారికి మితమైన విశ్రాంతి అవసరం. 18 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారికి ఏడు నుంచి తొమ్మిది గంటల నిద్ర అవసరం.

వీరు సరిగ్గా నిద్రపోకపోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. 61 ఏళ్లు పైబడిన వారు రోజుకు ఏడు నుండి ఎనిమిది గంటలు నిద్రపోవాలి. వృద్ధులు తక్కువ నిద్రపోయే అవకాశం ఉంది. అయితే, ఇతర ఆరోగ్య సమస్యలు, అనారోగ్యాలను దూరంగా ఉంచడానికి, మీరు తగినంత నిద్ర పొందుతున్నారని నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం.

# మీరు వెయిట్ లాస్ అవ్వాలనుకుంటున్నారా?..

### ఈ ఫుడ్స్ జోలికి అస్సలు వెళ్లకండి!



మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు సోడా, ప్యాక్ చేసిన జ్యూస్, ఎనర్జీ డ్రింక్స్ వంటి హై షుగర్ జ్యూసెస్‌ను అస్సలూ తీసుకోకండి. వాటికి బదులుగా సాధారణ నీరు, నిమ్మరసం, చియా విత్తనాలతో గోరువెచ్చని నీరు, ఆపిల్ సైడర్ వెనిగర్ నీరు, గ్రీన్ టీ, బ్లాక్ కాఫీ లేదా తక్కువ కేలరీలు కలిగిన సాఫ్ట్ డ్రింక్స్‌ను తీసుకోవచ్చు.



మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే, ఫ్రెంచ్ ఫ్రైస్, ఫ్రైడ్ చికెన్, డోనట్స్ వంటి వేయించిన ఆహారాలకు కూడా దూరంగా ఉండండి. బదులుగా, గ్రిల్డ్, ఎయిర్-ఫ్రైడ్, ఉడికించిన లేదా బేక్ చేసిన ఆహారాన్ని తినండి. దీనివల్ల మీరు తక్కువ కేలరీలు తీసుకుంటారు.




మీరు బరువు తగ్గాలనుకున్నప్పుడు వైట్ బ్రెడ్, వైట్ రైస్, పాస్తా, పేస్ట్రీలు వంటి శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లను తినకండి. వాటికి బదులుగా మీరు హోల్ గ్రెయిన్ బ్రెడ్, బ్రౌన్ రైస్, బాస్మతి రైస్, ఓట్స్, చిలగడదుంపలు వంటివి తినడం అలవాటు చేసుకోండి.



డైట్‌లో ఉండి కూడా చాలా మంది అల్పాహారంలో చిప్స్, కుకీలు, క్రాకర్స్ వంటి ప్రాసెస్ చేసిన ఆహారాలను తినడానికి ఇష్టపడతారు. కానీ బరువు తగ్గేటప్పుడు వీటిని తినడం అనేది సరికాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బదులుగా మీరు సలాడ్, డ్రై ఫ్రూట్స్, సీడ్స్ లేదా గ్రీక్ పెరుగుతో మీ బ్రేక్‌ఫాస్ట్ లేదా ఈవినింగ్ స్నాక్స్‌ను ఫుల్‌ఫిల్ చేయవచ్చు





బరువు తగ్గాలనుకునే వారు ముఖ్యంగా ఐస్ క్రీం, స్వీట్ డెజర్ట్‌లకు దూరంగా ఉండండి. వాటి స్థానంలో బెర్రీలు, అరటిపండుతో గ్రీకు పెరుగును తినండి. కావాలంటే మీరు లైట్‌గా డార్క్ చాక్లెట్ కూడా తినవచ్చు.



మీరు బరువు తగ్గడానికి కష్టపడి పనిచేస్తుంటే, ఈ సమయంలో మద్యం సేవించడం మానుకోండి. బదులుగా, మీరు చాలా తక్కువ పరిమాణంలో రెడ్ వైన్, నిమ్మకాయ-పుదీనా నీరు, సోడా నీరు లేదా తాజా రసాలను తీసుకోండి

## పెట్రోల్ డీజిల్ జీఎస్టీ పరిధిలోకి..?

### CBIC చైర్మన్ ఏమన్నారంటే..!

నినాదం మార్కెట్

సెప్టెంబర్ 22 నుండి దేశంలోని అనేక ముఖ్యమైన గృహోపకరణాలపై జీఎస్టీ రేట్లు తగ్గనున్నాయి. AC, ఫ్రిజ్, వాషింగ్ మెషిన్ నుండి సబ్బు, షాంపూ ధరలు తగ్గుతాయి, ఇది సామాన్యులకు భారీ ఉపశమనం అనే చెప్పాలి.
కానీ పెట్రోల్, డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి ఎందుకు తీసుకురాలేదనే ప్రశ్న చాలా మందిలో తలెత్తుతోంది? ఈ విషయంపై CBIC చైర్మన్ సంజయ్ అగర్వాల్ స్పందిస్తూ.. చాలా స్పష్టంగా సమాధానం ఇచ్చారు.

ప్రస్తుతం పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీపరిధిలోకి తీసుకురావడం సాధ్యం కాదని ఆయన అన్నారు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం వాటిపై ఎక్సైజ్



సుంకాన్ని విధిస్తోంది, విలువ ఆధారిత పన్ను (VAT) రాష్ట్రాలకు పెద్ద ఆదాయ వనరుగా ఉంది. పెట్రోల్, డీజిల్ పై విధించే పన్ను సామాన్యులను ప్రభావితం చేయడమే కాకుండా, చాలా రాష్ట్రాలకు ఇది వారి మొత్తం ఆదాయంలో 25-30 శాతం ఉంటుంది. అటువంటి పరిస్థితిలో ఈ ఇంధనాలను జీఎస్టీ పరిధిలోకి తీసుకువస్తే, రాష్ట్రాల ఆదాయం తగ్గుతుంది. అందుకే కేంద్ర ప్రభుత్వం దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ ప్రతిపాదనలో చేర్చడం లేదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొన్ని రోజుల క్రితం స్పష్టం చేశారు. 2017లో జీఎస్టీ అమలులోకి వచ్చిన వెంటనే పెట్రోల్, డీజిల్, మద్యం వంటి వస్తువులను జీఎస్టీ పరిధి నుండి దూరంగా ఉంచిన వెంటనే ఈ నిర్ణయం తీసుకున్నారు.

## ట్రంప్ సుంకాల ఎఫెక్ట్.. రూపాయి విలువ మరింతగా పతనం



**అమెరికా సుంకాల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ మరింతగా పతనమైంది. డాలర్‌తో పోలిస్తే మారకం విలువ రూ.88.44ల వద్ద ఆల్ టైమ్ కనిష్టాన్ని తాకింది. ట్రంప్ సుంకాల నేపథ్యంలో మదుపర్ల నమ్మకం సన్నగిల్లటంతో రూపాయి విలువ అంతకంతకూ తగ్గుతోంది. ఈ ఏడాది ఇప్పటివరకూ భారత డెట్, ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ మదపర్లు 11.7 బిలియన్ డాలర్ల మేర ఉపసంహరించుకున్నారు.**

అమెరికా సుంకాల నేపథ్యంలో భారత ఆర్థికాభివృద్ధి తగ్గే అవకాశం ఉందన్న అంచనాల నడుమ భారత ప్రభుత్వం ఇప్పటికే దేశీయంగా వినియోగం పెంచేందుకు పలు చర్యలు చేపట్టింది. జీఎస్టీ పన్నులను భారీగా తగ్గిస్తూ సంస్కరణలకు తెరతీసింది. సెప్టెంబర్ 22 నుంచి ఇవి అమల్లోకి రానున్నాయి. మరోవైపు, భారత్, అమెరికాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరనుందన్న వార్తలు కూడా వెలువడుతున్నాయి. ఈ విషయంలో చర్చల కోసం భారత బృందం త్వరలో అమెరికాలో పర్యటించనున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి ప్రస్తుత పరిస్థితుల్లో భారత ఎగుమతిదారులు అనిశ్చితిలో కూరుకుపోయారు. స్వల్పకాలిక ఎగుడుదిగుడులు తప్పవని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక రూపాయి బలహీనపడటాన్ని అడ్డుకునేందుకు ఆర్‌బీఐ ఇప్పటికే రంగంలోకి దిగింది. డాలర్‌ను విక్రయిస్తూ రూపాయి విలువ మరింతగా దిగజారకుండా అడ్డుకుంటోంది. రూపాయి మారకం విలువలో ఎగుడుదిగుడుల ప్రభావాన్ని వీలైనంతగా తగ్గించడమే ఆర్బీఐ చర్యల ముఖ్య ఉద్దేశమని విశ్లేషకులు, బ్యాంకర్లు కామెంట్ చేస్తున్నారు. రూపాయిపై ఒత్తిడి మరికొంత కాలం పాటు కొనసాగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇతర ఆసియా కరెన్సీలు మాత్రం వాణిజ్య అస్థిరతను కొంత మెరుగ్గానే తట్టుకుంటున్నాయని చెబుతున్నారు.

### పండుగ సీజన్
## కస్టమర్లకు అదిరిపోయే గిఫ్ట్..
### రాయల్ ఎన్‌ఫీల్డ్, హీరో బైక్‌లపై భారీగా తగ్గింపు

**పండుగ సీజన్‌కు ముందు ద్విచక్ర వాహనాలు కొనాలని ఆలోచిస్తున్న కస్టమర్లకు శుభవార్త. రాయల్ ఎన్‌ఫీల్డ్, హీరో మోటోకార్ప్ రెండూ తమ ప్రసిద్ధ మోడళ్ల ధరలను తగ్గించాయి. జీఎస్టీ కౌన్సిల్ ఇటీవల ప్రకటించిన కొత్త జీఎస్టీ 2.0 రేటు సంస్కరణల కారణంగా ఈ తగ్గింపు జరిగింది. ఇప్పుడు కస్టమర్లు మునుపటి కంటే సరసమైన ధరలకు బైక్‌లు, స్కూటర్‌లను పొందుతారు. రెండు కంపెనీలు ఈ ప్రయోజనాన్ని నేరుగా వినియోగదారులకు అందజేస్తున్నాయి. కొత్త ధరలు 22 సెప్టెంబర్ 2025 నుండి అమలులోకి వస్తాయి.**



సెప్టెంబర్ 22 తర్వాత ఏ కారు ఎంత తగ్గుతుందో తెలుసా..? పూర్తి వివరాలు

**రాయల్ ఎన్ఫీల్డ్ 350 సిసి శ్రేణి చౌకగా..**

రాయల్ ఎన్ఫీల్డ్ తన 350సీసీ బైక్ శ్రేణి ధరలను రూ.22,000 వరకు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. జీఎస్టీ రేట్ల తగ్గింపు పూర్తి ప్రయోజనాన్ని వినియోగదారులకు అందజేస్తామని కంపెనీ తెలిపింది. ఈ మోటార్ సైకిళ్ళు సెప్టెంబర్ 22 నుండి కొత్త ధరలతో మార్కెట్లో అందుబాటులో ఉంటాయి. దీని వలన రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్రసిద్ధ 350సీసీ శ్రేణి బైక్ ప్రియులకు మరింత తగ్గింపుతో అందుబాటులో ఉంటుంది.

**350 సిసి కంటే ఎక్కువ మోడళ్లలో కూడా మార్పులు:**

350 సిసి కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న మోడళ్ల ధరలు కూడా కొత్త జిఎస్‌టి రేట్ల ప్రకారం మారుతాయని కంపెనీ తెలిపింది. అంటే కొత్త జిఎస్‌టి అమలు రాయల్ ఎన్‌ఫీల్డ్ మొత్తం శ్రేణిని ప్రభావితం చేస్తుంది. అందుకే వినియోగదారులు వారు కొనుగోలు చేసే బైక్ వర్గంతో సంబంధం లేకుండా ధరలలో మార్పు ప్రయోజనాన్ని పొందుతారు.

**హీరో మోటోకార్ప్ కూడా ధరలను తగ్గించింది:**

దేశంలో అతిపెద్ద ద్విచక్ర వాహన సంస్థ హీరో మోటోకార్ప్ కూడా తన అనేక ప్రసిద్ధ మోడళ్ల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ధరలను రూ.15,743 వరకు తగ్గిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. కొత్త ధరలు సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వస్తాయి. ఢిల్లీతో సహా దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులు దీని వల్ల ప్రయోజనం పొందుతారు.

**స్ప్లెండర్ నుండి స్కూటర్ల వరకు మరింత చౌకగా..**

హీరో మోటోకార్ప్ ధర తగ్గించిన మోడళ్లలో స్ప్లెండర్ ప్లస్, గ్లామర్, ఎక్స్‌ట్రీమ్ శ్రేణి, స్కూటర్ విభాగంలో జూమ్, డెస్టినీ, ప్లెజర్ ప్లస్ ఉన్నాయి. ఈ ప్రసిద్ధ బైక్‌లు, స్కూటర్ల ధర తగ్గింపు వాటిని వినియోగదారులకు మరింత సరసమైనదిగా చేస్తుంది.

**పండుగ సీజన్ కు ముందే కస్టమర్లకు ప్రయోజనం:**


జీఎస్టీ 2.0 సంస్కరణలు వినియోగం పెంచుతాయని, భారతదేశ జీడీపీ పెరుగుతుందని హీరో మోటోకార్ప్ సీఈఓ విక్రమ్ కస్బేకర్ అన్నారు. దేశంలో సగానికి పైగా కుటుంబాలు ద్విచక్ర వాహనాలను కలిగి ఉన్నాయని అన్నారు. ధరల తగ్గింపు కారణంగా ఇది సామాన్య ప్రజలకు మరింత అందుబాటులోకి వస్తుంది. ఈ చర్య పండుగలకు ముందు అమ్మకాలను పెంచుతుంది.

**ద్విచక్ర వాహన రంగం ఊపందుకుంటుంది:**

జీఎస్టీ రేట్ల తగ్గింపు, కంపెనీలు ధరలు తగ్గించాలనే నిర్ణయం ద్విచక్ర వాహన రంగంలో డిమాండ్ పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. దీని ప్రత్యక్ష ప్రభావం గ్రామీణ, పట్టణ మార్కెట్లలో కనిపిస్తుంది. దీని కారణంగా రాబోయే నెలల్లో ద్విచక్ర వాహన అమ్మకాలలో మంచి పెరుగుదల ఉంటుందని భావిస్తున్నారు.

## వామ్మో.. ఈ లక్షణాలు కనిపిస్తే !

**ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. అలాంటి సమస్యల్లో ఫ్యాటీ లివర్ వ్యాధి ఒకటి.. ఫ్యాటీ లివర్ అంటే కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం.. ఈ రోజుల్లో అందరికీ ఇది ఒక సాధారణ సమస్యగా మారుతోంది.. అయితే.. కానీ ఇది క్రమంగా తీవ్రమైన సమస్యగా మారుతోందని అనేక అధ్యయనాలు పేర్కొంటున్నాయి. గతంలో ఈ వ్యాధి మద్యం సేవించేవారిలో ఎక్కువగా ఉండేది.. కానీ ఇప్పుడు మద్యం తాగకుండా కూడా ప్రజలు నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (చీూఖీూణ) బారిన పడుతున్నారు. దీనికి అతిపెద్ద కారణం పేలవమైన ఆహారపు అలవాట్లు, ఊబకాయం, నిశ్చల జీవనశైలి, ఒత్తిడి.. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా, ప్రతి నాల్గవ వ్యక్తి ఫ్యాటీ లివర్ సమస్యను ఎదుర్కొంటున్నారు..**



కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమైన వెంటనే.. కాలేయం కొన్ని సంకేతాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది.. కానీ మనం ఆ సంకేతాలను తరచూ విస్మరిస్తాము. పరిస్థితి తీవ్రంగా మారినప్పుడు, లక్షణాలు కూడా తీవ్రంగా మారతాయి. ఆ తర్వాత రోగి వైద్యుడి వద్దకు వెళతాడు. అయితే, ఫ్యాటీ లివర్ లక్షణాలను ప్రారంభంలోనే గుర్తిస్తే.. చాలా సార్లు వైద్యుడి వద్దకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. జీవనశైలి – ఆహారపు అలవాట్లలో కొన్ని మార్పులు చేయడం ద్వారా, మీరు ప్రారంభంలోనే కొవ్వు కాలేయ సమస్యను అధిగమించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.
సమస్య ఏమిటంటే.. ఫ్యాటీ లివర్ ప్రారంభ లక్షణాలు చాలా సాధారణం.. ప్రజలు వాటిని తరచూ విస్మరిస్తారు. కానీ శరీరం క్రమంగా కాలేయం ప్రమాదంలో ఉందని సంకేతమిస్తుంది. ఈ సంకేతాలను సకాలంలో గుర్తించినట్లయితే.. వ్యాధి ముందుకు సాగకుండా నిరోధించవచ్చు. గ్రేటర్ నోయిడాలోని సర్వోదయ హాస్పిటల్‌లోని గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం అధిపతి డాక్టర్ అశోక్ కుమార్ ఫ్యాటీ లివర్ కు సంబంధించిన కొన్ని లక్షణాలను వివరించారు.. అవేంటో తెలుసుకుందాం..

ఎప్పుడూ బలహీనంగా.. అలసిపోయినట్లు అనిపించడం: మీరు ఎక్కువ పని చేయకుండానే తీవ్రంగా అలసిపోయి.. రోజంతా శక్తి లేకపోవడం అనిపిస్తే, ఇది కాలేయ రుగ్మతకు సంకేతం కావచ్చు. కొవ్వు కాలేయం (ఫ్యాటీ లివర్) కారణంగా, శరీరం నిర్విషీకరణ ప్రక్రియ నెమ్మదిస్తుంది.. జీవక్రియ బలహీనపడుతుంది.. తరచూ మీరు అలసిపోయినట్లు అనిపిస్తుంది.
కడుపులో కుడి వైపున బరువు లేదా తేలికపాటి నొప్పి: కాలేయం కడుపులో కుడి ఎగువ భాగంలో ఉంటుంది. మీకు అక్కడ తేలికపాటి నొప్పి, భారం లేదా ఒత్తిడి అనిపిస్తే.. అది కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమై ఉండవచ్చు. తరచుగా ప్రజలు దీనిని గ్యాస్ లేదా అజీర్ణం అని భావించి విస్మరిస్తారు.

బరువు పెరగడం –బొడ్డు చుట్టూ కొవ్వు: ఫ్యాటీ లివర్ తరచుగా ఊబకాయంతో సంబంధం కలిగి ఉంటుంది.. ముఖ్యంగా బొడ్డు కొవ్వు.. మీ నడుము రేఖ వేగంగా పెరుగుతుంటే లేదా మీ బొడ్డు ఉబ్బిపోతుంటే, అది మీ కాలేయంలో కొవ్వు పేరుకుపోతున్నదానికి సంకేతం కావచ్చు..

చర్మం – కళ్ళు పసుపు రంగులోకి మారడం (తేలికపాటి కామెర్లు): ఈ లక్షణం తరువాతి దశలలో కనిపించినప్పటికీ, కొన్నిసార్లు ఫ్యాటీ లివర్ ప్రారంభ సంకేతాలలో కూడా చర్మం రంగు మారడం ప్రారంభమవుతుంది. కళ్ళలోని తెల్లసొన పసుపు రంగులోకి మారడం లేదా చర్మం పసుపులోకి మారడం, నీరసంగా ఉండటం కాలేయం దెబ్బతినడానికి సంకేతం కావచ్చు. ఈ పరిస్థితిని కామెర్లు అంటారు. ఇది రక్తంలో బిలిరుబిన్ అనే పసుపు వర్ణద్రవ్యం పేరుకుపోవడం వల్ల వస్తుంది. కాలేయం సరిగ్గా పనిచేయనప్పుడు బిలిరుబిన్‌ను ప్రాసెస్ చేయలేకపోయినప్పుడు లేదా రక్తంలో ఎర్ర రక్త కణాలు ఎక్కువగా విచ్ఛిన్నమైనప్పుడు ఇది సంభవిస్తుంది.
ఆకలి లేకపోవడం – త్వరగా కడుపు నిండినట్లు అనిపించడం: కాలేయ పనితీరు తగ్గడం జీర్ణక్రియను ప్రభావితం చేస్తుంది. ఫలితంగా తక్కువ మొత్తంలో ఆహారం తిన్న తర్వాత ఆకలి లేకపోవడం, ఉబ్బరం లేదా వికారం వస్తుంది. ఈ లక్షణాలు తేలికపాటివి, కానీ ఎక్కువ కాలం నిర్లక్ష్యం చేస్తే తీవ్రంగా మారవచ్చు.

### నిర్లక్ష్యం చేయడం వల్ల కలిగే నష్టాలు..

ఫ్యాటీ లివర్ తేలికపాటి లక్షణాలను విస్మరించడం వల్ల అనేక తీవ్రమైన సమస్యలు వస్తాయి. వీటిలో హెపటైటిస్ – లివర్ సిర్రోసిస్ కూడా ఉండవచ్చు.. ప్రారంభ లక్షణాలు కనిపించినప్పుడు ఆహారాన్ని నియంత్రించడం ద్వారా ఈ తీవ్రమైన వ్యాధులను నివారించవచ్చు. ఫ్యాటీ లివర్ వ్యాధి నెమ్మదిగా అభివృద్ధి చెందుతుంది.. లక్షణాలు కనిపించకుండానే.. క్రమంగా శరీరానికి హాని కలిగిస్తుంది. కానీ మీరు అలసట, కడుపు నొప్పి, ఆకలిలో, జీర్ణక్రియలో మార్పులు వంటి చిన్న చిన్న మార్పులను తీవ్రంగా పరిగణించి, సమయానికి వైద్యుడిని సంప్రదించినట్లయితే దానిని నివారించవచ్చు.. ముఖ్యంగా.. సరైనఆహారం,వ్యాయామం,బరువు నియంత్రణ, కాలానుగుణ ఆరోగ్య తనిఖీలు కొవ్వు కాలేయాన్ని నివారించడానికి ఉత్తమ మార్గాలని వైద్య నిపుణులుచెబుతున్నారు.మీకుఏదైనా సమస్య ఉంటే.. వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది.

## ట్రిపుల్‌ఆర్ నిర్మాణానికి మా భూములు ఇవ్వం



**వికారాబాద్, సెప్టెంబర్ 11 (నినాదం):** జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం చిట్టిగిద్ద తదితర గ్రామాల రెవెన్యూ పరిధి నుండి ప్రభుత్వం నిర్మించ నున్న ట్రిపుల్ ఆర్ కు మా భూములు తీసుకోవద్దని కోరుతూ రైతులు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వ్యవసాయం పైనే ఆధారపడి జీవించే మాకు భూములే జీవనధారమని అన్నారు. ఈ నేపథ్యంలో ఉన్న కాస్త భూమిని తీసుకుంటే మా బతుకులు ఎం కానున్నాయని అన్నారు. భూములు తీసుకోవద్దని కోరారు.

## సెమ్స్ ఒలంపియాడ్ క్రీడల్లో టివిఆర్ మోడల్ హైస్కూల్ విద్యార్థుల విజయకేతనం



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీ టి వి ఆర్ మోడల్ హై స్కూల్ ల్లో 2024 - 2025 విద్యా సంవత్సరంలో లెవెల్ 1, లెవెల్ 2 నిర్వహించిన "సెమ్స్ ఒలంపియాడ్" జాతీయ, రాష్ట్ర , జోనల్ స్థాయి పరీక్ష పోటీలలో విద్యార్థులు అవార్డుల విజయకేతనం, సత్తా చాటి పాఠశాల కీర్తిని చాటారు. సెమ్స్ ఒలంపియాడ్ విజేతలకు టి వి ఆర్ మేనేజింగ్ డైరెక్టర్ టి. వంశీకృష్ణా రెడ్డి చేతుల మీదుగా 19 మంది విద్యార్థిని విద్యార్థులకు సెమ్స్ ఒలంపియాడ్ " టాలెంట్ పరీక్షలలో జాతీయ, రాష్ట్ర స్థాయి విజేతలకు పురస్కార్ అవార్డులతో పాటు పదివేల రూపాయల నగదు బహుమతిని అందజేసి శాలువాతో చిన్నారులను సత్కరించారు. జాతీయస్థాయిలో రెండవ స్థానం సాధించిన కె ఒలివ గ్రేస్ మూడవ తరగతి కి 10.000/- రూ నగదు, రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం సాధించిన "దానిష్ ఖాన్" 2,500/- రూ నగదు అందజేశారు. మిగిలిన 17 మంది విద్యార్థిని విద్యార్థులకు బహుమతులతో పాటు మెడల్స్, మెమెంటోస్, సర్టిఫికెట్స్ బహుమతి పొందారు. అనంతరం టి వి ఆర్ విద్యా సంస్థల చైర్మన్ టి. కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి విద్యార్థులను తీర్చిదిద్దిన అధ్యాపక బృందాన్నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం. జయరాజ్ తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులకు పెద్దపీట

### కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, సెప్టెంబర్11 (నినాదం):** డివిజన్లో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నట్లు కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఎంఈఎస్ కాలనీలో అధికారులతో కలిసి పర్యటించారు. డివిజన్ కాలనీలో మౌలిక వసతులు కల్పించుట మొదట ప్రాధాన్యత అని ఆమె అన్నారు. డ్రైనేజీలు రోడ్ల కు మొదట ప్రాధాన్యత కల్పిస్తామని ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చుదిద్దుట తన కర్తవ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ ప్రశాంతి, ఏ ఈ వరుణ్, దేవ్, రామారావు, యాదగిరి గౌడ్, సాజిత్ పాల్గొన్నారు.

## మానవాళికి వివేకానంద స్ఫూర్తిదాయకం



**సిద్దిపేట ప్రతినిధి (నినాదం):** స్వామి వివేకానంద మానవాళికి స్ఫూర్తిదాయమని వివేకానంద యోగా సొసైటీ ప్రతినిధులు పేర్కొన్నారు. చికాగో లో మాట్లాడిన రోజును పురస్కరించుకుని సొసైటీ ఆధ్వర్యంలో వివేకానంద చౌరస్తా లో విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మాన్ని ప్రపంచ వ్యాపితం చేసిన ఘనత వివేకానందుడిదన్నారు. చికాగోలో వివేకానందుడు ప్రసంగించిన సమయంలో యావత్ ప్రపంచమే అబ్బురపోయిం దన్నారు. ఆయన బోధనలు నేటి యువతకు ఆచరణనియమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హరే రామ హరే రామ ట్రస్టు ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు దండే ప్రభుదాస్, ఉపాధ్యక్షులు శివ్వా శ్రీనివాస్ , సెక్రటరీ పెద్ది మనోహర్, పోతుల రాజు,అంబటిపల్లి భాస్కర్, ప్రభు జీ,వడ్డేపల్లి నగేష్, పిట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ సొసైటీ భూ వివాదంపై నిజనిజాలు వెలుగులోకి తేవాలి

### డిజిటల్ సర్వేతో తేటతెల్లం కానున్న అన్నపూర్ణ సొసైటీ వివాదం

### గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ రాముయాదవ్



**అల్వాల్, సెప్టెంబర్ 11(నినాదం):** మల్కాజ్గిరి, గౌతమ్ నగర్ డివిజన్ (141): అన్నపూర్ణ సొసైటీ భూవివాదాలపై నిజానిజాలు వెలుగులోకి తేవాలని మల్కాజ్గిరి 141వ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ,లేఅవుట్ ప్రకారం 8 ఎకరాలు మాత్రమే ఉండాల్సిన సొసైటీ 10 ఎకరాలుగా ఎలా మారిందన్న దానిపై సభ్యులు సమాధానం చెప్పాల్సి ఉందని ప్రశ్నించారు. కొంతమంది కావాలని తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి, ప్లాట్లను రోడ్లుగా చూపిస్తూ అమాయకులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలుగా డివిజన్ పరిధిలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేస్తూ, కొన్ని వర్గాలు రాజకీయ కక్షతో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. నిజాయితీ ఉంటే ఆరోపణలు చేస్తున్న వారు అధికారులతో కలిసి సొసైటీని ప్రత్యక్షంగా పరిశీలించి, వాస్తవాలను మీడియా మరియు ప్రజల ముందుంచాలని సవాలు విసిరారు. అక్రమంగా ఆక్రమించి అమ్ముకున్న ప్లాట్లకు కొంతమంది నాయకుల మద్దతు ఉండడం విచారకరమని అన్నారు. అన్నపూర్ణ సొసైటీపై ఎలాంటి సందేహాలు లేకుండా నిజం వెలుగులోకి రావాలంటే కలెక్టర్, ఎమ్మెల్యే సహా సంబంధిత అధికారులు డిజిటల్ సర్వే చేయించాలనీ, సొసైటీని అపఖ్యాతిపాలు చేస్తున్న వారి అసలు రూపం బయటపెట్టాలని రాము యాదవ్ డిమాండ్ చేశారు. వెస్లీ సొసైటీ ప్రిన్సిపల్ వజ్ర కుమారి గతంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించారని ప్రస్తుతం అది న్యాయస్థానంలో కొనసాగుతుందని అలాంటప్పుడు రోడ్డు ఎలా వేస్తారని ప్రశ్నించారు. ఒకవేళ రోడ్డె వేయదల్చుకుంటే వజ్రకుమారిని కూర్చోబెట్టి నష్టపరిహారం చెల్లించి రోడ్డు వేసుకుంటే ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్. నాయకులు, విజయ వినాయక ఆలయ మాజీ చైర్మన్ నర్సింగ్ రావు, రామాంజనేయ నగర్ కాలనీ అధ్యక్షులు బొడిద రాజేష్, రెబ్బ వాసు, దేవి తదితరులు ఉన్నారు.

## మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం



**అల్వాల్, సెప్టెంబర్11 (నినాదం):** మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఆయన్ను ఆసుపత్రి సిబ్బంది, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆసుపత్రిలో వచ్చే రోగుల సంఖ్య అధికంగా ఉండటంతో సిబ్బంది కొరత తీవ్రమైందని, నర్సులు, సపోర్టింగ్ సిబ్బంది మరియు సెక్యూరిటీ సిబ్బంది నియామకం అత్యవసరమని అభిప్రాయపడ్డారు. బయోమెడికల్ వేస్ట్ నిర్వహణకు బిల్లుల చెల్లింపులు, బోరు వెల్ మరమ్మతులు, నీటి సదుపాయాల మెరుగుదలపై దృష్టి పెట్టాలని సూచించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆసుపత్రిని సందర్శించి మౌలిక వసతుల కోసం నిధులు కేటాయించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. గత సమావేశంలో అమలైన అభివృద్ధి కార్యక్రమాల పురోగతి. రోగుల సౌలభ్యార్థం లిఫ్ట్ మరమ్మతువైద్య పరికరాల ఏర్పాటు. ఆపరేషన్ థియేటర్ మోడిఫికేషన్, సివిల్ వర్క్సఆర్.ఓ.ఆర్. ప్లాంట్ ఏర్పాటు. సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు. మెకానైజ్డ్ లాండ్రీ సౌకర్యం, రక్త బ్యాంకు ఏర్పాటుకు చర్యలు, తెలంగాణ డయాగ్నస్టిక్స్ టీ-హబ్ ముఖ్య సూచనలు & భవిష్యత్ ప్రణాళికలు ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్వహణను మరింత మెరుగుపర్చే విధానాలు. మురికివాడలలో కమ్యూనిటీ మెడిసిన్ అవగాహన కార్యక్రమాలు నిర్వహణ. సదరం" సర్టిఫికేట్ అవసరమయ్యే రోగుల కోసం ప్రత్యేక సిబ్బంది నియామకం, ఆసుపత్రి ప్రాంగణంలో వీధి కుక్కల నివారణ, లయన్స్ క్లబ్ సహకారంతో మౌలిక వసతుల అభివృద్ధి.

**ఆసుపత్రి శుభ్రత కోసం ప్రత్యేక చర్యలు**

ల్యాబ్ సదుపాయాల మెరుగుదల, ఏసీలు, జనరేటర్ల నిర్వహణ. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో వచ్చే రోగుల కోసం ప్రత్యేక కౌంటర్లు, మందుల కొరత లేకుండా చర్యలు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్యాంప్రకాష్, మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గీత, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మల్కాజ్ గిరి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీత, ఏవో డాక్టర్ సంగీత్ కుమార్, ఆర్ఎంవో శివ కిరణ్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రాధా ప్రిన్సిపల్ మహాలక్ష్మి ,ఆర్ఎంవో పల్లవి ,హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ డాక్టర్ నరేంద్రనాథ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎం బేగ్, లయన్స్ క్లబ్ సభ్యుడు దొంతి శ్రీనివాస్, మహిళా సంఘాల ప్రతినిధి స్వప్న, బిఆర్ఎస్ నాయకులు జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, బద్దం హేమంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పరమేష్, శివ గౌడ్, ఉపేందర్, హేమంత్ పటేల్, శ్రీనివాస్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, నవాబ్, దినేష్, వాసు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో యువత రాణించాలి



**మహేశ్వరం సెప్టెంబర్ 11 (నినాదం):** ఉద్యోగుల కోసం నిరీక్షించకుండ స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని ప్రముఖ మాజీ జెడ్పిటిసి రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ అన్నారు, గురువారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం పరిధిలోని రెండవ వార్డ్ కంబాలపల్లి సాయిలు మంజుల కూతురు దీపిక ప్రధాన రహదారి పై నూతనంగా ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ షాప్ ను దశరథ్ నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు, అనంతరం నిర్వాహకులు సిబ్బందితో మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భముగా నాయక్ మాట్లాడుతూ.. నాణ్యమైన అన్ని రకాల డిజైనర్ కుట్టడం చిన్నపిల్లల నుండి పెద్దల వరకు దుస్తులు ప్రత్యేకత ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ప్రత్యేక ప్రజలకు అందించాలన్నారు. పరిశుభ్రతమైన నాణ్యత గల జాగ్రత్త పాటించాలన్నారు. అభివృద్ధి చెందలంటే మారుతున్న కాలానుగుణంగా కష్టపడి పురోగతి చెంది వినియోగదారులకు మంచి సేవలు అందించినపుడే వినియగదారుల ఎల్లప్పుడూ మీ సేవ సౌకర్యాలు అందుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి అంజి, శ్రీకాంత్, రమ్య, దుర్గని, నరేందర్, రాజా, నీల, కవిత, బిక్కు నాయక్ ,దినేష్ నాయకులు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ముదిరాజులకు అన్యాయం



**సిద్దిపేట, నినాదం :** అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముదిరాజు, మత్స్యకారులపై ప్రేమను వలకబోసిన సీఎం రేవంత్ రెడ్డి అధికారం లోకి వచ్చాక ముదిరాజ్ లను నిండా ముంచారని నంగునూర్ మండల పరిధిలోని ముదిరాజు కుల పెద్దలు అన్నారు గురువారం నంగునూర్ మండలంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూప్రజా ప్రభుత్వం అని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ గద్దెనెక్కిన నుండి ఈరోజు వరకు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి అన్యాయం చేస్తుంది చేపలు పడుతూ జీవనం సాగిస్తున్న బెస్త,ముదిరాజ్ కులస్తులకు చేప పిల్లలను పంపిణీ చెయ్యకుండా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నపుడు ప్రతి సంవత్సరం సమయం ప్రకారం చేప పిల్లల పంపిణీ చేసి ముదిరాజ్ లను ఆర్థికంగా బలపర్చడం జరిగిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముదిరాజులను నష్టపరుస్తున్నారని. నంగునూరు మండలంలోని 24 గ్రామాల సొసైటీలతో రావాల్సిన చాప పిల్లలు రెండు సంవత్సరాలు కావస్తున్న ఒక్క చాప పిల్లలు వేయడం లేదు అంటే ఈ ప్రభుత్వానికి ముదిరాజులపై చిన్నచూపు చూస్తుందని వారికి తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ పోతిరెడ్డి పరశురాములు, కొండిల్ల రాజు, కనకరాజు వేలదాస్ ఖాతా సంపత్ పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

### సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్




**సిద్దిపేట ప్రతినిధి (నినాదం):** నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులే అని,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే అని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. గురువారం రోజున జిల్లా కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట అమరులు,సిద్దిపేట మొట్ట మొదటి ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి గారి విగ్రహానికి సీపీఐ సిద్దిపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో మంద పవన్ జిల్లా నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించి ఈ నెల 11 నుండి 17వరకు జరిగే తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ సిపిఐ ఆధ్వర్యంలో నేటి నుంచి 17వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిజాం నిరంకుశ వ్యవస్థ,భూస్వాముల అరాచకాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో తెలంగాణ రైతాంగం నిర్వహించిన వీరోచిత సాయుధ పోరాట చరిత్రను బిజెపి నేతలు వక్రీకరించి అబద్దాలతో రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ మత విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నరని మండిపడ్డారు.. హిందూ ముస్లింలు కలిసి సంఘటితంగా నియంతృత్వ నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా చేసిన పోరాటమే సాయుధ పోరాటమని, ఇది నిజమైన చరిత్ర అని దీనిని వక్రీకరిస్తే బిజెపి నేతలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. దోపిడి దురహంకారం, అసమానత్వాన్ని, రూపుమాపేందుకు సాయుధ పోరాటం సాగిందని, తెలంగాణ సాయుధ పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ఉద్యమించాలని,సాయిధ పోరాట యోధుల త్యాగాలను, దేశభక్తిని, పోరాటాన్ని గౌరవించడం తెలుసుకోవడం యువత బాధ్యత అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కొమ్ముల భాస్కర్,జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్,జేరిపోతుల జనార్దన్, సిద్దిపేట పట్టణ కార్యదర్శి గజాభీమకర్ బన్సీలాల్,కర్నాల చంద్రం,రూరల్ మండల కార్యదర్శి మిట్టపల్లి సుధాకర్,జిల్లా నాయకులు పిట్ల మల్లేశం,బొజ్జపురి రాజు,కనకరాజు,భిక్షపతి, రవి,నర్సింహులు, రాజు,భరత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభం



**వికారాబాద్, సెప్టెంబర్ 11(నినాదం):** పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో అభ్యర్థి నాగేందర్ గౌడ్ తరపున నాగేందర్ గౌడ్ అసోసియేట్స్ చైర్మన్ రాజేందర్ గౌడ్ అమరవీరుల స్తూపం వద్ద నివాళ్ళు అర్పించి ప్రాంభించారు. పట్టభద్రులఎమ్మెల్సీగా నాగేందర్ గౌడ్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే సమయంలోపు ఐదు లక్షల నుంచి 8 లక్షల మంది మేధావులను కలిసి వారి భావాలను సమస్యలను తెలుసుకొనున్నట్లు చెప్పారు. అదే విధంగా తమ భావాలను కూడా వారికి తెలిపి ఎన్నికలకు వెళతామని అన్నారు. జరిగింది. ఉమ్మడి మహబూబాబ్ నగర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా హైదరాబాదులో ఉన్న ప్రతి వీధికి ప్రతి గ్రామం, ప్రతి మండలానికి వెళ్ళి అసోసియేట్ ద్వారా కమిటీలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా ఎన్రోల్మెంట్ కార్యక్రమం చాలా పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు చెప్పారు. అదేవిధంగా గత 40 సంవత్సరాలుగా నాగేందర్ గౌడ్ ఈ అభివృద్ధి, తెలంగాణ ఉద్యమం సేవలఅంధించిన తీరును వివరించనున్నట్లు తెలిపారు. తాను చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలను గురించి కూడా వివరించి ఓట్లు అభ్యర్థించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, గ లక్ష్మి కాంత్ రెడ్డి, రాములు, వెంకటేష్, వెంకటేష్ గౌడ్, చందు, మహేందర్, శ్రీశైలం యాదవ్, మల్లేష్, నర్సింలు యాదవ్, విజయ్, సతీష్, ఫక్రుద్దీన్,సాజిత్ అక్రమ్, తదితరులు పాల్గోన్నారు.

## నాగారం మున్సిపల్ 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ విజయవంతం



**కీసర, సెప్టెంబర్ 11, (నినాదం):** కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలైన 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ విజయవంతంగా పూర్తి అయింది. ఈ సందర్భంగా ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యాచరణ జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు కొనసాగింది. మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి కార్యక్రమానికి నేతృత్వం వహించి, ప్రతి వార్డులో సద్వినియోగంగా పనిచేసిన వార్డు అధికారులు, పారిశుద్య సిబ్బంది సేవలను కొనియాడారు. ప్రజల భాగస్వామ్యంతో మున్సిపాలిటీ అభివృద్ధిలో ముఖ్యమైన మెరుగులు దిద్దినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అదేవిధంగా మున్సిపాలిటీ అభివృద్ధిలో పాత్ర పోషించిన పారిశుద్య కార్మికులకు ప్రత్యేక సన్మానాలు అందించారు. అనంతరం లలిత కళా నాట్యమండలి నంది అవార్డు గ్రహీత మాధురి వేణుగోపాల్ బృందంచే ప్రదర్శించిన కూచిపూడి నాట్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ముగింపు వేడుకల్లో డిప్యూటీ ఈఈ సంతోష్ కుమార్, రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, ఇతర మున్సిపాలిటీ అధికారులు, కార్యక్రమ సిబ్బంది, ఆర్ పి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ కమిషనర్ ప్రజల సహకారంతో నగర అభివృద్ధి సాధ్యమవుతుంది. పారిశుద్య పరిరక్షణ, నీటి సరఫరా,అవగాహన కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలి," అని కమిషనర్ భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ వందరోజుల కార్యాచరణ మున్సిపాలిటీలో పారిశుద్యానికి, ప్రగతికి బలమైన పునాదులుగా నిలిచిందని హాజరైన అధికారులు అభిప్రాయపడ్డారు.

## 15న తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి



**వికారాబాద్, సెప్టెంబర్ 11(నినాదం):** ఎన్నికల హామీ ప్రకారం పింఛన్లను అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15 న నిర్వహించే తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమానికి సంబంధించి సన్నాహక సమావేశాన్ని ఎమ్మా ర్పీ ఎస్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిధిలోని పరిగిలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పింఛన్లను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈనెల 15 న కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా ఇచ్చే వరకు ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ పరిగి ఇంచార్జీ రవికుమార్, లాజరస్, హెచ్ పి నాయకుడు రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## క్యాబ్, స్కూల్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి


### ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11 (నినాదం) :** ట్రాన్స్పోర్ట్ రంగానికి సంబంధించిన స్కూల్, క్యాబ్ డ్రైవర్ల సాధారణ సర్వసభ్య సమావేశం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని పొట్లూరి నాగేశ్వర్ రావు భవన్ ( ఏ ఐ టి యు సి ) కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రవీణ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏ ఐ టి యూ సి రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ యూసుఫ్,సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ లు హాజరైనారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 1920లో ఏ ఐ టి యూ సి నీ స్థాపించడం జరిగిందని, నాటి నుండి నేటి వరకు కార్మికుల పక్షాన, కార్మిక హక్కుల సాధనకై నిరంతరం పోరాడే ఏకైక సంఘం ఏ ఐ టి యూ సి అని తెలిపారు. అందులో భాగంగా నేడు నగరంలోని క్యాబ్, డ్రైవర్లు, స్కూల్, కళాశాలల విద్యార్థులను రవాణాకు బండ్లు పెట్టి నడుపుతున్న డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారి హక్కుల సాధనకై వారికి సౌకర్యాల కల్పనకై నిరంతరం అండగా ఏ ఐ టి యూ సి ఉంటుందని తెలిపారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లకు, మిగిలిన అసంఘటిత కార్మికులతో కలిపి సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలని,అట్టి బోర్డు ద్వారా సంక్షేమ పథకాలైన ఇన్సూరెన్స్,వైద్య సదుపాయాలు, డ్రైవర్ల పిల్లల చదువులకు ఫీజులు,ఇండ్లు లేని వారికి ఇండ్ల సౌకర్యం,60 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ అమలు చేసే విధంగా సంక్షేమ బోర్డు ఉండాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు కనీస వేతనం 36వేల రూపాయలుగా జి.ఓ విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నూతన కమిటీనీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా ప్రవీణ్,అధ్యక్షునిగా శ్రీరామ్ శ్రీనివాస్ చారి,ఉపాధ్యక్షునిగా మేకల శ్రీనివాస్,కార్యదర్శిగా మురళి,సహాయ కార్యదర్శిగా పెంటా రెడ్డి,కోశాధికారిగా గోవర్ధన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, లతో పాటు కమిటీ సభ్యులుగా 7గురితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యూ సి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్వామి,శ్రీనివాస్,మండల అధ్యక్షులు హరినాథ్ రావు,నాయకులు దుర్గయ్య,డప్పు రామస్వామి,బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి, ఎమ్మెల్సీలను కలిసిన విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ నాయకులు

### సెప్టెంబర్ 17న జరగబోయే యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వానం



**జవహర్‌నగర్, సెప్టెంబర్ 11 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో బోడుప్పల్ క్యూ న్యూస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను, శామిరపేట లోని ఎంపి ఈటెల రాజేందర్ కలసి, మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హాల్ వద్ద సెప్టెంబర్ 17న జరగబోయే యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి యజ్ఞ కమిటీ ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీరాములు చారి, జేఏసీ అధ్యక్షులు మారోజు సోమాచారి, జేఏసీ ప్రధాన కార్యదర్శి కేకే చారి, జేఏసీ ఉపాధ్యక్షులు కర్ణ కంటి పుల్లయ్య చారి, కార్యదర్శి మారోజు నరసింహ చారి, యజ్ఞ కమిటీ అధ్యక్షులు శ్రీరామదాసు వెంకటరమణాచారి, ప్రధాన కార్యదర్శి నల్ల నాగుల రమేష్ చారి, కోశాధికారి ఆకునూరి నగేష్ చారి, ఉపాధ్యక్షులు మారోజు రమేష్ బాబు, కేశవుల రాం బ్రహ్మచారి, బి తోజు రామాచారి, ఉపాధ్యక్షులు లక్కుంట్ల రుద్రాచారి, యజ్ఞ కమిటీ కార్యదర్శి రాళ్ల బండి భైరవ చారి, అందోజు నరసింహ చారి, సంయుక్త కార్యదర్శి, వగులోజు నవీన్ చారి, శ్రీరామోజు వెంకటాచారి, ప్రచార కార్యదర్శి కాయతోజు సత్యం చారి, పున్నం చారి పాల్గొన్నారు.

## మంజీరా నీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 11 (నినాదం):** కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ - 2 సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను కలిసి కాలనీలోని పలు వీధుల్లో "మంజీరా నీటి సరఫరా" సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంజీరా పైప్ లైన్ మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి సమస్యను పరిష్కరించాలని చరవాణి ద్వారా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్య ప్రభ, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, కాలనీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, రమణా రెడ్డి, కాలనీ వాసులు శ్రీనివాస్, సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదావరి అర్బన్ బ్యాంక్ చైర్మన్ జన్మదిన వేడుకలు

## ఇల్లంతకుంట వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం) :** గోదావరి అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాజశ్రీ హేమంత్ పటేల్ జన్మదిన వేడుకలను బ్యాంకు సిబ్బంది గురువారం ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ సుజన్ కుమార్ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలో గల శ్రీ రామ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుజన్ కుమార్ మాట్లాడుతూ, మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక గోవా లాంటి రాష్ట్రాలలో సుమారు వందకు పైగా బ్రాంచీలను విజయవంతంగా నడిపిస్తున్న గోదావరి బ్యాంకు చైర్మన్ రాజశ్రీ హేమంత్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఇల్లంతకుంట లోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది వి.సతీష్ డి.స్పందన బి.జ్యోతి ఎండిరావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు గ్రాఫిక్ డిజైన్‌లో రెండు రోజుల కార్యశాల







**హుస్నాబాద్ సెప్టెంబర్ 11 (నినాదం) :** హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఉద్యమిత్వ నైపుణ్యాభివృద్ధి సమితి ఆధ్వర్యంలో బుధ గురు వారంలలో రెండు రోజులపాటు గ్రాఫిక్ డిజైన్ పై కార్యశాల ను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ గ్రాఫిక్ డిజైన్ రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలి పారు. తమ కళాశాలలో విద్యార్థులు సాంకేతిక విద్యను నేర్చుకోవడానికి అధునాతనమైన కంప్యూటర్ లాబ్ ఉందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. మారు తున్న కాలానికి అనుగుణముగా సాంకే తిక నైపుణ్యాలను నేర్చుకోవాలని , సాంకేతిక నిరక్ష రాస్యులుగా మిగిలిపోకూడదు అని హితవు పలికారు. విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యని నిజమైన విద్యగా తెలుపుతూ, విద్యార్థులు ఈ రెండింటిని నేర్చుకోవలసిన అవసరాన్ని నొక్కి వక్కాణించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా యం .రాజిరెడ్డి వ్యవహరించారు. ఇంట్రెప్రెన్యూషిప్ డెవలప్మెంట్ సెల్ ఇంచార్జి డాక్టర్ ఇంది రా నయనా దేవి ఈ రెండు రోజుల వర్క్‌షాప్ ను ఎంత సమర్థవంతంగా నిర్వహించారు. విద్యా ర్థులు కంప్యూటర్లో కాన్వా అనే సాఫ్ట్వేర్ ద్వారా ఫోటో, వీడియో ఎడిటింగ్, కవర్ పేజీ డిజైన్, బ్రోచర్ల తయారీ, వివాహ పత్రికల తయారీ, లోగో తయారీ, యానిమేషన్ తదితర అంశాలలో మెలకువలను నేర్చుకున్నారు. స్వయంగా విద్యార్థులు కంప్యూటర్లో చేసి వారి వారి ఆలోచలను ఎడిటింగ్ చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో అందరు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వ మార్గనిర్దేశంలో భారత్ స్థిరంగా నిలబడింది

**దేశ వ్యతిరేక శక్తుల కుట్రలను దీటుగా ఎదుర్కొని నిలిచిన మోది సర్కార్**

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**



**కరీంనగర్, సెప్టెంబర్ 11(నినాదం) :** పొరుగు దేశాలైన శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్ , నేపాల్ దేశాలు ఆయా దేశ అంతర్గత శత్రువులు , విదేశీ కుట్రలకు బలైపోయి ప్రభుత్వాలను కోల్పోయాయని , భారతదేశంలో మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా 11 ఏళ్లుగా ప్రతిపక్షాలు, దేశ వ్యతిరేక అంతర్జాతీయ శక్తులు అనేక కుట్రలు ,కుతంత్రాలు చేసిన ప్రజలంతా అండగా నిలిచి, మోడీ నాయకత్వానికి జై కొడుతున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వ 11 ఏళ్ల విజయవంత పాలన దేశ వ్యతిరేక శక్తులకు మింగుడు పడడం లేదన్నారు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో అక్రమ కార్యక్రమాలకు తెరలేపి , అశాంతిని సృష్టించాలనుకున్న వాటన్నింటినీ మోడీ సర్కార్ సమర్థవంతంగా ఎదుర్కొని స్థిరంగా నిలబడిందన్నారు , ప్రధాని మోడీ ప్రభుత్వ మార్గనిర్దేశంలో భారత్ ప్రపంచంలోనే బలమైన శక్తిగా అవతరించిందన్నారు. ముఖ్యంగా నేడు ప్రపంచంలోని అనేక దేశాలు విపత్కర పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. కొన్ని దేశాలు యుద్ధాల బాట పడితే , మరికొన్ని అంతర్జాతీయ విదేశీ శక్తుల కుట్రల కు బలైపోతున్నాయన్నారు. ముఖ్యంగా శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్ , నేపాల్ దేశాలు శాంతియుత నిరసనలు, ఆందోళన ముసుగులో ప్రభుత్వాలు పడిపోయే పరిస్థితి తెచ్చుకున్నాయన్నారు. మోడీ ప్రభుత్వాన్ని కూల్చడానికి దేశ వ్యతిరేక శక్తులు 11 ఏళ్లుగా ఎన్నో ప్రయత్నాలు చేసినా విఫల మయ్యారని తెలిపారు. 11 ఏళ్లలో పాకిస్తాన్ కు ఆరుగురు ప్రధానులు, యూకే లో 5పీఎంలు, యుఎస్ లో 4అధ్యక్షులు , శ్రీలంకలో 4 అధ్యక్షులు, ఫ్రాన్స్లో ఇద్దరు అధ్యక్షులు వంటివి జరిగాయని , ఆ దేశాల్లో జరిగిన ప్రభుత్వాల మార్పులకు గల కారణాన్ని ప్రజలందరూ గమనించాలన్నారు. ప్రధానంగా సిఏఏ వ్యతిరేక నిరసన, నకిలీ రైతు నిరసన , అగ్ని వీర్ నిరసన , వక్స్ సవరణ నిరసన లు మోడీ సర్కార్ కు వ్యతిరేకంగా జరిగాయన్నారు. ఆయా ఆందోళన సమయాల్లో ఆందోళన కారులు ఎంత రెచ్చగొట్టినా , విధ్వంసం సృష్టించిన ఒక్క తూటా పేల్చకుండా సమయమనంతో మోడీ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టి అనవసర రాద్ధాంతం చేసిందని , ఇవన్నీ కూడా మోడీ ప్రభుత్వం పై దురుద్దేశంతో ఒక ప్రణాళిక ప్రకారం చేస్తున్న కార్యక్రమాలేనని ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీ పనితీరు కొన్ని అంతర్జాతీయ, దేశీయ వ్యతిరేక శక్తులు జీర్ణించుకోలేని స్థితిలో ఉన్నాయన్నారు . దేశంలో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన శాంతి నిరసన లు, ఆందోళనల ముఖ్య ఉద్దేశం దేశ ప్రజలందరికీ అర్థమైందన్నారు. అధికారం కోసం అడ్డదారులు వెతుక్కుంటున్న ప్రతిపక్షానికి , భారత్ ను తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవాలనుకుం టున్న విదేశీ శక్తుల విషయంలో మోడీ ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తు, దేశాన్ని నిలబెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజలందరూ అంతర్జాతీయ , దేశీయ వ్యతిరేక శక్తుల కుయుక్తులను అర్థం చేసుకొని మోదీ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ బాసటగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**నిరుద్యోగ విద్యార్థులతో కలిసి ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం**

**గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్**



**కరీంనగర్, సెప్టెంబర్ 11(నినాదం) :** గ్రూప్ 1 పరీక్ష నిర్వహణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ విఫలమైనందున నైతిక బాధ్యత వహిస్తూ టీజీపీస్సి చైర్మన్ సభ్యులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, శాంతియుత నిరసనలో భాగంగా శాతవాహన యూనివర్సిటీ మెయిన్ గేటు దగర నిరుద్యోగ విద్యార్థులతో కలిసి పోలీస్ ల నిర్బంధం మధ్య ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడతూ, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అడిగే వారిని అరెస్టులు చేయడం కాదు గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. జీవో నెం 29 రద్దు చేయాలి జీవో నెం 55 ఇంప్లీమెంటేషన్ చేయాలి,గ్రూప్ 1పరీక్షను రద్దు చేసి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. హైకోర్టు చెప్పినట్టుగా అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ చేయాలి, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలకు బాధ్యత వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీజీపీస్సి చైర్మన్, కమిషన్ అధికారులు వెంటనే రాజీనామా చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. లేనియడల ప్రభుత్వంపై యుద్ధం చేయక తప్పదు గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు బిఆర్ఎస్వి పోరాటం చేయక తప్పదు అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి శాత వాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ , నగర బిఆర్ఎస్వి అధ్యక్షులు బొంకూరి మోహన్ , బిఆర్ఎస్ యూత్ కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షులు గంగాధర చందు,రాష్ట్ర నాయకులు బందారపు అజయ్ కుమార్ గౌడ్, ఆరే రవి గౌడ్, నారదాసు వసంత రావు, పటేల్ శ్రవణ్ రెడ్డి , సోమిరెడ్డి నరేష్ రెడ్డి, ఒడ్నాల రాజు, అఫ్రోజ్ , అవినాష్ , సోహెల్,సైఫ్ ,ప్రశాంత్ , పదం సిద్దు, లింగాల సాయి కిరణ్, ఉప్పు మనోజ్ , శ్యామ్ , అక్షయ్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# వ్యర్థాలపై అవగాహన కార్యక్రమం




**కరీంనగర్, సెప్టెంబర్ 11(నినాదం) :** కరీంనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు కొత్తపల్లి మండలం, ఆసిఫానగర్, బావుపేట్ గ్రామంలో వ్యర్థాల అవగాహన కార్యక్రమాలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ సహా యక క్షేత్రాధికారి శ్రీనాథ్‌తో సహా గ్రామ స్తులు, పారిశుద్ధ్య కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో కాలుష్యాన్ని నివారిం చడం, సహజ వనరులను పరిరక్షించడం. గ్రామంలో వాతావరణ మార్పులను తగ్గించడం ద్వారా ప్రజారోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడ టానికి వ్యర్థాల నిర్వహణ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన తీసుకురావడం ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం యొక్క ప్రధాన లక్ష్యాలు. గ్రామంలో జరిగిన అవగాహన కార్యక్రమం ద్వారా వ్యర్థాల నిర్వహణ లో ఆరు భాగాలుగా అంటే చెత్తను తగ్గించడం, మరమ్మతు చేయడం, పునర్వినియోగం చేయడం, రీసైకిల్ చేయడం మరియు కుళ్ళిపోవడంపై కూడా దృష్టి సారించారు. గ్రామస్తులకు దీనిపై అవగాహన కల్పించారు. ఈ-వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, తడి వ్యర్థాలు, బయోమెడికల్ వ్యర్థాలు, నిర్మాణ వ్యర్థాలు మరియు రసాయన వ్యర్థాలు వంటి వివిధ రకాల వ్యర్థాలను గుర్తించడం మరియు వర్గీకరించడం మరియు వాటిలోని పారవేసే వ్యవస్థ. శ్రీ లలిత్ మోహన్ సాహు మార్గదర్శకత్వంలో, 9వ తరగతి విద్యార్థులు జి. అదితి, ఎస్. సాన్విక, మీహా ముబారక్, వి. అమోగ్ సాయి, ఎస్. జయకృష్ణ వ్యర్థాల నిర్వహణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామస్తులలో సామాజిక అవగాహనను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు, పాఠశాల డైరెక్టర్ హనుమంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రవీంద్ర పాత్రో, భవాని గ్రామస్తులలో వ్యర్థాల నిర్వహణ అవగాహనను ప్రోత్సహించడానికి పాఠశాల విద్యార్థుల చొరవను అభినందించారు.

# జమ్మికుంట మార్కెట్‌లో కొత్త పత్తికి పెరిగిన ధరలు

## క్వింటాల్ కు.. రూ.6811



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో ఈ సంవత్సరం కొత్తగా పండించిన పత్తి పంటకు ధరలు పెరగడంతో పాటు వ్యాపారులు బహిరంగ వేలం ద్వారా పోటీపడి కొనుగోలు చేస్తు ఉన్నారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు గురువారం కొత్తపత్తి 31 క్వింటాలు రాగా గరిష్ట ధర 6811, మాడల్ ధర 6561, కనిష్ట ధర5011 చొప్పున కొనుగోలు చేశారు. అదేవిధంగా పాత పత్తి 53 కింటాలు రాగా గరిష్ట ధర 7450 చొప్పున కొనుగోలు చేశారు. రానున్న రోజుల్లో కొత్త పత్తి ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ, రైతులు నాణ్యమైన పత్తిని తేమ లేకుండా మార్కెట్కు తీసుకువస్తే నాణ్యమైన వస్తుందని తెలిపారు. బయట దళారులకు పత్తి అమ్మి నష్ట పోవద్దని మార్కెట్ యార్డుకు పత్తిని తీసుకుని వస్తే గిట్టుబాటు ధర లభిస్తుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అర్తిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు తోపాటు పలువురు వ్యాపారులు రైతులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం) :** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ తండ్రి పాపయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లి గ్రామానికి చెందిన మేడిపల్లి సంపత్ తండ్రి పాపయ్య ఇటీవల మృతి చెందగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు పిఏసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ తో కలిసి గురువారం పరామర్శించారు. అనంతరం పాపయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ కౌన్సిలర్ గాజుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

**పంచాయతీ కార్యాలయం పనులు త్వరగా పూర్తి చేయాలి**

**జమ్మికుంట ఏఎంసీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం**



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామం పంచాయతీ నూతన భవన నిర్మాణానికి గురువారం పూజా కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు. పంచా యతీ రాజ్ శాఖ నుండి వచ్చిన 20 లక్షల రూపాయల నిధులతో నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి పనులు ప్రారంభించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, జమ్మికుంట మండలంలోని అతిపెద్ద గ్రామ పంచాయతీ గా ఉన్న వావిలాలలో గతంలో ఉన్న పంచాయతీ కార్యాలయం శిథిలావస్థకు చేరుకోగా పంచాయతీరాజ్ శాఖ నూతన పంచాయతీ నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు మంజూరు చేసిందని గురువారం పనులు ప్రారంభం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. సంబంధిత శాఖ అధికారులు త్వరగా వావిలాలలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ డి ఈ శ్రీకాం త్ ఏఈ శివకుమార్ పంచాయతీ కార్యదర్శి రాము తో పాటు గ్రామ పెద్దలు నూకల రాజేశం గోపాల చారి మాజీ ఎంపీటీసీలు మర్రి మల్లే శం పొన్నం మొండ్రాజు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు రాజమౌళి తిరుపతి గౌడ్ కొండ అర్జున్ మర్రి వేణు మామిడి దాసు సదానందం వెంకటేష్ తోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సంఘాల గుర్తింపును ప్రభుత్వం పునరుద్ధరించడం హర్షణీయం

**జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి**



**కరీంనగర్, సెప్టెంబర్ 11(నినాదం) :** తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జిఓ.185 ద్వారా సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ స్టేట్ లెవెల్ పునః సంస్థాపించడం చారిత్రాత్మక నిర్ణయమని కరీంనగర్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కౌన్సిల్ ద్వారా ఉద్యోగులు, అధికారుల మధ్య నేరుగా చర్చలు జరిగి, ఉద్యోగుల సమస్యలు, క్రమశిక్షణ చర్యలు, విధి విధానాలు, జాబ్ చార్ట్, పని ఒత్తిడి వంటి అంశాలు ప్రభుత్వ దృష్టికి సమగ్రంగా చేరతాయని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా కృషి చేస్తూ అన్ని విభాగాల్లో ప్రజా సంక్షేమంలో కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. ఇంతకాలం జైంట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించకపోవడం వల్ల ఉద్యోగుల కష్టాలు ప్రభుత్వానికి నేరుగా చేరలేదని, ఉద్యోగుల అనుకూల నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, మంత్రివర్గానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎన్జీవోల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ విజయాన్ని సాధించడంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాస్, ముజీబ్ కృషి ప్రశంసనీయమని ఆయన అభినందించారు. 2014లో రద్దయిన ఉద్యోగ సంఘాల గుర్తింపును కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్ధరించడం హర్షణీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ప్రభుత్వం ఉద్యోగులను కన్నబిడ్డలుగా, కంటికి రెప్పలా కాపాడాలని కోరారు గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల నాయకులు మడిపల్లి కాళీ చరణ్ డాక్టర్ అరవింద్ రెడ్డి సంఘము లక్ష్మణరావు నాలుగో తరగతి కోటా రామస్వామి శంకర్ ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి నాగుల నరసింహస్వామి రాగి శ్రీనివాస్ సర్దార్ హరేమేందర్ సింగ్ గూడ ప్రభాకర్ రెడ్డి ఒంటెల రవీందర్ రెడ్డి ముప్పి డి కిరణ్ కుమార్ రెడ్డి ఒంటెల ప్రసాద్ రెడ్డి గంగవరం రమేష్ రాజేష్ భరద్వాజ్ సుమంత్ రావు వాస్తవిక్ శ్రీమాన్ శారద సబిత సునీత సరిత కామ సతీష్ గిరిధర్ రావు సందీప్ గుర్తింపు పొందిన ఉపాధ్యా య సంఘాలు ప్రభుత్వం నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# అమృత ఆస్పత్రికి దక్కిన అరుదైన గౌరవం

**న్యూరాలజీ లో గోల్డ్ మెడల్ అందుకున్న డాక్టర్ కందికొండ రాజేందర్**

**శుభాకాంక్షలు తెలిపిన ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ దేవేందర్ రెడ్డి**



**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం) :** వైద్యో నారాయణో హరి... కష్టకాలంలో ఉన్న రోగులకు సేవలు అందిస్తూ ప్రజల మన్నలను అందుకున్న జమ్మికుంట పట్టణం లోని అమృత న్యూరో హాస్పటల్లో న్యూరో ఫిజిషియన్ గా పనిచేస్తున్న డాక్టర్ కందికొండ రాజేందర్ గురువారం అమృత విశ్వవిద్యా పీఠం నుండి డి ఎం న్యూరాలజీలో గోల్డ్ మెడల్ అందుకున్నాడు. ఈ సందర్భంగా అమృత న్యూరో హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ ఎలుక దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ న్యూరో ఫిజీషియన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రాజేందర్ కార్పొరేట్ స్థాయికి దీటుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు విశేష సేవలు అందించడం తోపాటు హైదరాబాద్ వరంగల్ లాంటి ఆసుపత్రులకు వెళ్లకుండా జమ్మికుంటలో అన్ని రకాల సేవలు అందిస్తూ గ్రామీణ ప్రజల అభిమానాన్ని పొందుతున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న డాక్టర్ కందికొండ రాజేందర్ కు గోల్డ్ మెడల్ రావడం పట్ల స్థానికంగా ఉన్న వైద్యుల తో పాటు, ప్రజా ప్రతినిధులు అభిమానులు అభినందనలు వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**విద్యతో పాటు మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలి**

**ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు భాస్కర్**






**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం) :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ అధ్యక్షతన ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు జరిగాయి. కళాశాలలోని డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఫ్రెషర్స్ డే పార్టీని ఏర్పాటుచేశారు. ఈ ఫ్రెషర్స్ డే వేడుకల కు ముఖ్య అతిధిగా కళాశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ పారిశ్రామిక వేత్త బచ్చు భాస్కర్ విచ్చేసారు. ఈ సందర్భంగా బచ్చు భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువుకొని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. కళాశాలకు, గురువులకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని తెలిపారు. కాగా కళాశాలలో ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త బచ్చు భాస్కర్ ను కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కాగా ఫ్రెషర్స్ డే పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యా లు, ఆట పాటలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్.ఓదెలు కుమార్, స్టాఫ్ సెక్రెటరీ డా. గణేష్ , అకడమిక్ కో-ఆర్డినేటర్ డా. రాజేంద్రం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కిరాణం షాప్‌లలో సేల్స్ టాక్స్ అధికారుల తనిఖీలు





**జమ్మికుంట, సెప్టెంబర్ 11 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని పలు కిరాణం షాపులలో సేల్స్ టాక్స్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్లో గల గణేష్ జనరల్ స్టోర్ లక్ష్మీ వెంకటరమణ కిరాణం షాపుల లో కరీంనగర్ జిల్లా సేల్స్ టాక్స్ అధికారులు గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాపులలో ఉన్న సామాన్లను అధికారులు పరిశీలించారు. కస్టమర్లకు బిల్లులు ఇస్తున్నారా లేదా అనేదానిపై వివరాలు అడిగినట్లు తెలిసింది. అనంతరం రెండు షాపుల పైన ఒక నివేదికను తయారుచేసి ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిసింది. తనిఖీలలో సేల్స్ టాక్స్ అధికారులు యాదయ్య బిక్షపతి తో పాటు వారి సిబ్బంది పాల్గొన్నారు.

**కేవలం రెండు షాపుల లోనే ఎందుకు తనిఖీలు..?**

**తనిఖీల వెనుక మరొక వ్యాపార హస్తం..?**

కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో గురువారం సేల్స్ టాక్స్ అధికారులు తనిఖీలు నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. గత కొద్ది సంవత్సరాలుగా జమ్మికుంట వ్యాపారులు ప్రశాంతమైన వాతావరణంలో వ్యాపారాలు చేసుకుంటున్నప్పటికీ ఆకస్మికంగా జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులు వచ్చి తనిఖీలు చేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే జమ్మికుంట పట్టణానికి చెందిన మరొక వ్యాపారి అతని సన్నిహితుడుతో అధికారులకు ఫిర్యాదు అందించి తనిఖీలు చేసే విధంగా ప్రోత్సహించినట్లు జోరుగా చర్చ జరుగుతుంది. కావాలనే ఆ వ్యాపారి ఈ రెండు షాపులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందించి తనిఖీలకు ప్రోత్సహించినట్లు స్థానిక వ్యాపారులు చర్చించుకుంటున్నారు.

**వ్యాపారుల పై ఫిర్యాదులు చేయడమే వారి లక్ష్యం..?**

జమ్మికుంటలో గత కొద్దిరోజులుగా వ్యాపారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తూ వారిపై దాడులు తనిఖీలు నిర్వహించే విధంగా కొంతమంది పనిచేస్తున్నారు. మొదట వ్యాపారుల వద్దకు వెళ్లి డబ్బులు కావాలని డిమాండ్ చేస్తూ వారు ఇవ్వకపోతే వారిపై అధికారులకు ఫిర్యాదు చేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానిక వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈ మధ్యకాలంలో కొంతమంది వ్యక్తులు ఇదే పనిగా అన్ని రకాల వ్యాపారులను బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేయడం జరుగుతుందని కొంతమంది వ్యాపారులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోకుండా కేవలం వ్యాపారులపై తనిఖీల పేరుతో ఇబ్బందులకు గురి చేయడం సరి కాదని వారు వాపోతున్నారు.

# పల్లెల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి

### రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గ్రామీణ ప్రాంత ప్రజలకు రాకపోకలు సులభతరం చేయడం, వ్యవసాయ ఉత్పత్తులకు రవాణా సౌకర్యం కల్పించడం, విద్యార్థులు, కార్మికులు, రోగులు సులభంగా ప్రయాణించేలా చేయడం లక్ష్యంగా నియోజకవర్గంలోని అన్ని పల్లెల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గం భూపాలపల్లి మండలంతో పాటు గణపురం మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మీ తో కలిసి రూ.390 లక్షల వ్యయంతో వివిధ గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అందుకోసం ప్రభుత్వ నిధులతో పాటు ఇతర పథకాల ద్వారా కూడా రహదారి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి అన్నది పట్టణాలకు మాత్రమే పరిమితం కాకుండా, పల్లెల్లో కూడా సమానంగా ఉండాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే..**

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో గ్రామ దాతల సహకారంతో సుమారు రూ.2 లక్షల 50 వేల వ్యయంతో 20 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు. సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎక్కడైతే శాంతిభద్రతలు పటిష్టంగా ఉంటాయో, అక్కడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజల రక్షణ, భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పనిచేస్తున్నట్లు తెలిపారు. దొంగతనాలు, నేరాలు, రోడ్డు ప్రమాదాలు, నిందితులను తొందరగా పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు. గొర్లవీడు గ్రామస్తులు దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచి విషయమన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు కూడా ముందుకువచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజల్లో అవగాహన కల్పించి ముఖ్య పాత్ర పోషించిన భూపాలపల్లి పోలీసులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**రూ.3.90కోట్లతో అభివృద్ధి పనులకు..**

భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో కమలాపూర్ నుండి పెద్దాపూర్ వరకు రూ.20 లక్షలు, ఎస్ యం కొత్తపల్లి నుండి దొమ్మటిపల్లి చెరువు వరకు రూ.100 లక్షలు, గొర్లవీడు గ్రామంలో జడ్పీ రోడ్డు నుండి మల్లయ్యపల్లి వరకు రూ.20 లక్షలు, ట్రాన్స్ఫార్మర్ నుండి మొరంచవాగు వరకు రూ.20 లక్షలు. గణపురం మండలం రంగారావుపల్లి నుండి దశరథం తండా వరకు రూ. 20 లక్షలు, వీర్లపల్లి(బంగ్లాపల్లి) నుండి చక్రవర్తిపల్లి వరకు రూ.20 లక్షలు, బంగ్లాపల్లి ఎస్సీ కాలనీ నుండి మామిడి తోట వరకు రూ.20 లక్షలు, సీతారాంపూర్ నుండి కొండాపూర్ వరకు రూ.20 లక్షలు, అప్పయ్యపల్లి తూపురం నుండి కొండంపల్లి వరకు రూ.20 లక్షలు, గణపురం చీరలపల్లి చింతల నుండి లబ్బదండ వాగు వరకు రూ.130 లక్షలతో వ్యవసాయ పొలాలకు వెళ్లే అంతర్గత రోడ్ల నిర్మాణపనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు.

## బీజేపీ మండల కమిటీ ఎన్నిక









**మహాముత్తారం, సెప్టెంబర్ 11(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం భారతీయ జనతా పార్టీ మండల కమిటిని ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, మంథని నియోజకవర్గ ఇంచార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మహాముత్తారం బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులుగా జాడి రమేష్, పర్శవేని మహేష్, మానేటి శేఖర్, ఎండీ. రఫీ లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.


## సమస్యలు పరిష్కరించే వరకు బంద్ కొనసాగిస్తాం



**మహాముత్తారం, సెప్టెంబర్ 11(నినాదం):** తమ సమస్యలను పరిష్కరించే వరకు బంద్‌ను కొనసాగిస్తామని మిషన్ భగీరథ ఈపీపీఎల్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో కాలయాపన చేస్తుండటాన్ని నిరసిస్తూ గురువారం నుంచి బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కోనంపేట మిషన్ భగీరథ ఈపిపిఎల్ కంపెనీలో గత 8 సంవత్సరాలుగా కార్మికులుగా పనిచేస్తున్నట్లు తెలిపారు, అయితే తమకు పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని, గత 8 సంవత్సరాల నుండి ఎలాంటి ఇంక్రిమెంట్ లేకుండా కేవలం 10,086 రూపాయల వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. దీంతో తమ కుటుంబాలు గడవడం చాలా కష్టంగా మారిందని, ఈ క్రమంలో కనీస వేతనం 21వేలు, బోనస్, ఇంక్రిమెంట్ సేఫ్టీ అలవెన్స్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డ్స్ ప్రమాద బీమా పెట్రోల్ అలవెన్స్ ఉద్యోగ భద్రత వారాంతరపు సెలవులు పండుగ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఏప్రిల్ మాసం వేతనం చెల్లించలేదు, ఎప్పుడు అడిగినా కాలయాపన నెల పది రోజులు అని దాటవేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరడం జరిగిందని, వెంటనే పరిష్కారం చేయనిపక్షంలో బంద్‌ను కొనసాగించడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు.

## మరిపెడలో విజయవంతమైన ఇంగ్లీష్ సబ్జెక్ట్ స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్

### కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు




**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 11(నినాదం):** మరిపెడ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో నరసింహుల పేట, చిన్న గూడూరు, మరిపెడ మండలాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయు లకు స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పాఠశాలలు సందర్శించిన సమయంలో పరిశీలించిన అంశాలపై మాట్లాడి, నిర్మాణాత్మక పరీక్షల రివ్యూ చేయడం జరిగింది. ఉపాధ్యాయులందరూ గుణాత్మకమైన విద్యను అందజేయాలని విద్యార్థినీ విద్యార్థులను ఆంగ్లంలో నిష్ణాతులుగా తయారు చేయాలని అన్నారు. తదుపరి ఇంగ్లీష్ రిసోర్స్ పర్సన్ రామ్మోహన్ బయగాని టీచింగ్ లెర్నింగ్ ప్రాసెస్, లైబ్రరీ, లాంగ్వేజ్ ల్యాబ్ కాన్స్టిట్యూషన్, ఇంగ్లీష్ క్లబ్, లెర్నింగ్ అవుట్ కమ్స్ అను అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్ మరియు ఎల్టా బృందం మరిపెడ మండల ఉత్తమ ఉపాధ్యాయులైన చిన్నగూడూరు ఆంగ్ల ఉపాధ్యాయులు సతీష్ రెడ్డి మరియు వీరారం ఆంగ్ల ఉపాధ్యాయులు మర్రెడ్డి లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి రమేష్ నరసింహులపేట, చిన్న గూడూరు, మరిపెడ మండలాల ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రూ.52 లక్షల విలువగల గంజాయి సీజ్

### గంజాయి అక్రమ తరలించిన వారిపై కఠినచర్యలు ఉంటాయి

### ఎస్పీ శరత్ చంద్ర పవర్



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 11(నినాదం):** నల్లగొండ జిల్లాలో రూ. 52 లక్షల విలువైన 20 7.056 కేజీ ల సీజ్డ్ గంజాయిని న ల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ గు రువారం దగ్ధంచేశారు. మాదకద్ర వ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ గంజాయి రవా ణా పై జిల్లా పోలీసుల ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అ క్రమ గంజాయి నివారణపై నిరం త ర నిఘా పెడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సీజ్ చేసిన 18 కేసుల్లో 207.056 కేజీల గంజా యి 118 గంజాయి చె ట్లు, 173 మ త్తు టాబ్లెట్స్ సీజ్ చేసి కోర్టు ఉత్తర్వుల ప్రకారం నిర్మాను షంగా జనావాసానికి దూరంగా ఉ న్నటువంటి నార్కట్ పల్లి మండలం గుమ్మలబావి పోలీస్ ఫైరింగ్ రేంజ్ నందు నేడు జిల్లా యస్.పి, డ్రగ్ డి స్పోజల్ కమిటీ అధ్వర్యంలో నిర్వీర్యం చేశారు. ఎస్పీ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలోనే నల్ల గొండ జిల్లాను మాదకద్రవ్యాల రహి త జిల్లాగా చేయడమే లక్ష్యంగా జిల్లా పోలీసులు అక్రమ గంజాయి స రఫరా చేయు వారిపైన ప్రత్యేక ని ఘా పెడుతూ పట్టుబడి చేయడం జరిగింది. జిల్లా పరిధిలో అక్రమ గంజాయి, డ్రగ్స్ రవాణా మరియు వినియోగం అరికట్టడానికి కట్టుదిట్ట మైన చర్యలు తీసుకొంటున్నమని తెలిపారు. మత్తు పదార్థాల రవా ణా మీద ఎన్నొ దాడులు నిర్వహి స్తూ, ఎంతో మందిని అరెస్టు చేసి జై లు పాలు చేస్తూ కఠినచర్యలు తీసు కుంటున్నామని పేర్కొన్నారు. యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలినల్లగొండ జిల్లాలో యువతలో మత్తు పదార్థా ల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల కళాశాలల్లో పాఠశాలల్లో అవ గాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని ఎస్పీ తెలిపారు. తల్లిదం డ్రులు తమ పిల్లల జీవితం నాశనం చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవి తాలు నాశనం చేసుకోవద్దని, ఎవ రైనా అక్రమ గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పోలీ సులు నిరంతరం నిఘా ఉంటుంద న్నారు. ఎవరైన గంజాయి, డ్రగ్స్, ఇ తర మత్తు పదార్థాలను సరఫరా చే స్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నంబర్ 8712670266 కి స మా చారం తెలపాలని కోరారు. ఆయన వెంట అధికారులు తదితరులున్నారు.

## మల్హర్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**మల్హార్, సెప్టెంబర్ 11(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక గురువారం ఉదయం మండల కేంద్రమైన తాడిచెర్ల లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నూతన అధ్యక్షులుగా బుర్ర సుధాకర్ గౌడ్ (వార్త ) ఉపాధ్యక్షులుగా రాగం కుమార్ (స్టార్ 9 న్యూస్ చానెల్) ప్రధాన కార్యదర్శిగా ముడితనపెల్లి ప్రభాకర్ (సూర్య దినపత్రిక) కోశాధికారిగా జల్లారపు ప్రసాద్ (ప్రజాపక్షం) గౌరవ అధ్యక్షురాలుగా వీరమనేని సంపత్ రావు (మహన్యూస్ చానెల్) జాయింట్ సెక్రటరీ గా మాడుగుల నాగరాజు (ప్రజా జ్యోతి ) కార్యవర్గ సభ్యులుగా చొప్పరి రాజయ్య( జనంసాక్షి) లింగన్నపేట శ్రీనాథ్, (నినాదం) చింథం భాస్కర్,( అక్షర దర్బార్)రావుల ఆంజనేయులు, గడ్డం ప్రదీప్ ఎన్నికయ్యారు.

## స్థానిక గౌడ కులస్తులకు 15% వైన్‌షాపులు కేటాయించాలి



**మిర్యాలగూడ సెప్టెంబర్ 11(నినాదం):** మిర్యాలగూడ నియోజకవర్గం స్థానిక గౌడ కులస్తులకే 15% షాపులో కేటాయించాలని గురువారం తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందించారు. అనంతరం సంగం నాయకులు మాట్లాడుతూ కేటాయించిన వైన్ షాపులను ఇతర ప్రాంతాల వారికి కాకుండా నియోజకవర్గ గౌడ సంఘాలకే కేటాయించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గుండు శ్రీరాములు గౌడ్,సురకారపు ఉదయ భాస్కర్ గౌడ్,పెద్ది సైదులు గౌడ్ ఐతగోని సత్యం గౌడ్, పాండు గౌడ్,మహేష్ గౌడ్, పోల గాని మహేష్ గౌడ్,అంతటి రాములు గౌడ్ లక్ష్మయ్య గౌడ్,వెంకన్న గౌడ్, చౌగాని బిక్షం గౌడ్, ఏడుకొండలు గౌడ్, బెజవాడ దుర్గాప్రసాద్ గౌడ్, ఈశ్వర్ గౌడ్ నాగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణుల వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- **కలెక్టర్ ఈలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్11 (నినాదం):** గర్భిణి స్త్రీల వైద్య సేవల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గురువారం ఆమె నల్గొండ మండలం, రాములబండ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హై రిస్క్ ఏఎన్ సి కేసులు, కుక్క కాటుకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్, ఈడిడి క్యాలెండర్ ,ఆసుపత్రిలో మందుల అందుబాటు, మలేరియా,డెంగ్యూ పరీక్షల నిర్వహణ తదితరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతు హై రిస్క్ గర్భిణీ కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం వారికి వైద్య సేవలు అందించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రికి వస్తున్న జ్వరం కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పి హెచ్ సి లో అందుబాటులో ఉన్న మందులు , ఆంటీ రేబిస్ వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి ఆవరణ లో పరిశుభ్రతను పరిశీలిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అప్పజిపేటలో ఉన్న చందుపట్ల మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ విద్యార్థులకు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పెండింగ్ ఫీజు రియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

### మహాదేవపూర్‌లో ఏబివిపి ధర్నా



**మహాదేవపూర్, సెప్టెంబర్ 11(నినాదం):** పెండింగ్‌లో వున్నా8600కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలంటూ ఏబీవీపీ ఆధ్వర్యంలోవిద్యార్థులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాదేవపూర్ మండల శాఖ నగర కార్యదర్శి పేట సాయి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం పట్ల పేద మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందుల గురవుతున్నారు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ అనేది విద్యార్థుల హక్కు అనిఅది మీరు గుర్తుపెట్టుకోవాలన్నారు. విద్యార్థులు గోసలు పడుతుంటే ముఖ్యమంత్రి ఏమాత్రం చలనం లేకుండా వ్యవహరిస్తున్నాడని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నిర్వహిస్తూ రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను కేవలం మాటలతో మభ్యపెడుతూ రోజులు గడుపుతున్న ఆరోపించారు. విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్స్ మరియు విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో విద్యార్థి పరిషత్ పెద్ద ఎత్తున నిరసనలు ధర్నాలు నిర్వహిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయికిరణ్, మణికంఠ, వరుణ్ పాల్గొన్నారు.

## డ్యూటీలో అలసత్వం వహిస్తే సహించేది లేదు

### జీతాలలో కోత విధించాలి

### జిల్లా వైద్యాధికారులకు కలెక్టర్ ఆదేశం

### సామాజిక ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**మహాదేవపూర్, సెప్టెంబర్ 11(నినాదం):** విధులలో అలసత్వం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం మహదేవ్ పూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగుల హాజరు పట్టికను తనికి చేశారు, విధుల్లో వున్నా వైద్యులతో మాట్లాడారు. ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని, జనరల్ వార్డును, బ్లెడ్ స్టోరేజ్ యూనిట్ ను కలెక్టర్ తనిఖీ చేసి రోగులకు అందుతున్న సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంత మంది కాంట్రాక్ట్ వైద్యులు విధులకు హాజరు కాకుండా జీత భత్యాలు పొందుతున్నట్లు గుర్తించిన జిల్లా కలెక్టర్ అలాంటి వారి జీతాలలో కోతలు విధించాలని ఆసుపత్రి సూపరిన్డెంట్‌ను ఆదేశించారు. బ్లెడ్ స్టోరేజ్ యూనిట్ కు భవన నిర్మాణం పూర్తి చేశారని త్వరలో సిబ్బందిని నియమించి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అనంతరం బి.సి బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ వసతి గృహానికి కావలసిన ప్రహరీ గోడ నిర్మాణం, కిటికీలు, తలుపులు, మరమ్మత్తులు, మరుగుదొడ్ల మరమ్మత్తులు చేపట్టాలని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఆసుపత్రి సూపరిన్డెంట్ విద్యావతి, ఆర్.ఎం.ఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి.. బియ్యం అందజేత



**నల్లబెల్లి సెప్టెంబర్ 11(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో మూడుచెక్కలపల్లి గ్రామానికి చెందిన బీజేపీ మండల కార్యదర్శి పున్నం కృష్ణమూర్తి తల్లి నర్సమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, మృతురాలి దశ దిన కర్మ కార్యక్రమానికి కుటుంబానికి ఒక్క క్వింటాల్ బియ్యం బీజేపీ మండల నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి, భూక్యా మైభూ, గుర్రపు నరేష్ మండల కోశాధికారి మురికి మనోహర్ సీనియర్ నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు, కక్కెర్ల సమ్మయ్య, ఊటుకూరి చిరంజీవి యువ మోర్చా నాయకుడు తిమ్మాపురం శివ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సంఘం సేవలు అభినందనీయం

### ఆర్డీవో వేణుమాధవ్



**సూర్యాపేట ప్రతినిధి, సెప్టెంబర్ 11 (నినాదం):** ఎస్వి డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం సేవలు అభినందనీయమని సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్ అన్నారు. గురువారం కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేషులు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కర్నాటి కిషన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో చదువుకున్న అనంతరం కళాశాల అభివృద్ధికి కృషి చేయడం హర్షనీయమని అన్నారు. విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వడ్డానం శ్రీనివాస్, అశోక్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**కోదాడ, సెప్టెంబర్ 11(నినాదం):** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలతో పాఠశాల పనితీరును సమీక్షిస్తున్నారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీలతో అధికారులు అలర్ట్ అయ్యారు. గురువారం కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామంలో కలెక్టర్ ఉదయం 11 గంటల లోపే ప్రభుత్వ పాఠశాలలో తనిఖీ చేసి విద్యార్థులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయుల యొక్క హాజరు పట్టికను పరిశీలించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తమ చేతిరాతను ప్రాక్టీస్ చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో ఏం సాధించా లన్నా చదువు ద్రోహదపడుతుందని చదువు వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజేసి ప్రోత్సహించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ సూర్యనారాయణ ప్రధానోపాధ్యాయులు వసంత, ఆర్ఐ జగదీష్ అన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ అయితే పోటీ చేసేందుకు సిద్ధం



**కోదాడ, సెప్టెంబర్ 11(నినాదం):** మునగాల మండలం జడ్పిటిసి ఎస్సీ రిజర్వేషన్ అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమని సీనియర్ హైకోర్టు న్యాయవాది కుంభజడ చైతన్య అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలకు ఎన్నికల కమిషన్ సిద్ధమవుతుండగా మునగాల మండలంలో జడ్పిటిసి ఎస్సి రిజర్వేషన్ అయితే టికెటు ఆశిస్తున్నట్లు న్యాయవాది చైతన్య తన మనసులో మాటను వెల్లబుచ్చారు. ఇప్పటికే ఈ విషయం పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

### గోదావరి అర్బన్ బ్యాంకు మేనేజర్ అంతటి చిరంజీవి గౌడ్



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 12(నినాదం):** గోదావరిఅర్బన్ క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ శ్రీమతి రాజశ్రీ హేమంత్ పాటిల్ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకుని సుల్తానాబాద్ గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ అంతటి చిరంజీవి గౌడ్ ఆ ధ్వర్యంలో సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్ర భుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్,బిస్కట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. అనంతరం బ్యాంక్ మే నేజర్ చిరంజీవి గౌడ్ మాట్లాడుతూ,తమ బ్యాంక్ చైర్మన్ రాజశ్రీ పాటిల్ నిరుపేదలరోగులకు,ఆరోగ్యానికి ఉపయోగపడేలా ఉండాలని, ఇటీవలే లండన్ లో జరిగిన లోకమత్ అవార్డ్ అందుకోవడం జరిగిందని అన్నారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని అవార్డులు ద క్కాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ ఎరుకొండ తిరుపతి, ఫీల్డ్ ఆఫ్ సర్ గుండా రమేష్, కుమారస్వామి,వరలక్ష్మి,తేజ స్విని, ముల్కగురి అంజయ్య గౌడ్,ప్రవీణ్, నల్ల శ్రీని వాస్,వినయ్, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్‌జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడల్లో

## ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ

### అభినందించిన ఐపిఎస్ అధినేతలు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 11 (నినాదం):** ఎస్ జి ఎఫ్ జోనల్ క్రీడల్లో ఐపీఎస్ విద్యార్థుల ప్ర తిభను చాటారు. ఇటీవల సుల్తానాబాద్ జోనల్ ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీ ల్లో అండర్-14,17బాలికలు మొదటి బహుమతి, అండర్ -14,17 బాలురు మొదటి బహుమతి, వా లీబాల్ పోటీలలో అండర్ 14,17 బాలికలు మొద టి బహుమతి సాధించగా, అండర్ 17 బా లురు మొదటి బహుమతి సాధించారు. అలాగే ఖో-ఖో పోటీలలో అండర్-14,ఇయర్స్ బాలికలు మొదటి బహుమతి గెలుపొందగా అండర్-17 ఇ యర్స్ బాలికలు మొదటి బహుమతి గెలుపొందారు. అ థ్లెటిక్స్ అండర్ 14 బాలుర విభాగంలోఏం సంప్రీ త్ 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి బహు మతి,200 మీటర్లలో రెండవ బహుమతి, జి హర్ష వర్ధన్ 600 మీటర్ల పరుగు పందెంలో రెండవ బ హుమతి, అండర్ 17 బాలుర విభాగంలో 400 మీటర్ పరుగు పందెంలో బ్రాంచ్ మెడల్ సాధిం చారు. వీరిని ఐపీఎస్ అధినేతలు మాటేటి కృష్ణప్రి య, సంజీవ్ కుమార్ విద్యార్థులను అభినందిం చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు లు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ, స తీష్,మమత విద్యార్థిని పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో బెంగాలీ టీచర్లను నియమించాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 11 (నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలో బెం గాలీ టీచర్లను నియ మించాలని గురువారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సభ్యసాచి ఘోష్ కు వినతి పత్రం అందజేశారు. సిర్పూర్ నియోజకవర్గంలో బెంగాలీ భాషలో ప్రాథ మిక ఉపాధ్యాయులు లేక బెంగాలీ మాతృభాష గల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, బెంగాలీ అభ్యర్థులను ఉపాధ్యాయులుగా బెంగాలీ క్యాంపుల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో నియమించాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సభ్యసాచి ఘోష్ కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. త్వరలోనే సంబంధిత అధికా రులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరిస్తామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ఉద్దెర కాంగ్రెస్ X ఒరిజినల్ కాంగ్రెస్!





**జగిత్యాల ప్రతినిధి (నినాదం న్యూస్):** జాతీయ కాంగ్రెస్ పార్టీలో ఉద్దెర కాంగ్రెస్ ఒరిజినల్ కాంగ్రెస్ రెండు ఉంటాయా..? దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో ఉద్దెర కాం గ్రెస్ ఒరిజినల్ కాంగ్రెస్ అని రెండు పార్టీలు ఉన్నాయి. జగిత్యాల నియోజకవర్గం లో ఉద్దెర కాంగ్రెస్ వర్సెస్ ఒరిజినల్ కాంగ్రెస్ రెండు వర్గాలు గిల్లి కయ్యాలు పెట్టుకుంటున్నారు. కార్యకర్తలను ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని ఒక పట్టాన ఐకమత్యంగా ఉండనీయడం లేదు. అసలు ఉద్దెర కాంగ్రెస్ ఒరిజినల్ కాంగ్రెస్ కథ ఏంటో చూద్దాం...! తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ నుంచి పదిమంది ఎమ్మెల్యేలు కాం గ్రెస్ లోకి జంపయ్యారు.. పైసల కోసమే.. పరపతి కోసమే.. పదవుల కోసమే.. కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ పదిమందిలో జగిత్యాల నియోజకవర్గం వర్గానికి చెందిన బి ఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కూడ ఉన్నారు. ఇదే నియోజకవర్గంలో 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో కాంగ్రెస్ పార్టీ నమ్ముకుని ఉన్న జీవన్ రెడ్డి ఉన్నారు.. జీవన్ రెడ్డికి తెలియకుండానే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కండువా వంపారు. ఇక్కడ మొదలైంది ఒరిజినల్ కాంగ్రెస్ ఉద్దెర కాంగ్రెస్ రెండు పార్టీలుగా తయారయ్యాయి. బర్రె పిల్లి తోక తొక్కితే పిల్లి ఎలుకను టార్గెట్ చేయడమేంటి..? ఇది జీవన్ రెడ్డికే తెలియాలి. నియోజకవర్గంలో ఇదే పంచాయతీ నడుస్తుంది. స్థాని క ఎన్నికల సమీపిస్తున్న ఈ పంచాయతీ ఒడవడం లేదు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మంత్రులు అనేక మంది ఈ విధాన్ని సరి చెప్పలేక సైడ్ అయిపోయారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ అనుమతి లేకుండానే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పదిమంది ఎమ్మెల్యేలను చేర్చుకున్నది అసలు అవివేకమే అవుతుంది. మరి కాంగ్రెస్ పార్టీ అనుమతితో పదిమంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుంటే ఈ నియోజకవర్గంలో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకుల పరిస్థితి ఏంటి అనే అంశం పార్టీ ఆలోచించలేదని చెబుతున్నారు . సీనియరని ఎంపీ టికెట్ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గౌరవిస్తే మీకు ప్రజాదారణ లేక. ఓడిపోతే పార్టీ తప్పు కాదు కదా...! రాష్ట్ర క్యాబినెట్లో మంత్రులు చెబుతున్న మాట. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఒక జగిత్యాల నియోజకవర్గం లోనే ఈ పంచాయతీ రోజురోజుకు పొగ సూరుతుంది. రాష్ట్ర క్యాబినెట్ కే కాకుండా కార్యకర్తలకు కూడా తలనొప్పిగా మారింది. కొత్తగా మంత్రి పదవి లోకి వచ్చిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కూడా ఈ అంశం మింగుడు పడడం లేదు. జిల్లా కేంద్రానికి వచ్చినప్పుడల్లా ఈ సమస్య మంత్రికి తలనొప్పిగా మారింది. మిగతా క్యాబినెట్ మంత్రులు కూడా జగిత్యాల నియో జకవర్గం రావడానికి ముఖం చాటేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సమస్య ఇలానే పొగ సూరితే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక కాంగ్రెస్ పార్టీకి కత్తి మీద సామువుతుంది. ఒకరు ఎంపిక చేసిన అభ్యర్థులను ఇంకొకరు ఓడిస్తే పార్టీ పరిస్థితి ఏంటి? పిల్లుల కొట్లాట కు కోతి తీర్పు చెప్పినట్లు అవుతుందనేది స్పష్టమవుతుంది. ఈ సమస్యను సద్దుమణ చడానికి ఎవరు ప్రయత్నం చేసిన జెడిసి కొ దుతూనే ఉంది. కిమ్ కర్తవ్యం..? ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హైదరా బాద్ కేంద్రంగా జగిత్యాల రాజకీయ పావులను కదు పుతున్నారు. మొదటినుండి జీవన్ రెడ్డి ప్రాధాన్యతను తగ్గించడం కోసం తీవ్రంగా ప్రయత్నం చేసుకున్నట్లు తెలుస్తుంది. జిల్లా స్థాయి అధికారులు కూడా ఎమ్మెల్యే మాట కాదని ముందుకు నడవని పరిస్థితి. గత నెల రోజుల క్రితం లోకల్ బాడీ హౌసింగ్ బోర్డ్ అంశంలో కలెక్టర్ సంప్రదిస్తే జీవన్ రెడ్డి వెళ్లే అంతలోనే కలెక్టర్ విని విననట్టు వ్యవహరించడంలో కార్యకర్తలు నాయ కులు అసహనం వ్యక్తం చేశారు. కలెక్టర్ సత్యప్రసాద్ తీరుపై జీవన్ రెడ్డి మంత్రికి ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ కూడా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కనుసన్న లలో పనిచేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర క్యాబినెట్ లోవిప్పలేని సంజయ్ పట్టించుకోకుండా ఈ సమస్యను తేలతెల్చకుండావుతుంది. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కాంగ్రెస్ ముడిపడి ఉన్న జీవన్ రెడ్డి పరిస్థితి ఏంటి?.. ఢిల్లీ అధిష్టానం ఆదేసిస్తుందా..?.. వీటిని మాట్లాడతారా.? ఒక్క సమస్య వంద ప్రశ్నలు..?ఏది ఏమైనా పెద్దాయన చివరి అంకంలో మానసిక ప్రశాంతత లేకుండా చేసింది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ..!

## జిల్లాస్థాయి క్రీడలకు జడ్పీ హెచ్‌ఎస్ గర్రెపల్లి విద్యార్థులు

### అభినందించిన పాఠశాల హెచ్ఎం కవిత



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 11(నినాదం) :** జిల్లాస్థాయి క్రీడలకు గర్రెపల్లి జెడ్పీహెచ్ ఎస్ వి ద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవలసుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగి న జోనల్ సాయి క్రీడల్లో జడ్పీ.హెచ్.ఎస్ గర్రెపల్లి విద్యార్థులు అండర్ 17వాలీబాల్ బాలికల విభా గంలో మొదటి స్థానంలో అండర్ 17 బాలికల కబ డ్డీ విభాగంలో మొదటి స్థానంలో బాలుర విభాగం లో అండర్ 17 వాలీబాల్ మొదటి స్థానం, అథ్లెటి క్స్ లో తమ ప్రతిభనుకనబరిచి జిల్లా స్థాయికి ఎం పికయ్యారు.(అండర్ 17 వాలీబాల్ బాలికల వి భాగం లో టి. సమ్మక్క, టి. చంద్రకళ ,అండర్ 14 వాలీ బాల్ బాలికల విభాగంలో బి సాన్విక ,జె శ్రావణి, అండర్ 17 కబడ్డీ బాలికల విభాగం లో టి.సమ్మక్క అండర్ 17 వాలీబాల్ బాలుర విభా గంలో డి. ఆదిత్య ఆర్.అక్షయ్ ఏ. సాకేత్ కె .రా కేష్ అథ్లెటిక్స్ విభాగంలో టి .సమ్మక్క డిస్క్ తో లో ఏం.శ్రేష్ట 400 మీటర్స్ రన్నింగ్ లో అండర్ 14 విభాగంలో బి.సాన్విక డిస్కస్ త్రోలో జే .శ్రావణి లాంగ్ జంప్ లో బాలుర విభాగంలో జి.రిత్విక్ డిస్కో లో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థిని వి ద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఆ సియాబేగం ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె .కవిత ఉపాధ్యాయ బృందం అభినందనలు తె లిపారు.

## జూలపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సిపి

### పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటిన సి.పి అంబటి కిషోర్



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 11 (నినాదం)** రామగుండం కమిషనరేట్ పరిధిలోని వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం సీ.పీ.అంబటి కిషోర్ జూలపల్లి పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీ చేశారు.ఇందులో పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. సిబ్బంది చేస్తున్న డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించినారు.పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా శుభ్రంగా ఉంచా లని సూచించారు.రికార్డులను పరిశీలించారు. ఎస్ఐ సిబ్బందిని అడిగి తెలుసుకున్న సీపీ. పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ సమస్యలు చెప్పడానికి ఫిర్యాదుదారుల పట్ల మర్యాదతో మెదులుతూ వారి సమస్యలు కూలంకషంగా విని పోలీసుల పరిధిలో ఉన్నంతవరకు పరిష్కరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని వివరించారు. కేసులను త్వరితగతంగా చేదించా లని సూచించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సి.పి వెంట పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్,పెద్దపల్లి ఏ.సీ.పి. జి.కృష్ణ,సుల్తానాబాద్ సి.ఐ.జి. సుబ్బా రెడ్డి,ఉన్నారు.

# అటవీ అమరవీరులకు జోహార్లు

### కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్-11 (నినాదం):** పెద్దపల్లి జిల్లా అటవీ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ నివాళులు అర్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష తెలి పారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అటవీ అమరవీరుల సంస్కరణ దినోత్సవ కార్యక్రమంలోలి పాల్గొన్నారు.ఈ సందర్భంగా,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బంది జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అటవి శాఖ సిబ్బంది చేపట్టిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం అధ్యక్షునిగా కొత్తకొండ మల్లేశం గౌడ్

### -గౌడ సంఘం బలోపేతానికి కృషి





**సుల్తానాబాద్, సెప్టెంబర్ 11(నినాదం):** తొగర్రాయిగౌడ సంఘం అధ్యక్షునిగాకొత్తకొండ మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షుడిగా మామిడిరాజకొముర య్య గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సుల్తా నాబాద్ మండలం తొగర్రాయి గ్రామంలో గౌడ సం ఘం ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహిం చారు.ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడిగా కొ త్తకొండ మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షుడిగా మామిడి రాజ కొమురయ్య గౌడ్,కార్యవర్గ సభ్యులుగా బం డారి. నర్సయ్య,వూట్కూరి. రాజయ్య,లచ్చయ్య, వూట్కూరి. రాజయ్య, వంగ.మొండయ్య, బాలసా ని. సతీష్,వూట్కూరి.వెంకటేష్ లను సభ్యుల స మక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సంద ర్భంగా అధ్యక్షుడు కొత్తకొండ మల్లేశం మాట్లాడు తూ, గౌడ సంఘబలుపేతానికి కృషి చేస్తానని అ న్నారు.తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పోలీసులు మారకపోతే మంథని నుంచే ప్రళయం మొదలు

**దుద్దిళ్ల కుటుంబానికి పదవులు వస్తే పోలీసుల అరాచకాలు మొదలైతయ్**

**నేపాల్ ప్రభుత్వం ఆంక్షలు పెడితే ఏం జరుగుతుందో గమనించాలే**

**పోలీసులకు ఉద్యోగాలు ఇచ్చింది బారత రాజ్యాంగమని గుర్తించాలే**

**ప్రెస్‌మీట్‌లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**





**మంథని సెప్టెంబర్ 11 (నినాదం):** మంథని నియోజకవర్గంలో పోలీ సులు తీరు మారక పోతే మంథని నుంచే ప్రళయం మొదలు అవు తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హెచ్చరించారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లా డుతూ మం థని నియోజక వర్గంలో పోలీసుల అరాచకాలు పెరిగిపోతు న్నాయని, దుద్దిళ్ల కుటుంబానికి ఎప్పు డు పదవులు వస్తే అప్పుడు వాళ్ల నిజస్వరూ పాలను చూపిం చడం పరిపాటిగా మారింద న్నారు. దుద్దిళ్ల కుటుంబానికి వత్తాసు పలికే పోలీసులను ఇప్పటికే అనేకమార్లు అప్రమత్తం చేశామని ఆయన గుర్తు చేశారు. పోలీసుల్లో ఎస్సీలు, బీసీలు ఉన్నారని, వాళ్లను వాడుకుని కరివేపాకులా పడేయడం దుద్దిళ్ల కుటుంబానికి అలవాటేనని, వాళ్లకు ప్రేమ ఆప్యాయతలు ఉండ వని ఎదుటివారిపై మిమ్మల్ని ఉపయోగిం చుకునేందుకు వినియోగించుకున్నా రని ఆయన తెలిపారు. అయితే సోషల్ మీడియా విషయంలో పోలీ సులు, ప్రభుత్వం అత్యుత్సాహం చూపిస్తోం దని, ఇప్పటికే అనేక మందిపై కేసులు నమోదు చేశార న్నారు. ఇలాంటిదే నేపాల్లో యువత మా ఆకలి తీర్చాలని ఆలోచన చేయడం లేదని, మా ఆశీస్సులతో విలాసాలు గడుపుతు న్నారని సోషల్ మీడియాలో పోస్టు లు పెడితే అది జీర్ణించుకోలేని ప్రభు త్వం ఆంక్షలు పెట్టిందని, కానీ ప్రస్తుతం అ క్కడ ఎలాంటి పరిస్థితు లను ప్రభుత్వం ఎదు ర్కొంటుందో మనం చూస్తూనే ఉన్నామని అన్నా రు. అలాంటి పరిస్థితి మంథనిలో పునరావృతం కాకుండా పోలీసులు, ప్రభుత్వం, ముఖ్యంగా మంథని ఎమ్మెల్యే కళ్లు తెరువాలన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అక్రమ కేసులు పెడుతున్నారని, నల్లబాలు అలియాస్ శశిధర్ అనే వ్యక్తి ప్రభుత్వంపై కాంగ్రెస్ పాలన రాష్ట్రానికి చీడపురుగులాంటిదని వ్యాఖ్యానిస్తే అతనిపై కేసు లు పెట్టి అరాచకం చేసిండ్లని తెలిపారు. ఈ విష యంలో హైకోర్టు ఆ కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చిందని, తొమ్మి ది రాష్ట్రాల్లో కేసులను పరిశీ లిస్తే కేసులన్నీ కానిస్టేబుళ్లు ఎఫ్ఐఆర్ చేస్తున్నా రని తేలిందని ఇది అవమా నకరమని హైకోర్టు వెల్లడించింద న్నారు. ఎవరిమీదనైతే ఆరోపణలు చేస్తరో ఆ వ్యక్తి స్వయంగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పిందన్నారు. హై కోర్టు తీర్పు వెలువరించిన క్రమం లో మంథని పోలీసుల్లో మార్పు రావాలన్నారు. బారత రాజ్యాంగం మాత్రమే మీకు ఉద్యోగాలు ఇచ్చిం దని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమో రేవంత్‌రెడ్డో దుద్దిళ్ల శ్రీధర్‌బాబో మీకు ఉద్యోగాలు ఇవ్వలేదని విష యాన్ని గుర్తించాలన్నారు. పోలీ సులు జైలుకు పోతే దుద్దిళ్ల శ్రీధర్ బాబో ఆయన సోదరుడు జోకర్ శ్రీనో వచ్చి కాపాడరని ఆయన స్ప ష్టం చేశారు. ఈనాడు యూరియా కోసం రైతులు నానా తంటాలు పడుతున్నారని, యూరియా బస్తాల ను కాంగ్రెస్ నాయకులకు ఇచ్చి రైతులను గోస పెడుతున్న దుద్దిళ్లపై కేసు పెట్టాలన్నారు. ఆనాడు ఆడ వాళ్ల మీటింగ్‌లకు పోయి బెల్ట్‌షా పులు బంద్ చేయిస్తం, 500బోనస్ ఇస్తమని, అవసరమైతే సోనియమ్మ దగ్గరకు పోతామని గొప్పలు చెప్పుకున్నారని, వాటిని అమలు చేయడంపై దృష్టిపెట్టాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మ పేరున ఒక మొక్క




**ధర్మారం సెప్టెంబర్ 11 ( నినాదం) :** యువశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో " ఏక్ పేడ్ మాకే నామ్" అనే కార్యక్రమంలో భాగంగా ఈరోజు మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజకుమార్ పాల్గొన్నారు. యువశక్తి యూత్ చేపట్టిన ఈ కార్యక్రమం గురించి ఆయన మాట్లాడుతూ చెట్టు యొక్క ప్రాముఖ్యత ఎంతో సమాజానికి ఉన్నదని జీవరాశి మునగడకు భూమిపైన ఉష్ణోగ్రతలు పెరగకుండా ఉండడానికి స్వచ్ఛమైన గాలి కోసం సకాలంలో వర్షాలు కురవాలన్న చెట్లు పెంచడం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వ్యాసరచన పోటీ ఉపన్యాస పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మహేష్ . కార్యదర్శి సిద్దార్థ రాహుల్ అనుదీప్ యూత్ సభ్యులు ఇర్ఫాన్ రాకేష్ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి వ్యక్తి మృతి



**ధర్మారం సెప్టెంబర్ 11 (నినాదం) :** మండలంలోని పెరకపల్లె గ్రామానికి చెందిన వ్యక్తి పశువుల మేత కోసం గడ్డి కోస్తూ ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసు కుంది ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పేరుకపల్లి కి చెందిన గుండేటి మల్లేశం, (43) గడ్డి కోయడానికి వెళ్ళి ఎంత సేపటికి రాక పోయే సరికి అతని భార్య లత వెతుకుతు, అదే గ్రామానికి చెందిన బత్తుల రాజమల్లవ్వ పొలం దగ్గర చూడగా బావి ఒడ్డున గడ్డి కోస్తూ ప్రమాదవశాత్తు జారీ పడి ఈత రాకపోవడం వలన నీటిలో మునిగి చనిపోయినాడు. అని మృతుడి భార్య లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని. మృతునికి కొడుకు , కూతురు సంతానం ఉన్నట్లు ఎస్ఐ తెలిపాడు.

## మాజీ ఎమ్మెల్యేకు సింగరేణి నిర్వాసితుల మొర



**మంథని సెప్టెంబర్ 11 (నినాదం):** సింగరేణి ఓసీపీ విస్తరణలో బాగంగా రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో నిర్వాసితులకు పూర్తిస్థాయి పరిహారం చెల్లించకుండా ఇండ్ల కూల్చివేతపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు నిర్వాసితులు మొరపెట్టుకున్నారు. గురువారం లద్నాపూర్‌లో మాజీ సర్పంచ్ బడికెల విజయశ్రీనివాస్ ఇంటిని మరియు మరి కొంతమంది ఇండ్లను కూల్చివేయగా వారిని కలిసి వివరాలు తెలుసుకున్నారు. సింగరేణి సంస్థ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తాళం వేసి ఉన్న ఇండ్లను సైతం కూల్చివేస్తోందని, ఇండ్లకు సంబంధించిన పరిహారం ఇప్పటి వరకు చెల్లించలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై సంబంధిత సింగరేణి అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు.

## వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

### పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్

### ఇండ్ల స్థలాల లక్ష్య సాధనే ధ్యేయం







**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 11(నినాదం):** పెద్దపల్లి వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ అన్నారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు విడుతల వారిగా ఇండ్ల స్థలాల లక్ష్య సాధనే ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు. స్థానిక రిక్రియేషన్ క్లబ్‌లో గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఎన్నికల నామినేషన్‌లు, ఉపసంహరణలు జరగా, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గుడ్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షులుగా బెజ్జంకి నరేష్, తిర్రి తిరుపతి గౌడ్, కోశాధికారిగా ఆరెల్లి మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా జంగిలి రాజు యాదవ్, సహాయ కార్యదర్శులుగా అర్కూట మల్లేష్ యాదవ్, కత్తెర్ల తిరుపతి యాదవ్ , అనకట్ల ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా మర్రి సతీష్ రెడ్డి , తిర్రి శంకర్, సంకె రాజు , నాగిశెట్టి శ్రీనివాస్, కొయ్యడ తిరుపతి, సాబీర్ పాషా,, తిర్రి సుధాకర్ గౌడ్, మాచర్ల వంశీక్రిష్ణ, నగునూరి శ్రీనివాస్, తూర్పాటి శ్రీనివాస్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎర్రోజు వేణుగోపాల్, సహాయ అధికారులు బందెల రాజశేఖర్, తంగళ్ళపల్లి మధుసూధన్ వెల్లడించారు. ఈ మేరకు నూతన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

### కాంగ్రెస్ ఇచ్చిన హామీలను

## వెంటనే అమలు చేయాలి

### బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



**చెన్నూరు సెప్టెంబర్ 11 (నినాదం):** చెన్నూరు మున్సిపాలిటీ అప్పుడే మంచిగుండే కార్య క్రమానికి ముఖ్య అతిథిగా చెన్నూర్ నియోజకవర్గ ఇం చార్జ్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ వచ్చిన అనం తరం మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజా పాలనపై ప్రజలకు అపారమైన నమ్మకం కల్పించి అనంతరం కింద 420 హామీలతో గద్దెనెక్కి నేను ప్రజలకు ఇవ్వకపోగా ఇంక మాది ప్రజాపాలనని ఢిల్లీ టు హైదరాబాద్ అని యాత్రలు చేసుకుంటా ఉంటుండు తప్పితే హైడ్రా పేరుతో అనేక పేద ప్రజల ఇల్లు కూలగొట్టి పేద ప్రజలపై దండయాత్ర చేస్తున్నాడు కనుక మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆయన అన్నారు.

## అటవీ అమర వీరులకు నివాళులు



**చెన్నూరు సెప్టెంబర్ 11(నినాదం):** జైపూర్ మండల అడవుల రక్షణ కు పాటుపడి అమరులైన అటవీ అధికారు లకు, సిబ్బందికి నివాళులు అర్పించారు. గురు వారం అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ(టీజీ ఎఫ్ డీసీ) ఆధ్వర్యంలో జైపూర్ లోని నీలగిరి ప్లాంటేషన్ లో జరిగిన కార్యక్రమంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరులైన అటవీ అధికారులు, సిబ్బంది చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి మాట్లాడుతూ అడవుల రక్షణకు అందరూ సహకరించాలని, తద్వారా పర్యావరణానికి మేలు చేసిన వారవుతారన్నారు. ఈ కార్యక్రమం లో టీజీ ఎఫ్ డీసీ డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి తో పాటు మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ జె. నరేష్, వాచర్ లు, సిబ్బంది పాల్గొన్నారు....

# హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి పొన్నం

**హుస్నాబాద్ అభివృద్ధి చేయడానికి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు**
**2 కోట్ల రూపాయలు తో పల్లె చెరువు అభివృద్ధికి శంకుస్థాపన చేసుకోవడం జరిగింది**





**హుస్నాబాద్ సెప్టెంబర్ 11 (నినాదం) :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ బంజేరుపల్లి గ్రామంలో 2.47 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో బంజేరుపల్లి నుండి పందిల్ల వయా గొల్లపల్లి వరకు పిఆర్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు పొట్లపల్లి నుండి పచ్చేద వరకు 2.07 కోట్ల రూపాయల వ్యయంతో పిఆర్ రోడ్డు కి శంకుస్థాపన చేశారు. హుస్నాబాద్ టౌన్ లో 2 కోట్ల రూపాయల వ్యయంతో పల్లె చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు..హుస్నాబాద్ పట్టణంలో 3 కోట్ల రూపాయలు వ్యయంతో హుస్నాబాద్ మున్సిపాలిటీ లోని శ్రీ చైతన్య స్కూల్ నుండి పెట్రోల్ పంపు వరకు సెంట్రల్ మీడియం అవెన్యూ ప్లాంటేషన్ అభివృద్ధి మరియు సుందరీకరణ స్వాగత తోరణాల నిర్మాణం కోడెక్స్ అభివృద్ధి సుందరీకరణ చేయుటకు శంకుస్థాపన చేశారు హుస్నాబాద్ బస్ స్టేషన్ ఆవరణలో 1930 నిజాం కాలం నాటి ఆల్బియన్ బస్ ను ప్రారంభించారు..కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి,అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,ఇతర అధికారులు, ముఖ్య నేతలు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ .. హుస్నాబాద్ బస్టాండ్ పరిసరాల్లో ఉన్న ఖాళీ స్థలం లో జంక్షన్ అభివృద్ధి కొరకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్,ఆర్టీసీ ఉద్యోగులు కలిసి హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో 1932 నాటి నిజాం నవాబు ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్ మోడల్ ను ఇక్కడ ప్రారంభించుకోవడం జరిగింది . హుస్నాబాద్ వాళ్ళు అన్ని రకాల అభివృద్ధి టూరిజం ,విద్య, ఇండస్ట్రియల్ ,అగ్రికల్చరల్, ఉద్యోగ కల్పనకు సంబంధించి మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయడంలో భాగంగా హుస్నాబాద్లో సెంట్రల్ లైటింగ్ ఫౌండేషన్ , జంక్షన్ డెవలప్మెంట్ కొరకు 3 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగింది 2 కోట్ల రూపాయలు తో పల్లె చెరువు అభివృద్ధి కి శంకుస్థాపన చేసుకోవడం జరిగింది నాలుగు జిల్లాల మధ్యలో ఉన్న కరీంనగర్ ,సిద్దిపేట, హనుమకొండ జనగాం జిల్లాలకు మధ్యలో ఉన్న హుస్నాబాద్ అభివృద్ధి చేయడానికి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయడం జరిగింది గౌరవెల్లి ప్రాజెక్టు, ఇండస్ట్రియల్ పార్కు, మహాసముద్రం గండి టూరిజం ప్రాజెక్ట్ సర్దార్ సర్వాయి పాపన్న నిర్మించిన ఎల్లమ్మ గుడి, పొట్లపల్లి శివాలయం ఇందులో భాగమై ఈ ప్రాంతమంతా అభివృద్ధి అయ్యేలా కార్యాచరణ తీసుకున్నాం అన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్‌ను సన్మానించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్, సెప్టెంబర్ 11(నినాదం) :** కరీంనగర్: గత ఆదివారం కరీంనగర్ లో ఓ మహిళ ఆటోలో మరచిపోయిన నాలుగు తులాల బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్ ను తిరిగి ఇచ్చి నిజాయితీ చాటుకున్న తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కనకం రాజేందర్ 40 ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ అభినందించి, సన్మానించారు.వేములవాడ నుండి కరీంనగర్ కు వచ్చిన ఒక మహిళ గీతాభవన్ వద్ద ఆటో దిగి ఆసుపత్రికి బయలుదేరిన క్రమంలో తన బ్యాగ్ ను ఆటోలో మరిచిపోయింది. బ్యాగ్ ను గమనించిన ఆటో డ్రైవర్ రాజేందర్ వెంటనే ఆమెను దింపిన స్థలానికి తిరిగి వెళ్లి బ్యాగ్ ను అప్పగించారు. బ్యాగ్ లో నాలుగు తులాల బంగారు ఆభరణాలు, కొంత నగదు ఉన్నట్లు సదరు మహిళ తెలిపారు. తన కుటుంబంలో ఒకరు అనారోగ్యంతో ఉన్నందున, ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టడానికి తీసుకెళ్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ రాజేందర్ నిజాయితీని గుర్తించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్. గురువారం కమిషనర్ కార్యాలయానికి పిలిపించి శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మద్దెల రాజేందర్, పదాల రాజమౌళి తో పాటు పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (నినాదం) :** ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన నిర్మాణాలు ఇంకా మొదలు పెట్టని లబ్ధిదారులతో గ్రౌండింగ్ చేయించే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సీజనల్ వ్యాధులు, ఇందిరమ్మ ఇండ్లతో సహా తదితర అంశాలపై కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి ఎంపీడీవోలతో వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా మున్సిపాలిటీల లో చాలా నెమ్మదిగా గ్రౌండింగ్ సాగుతోందని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వార్డు ఆఫీసర్లతో లబ్ధిదారులందరినీ పిలిపించి గ్రౌండ్ చేసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ఎంపీడీవోలు ఏపీఎంలతో సమన్వయం చేసుకొని లబ్ధిదారులకు స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు ఇప్పించే సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు.ఇక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మున్సిపాలిటీలు, గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు చురుగ్గా నిర్వహించాలని పేర్కొన్నారు. ఇటీవల డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు.ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించి తెలియజేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో, గ్రామాల్లో తాగునీటి ట్యాంకులు వారానికి ఒకసారి లేదా పది రోజులకు ఒకసారి శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్యాంకులకు సంబంధించి క్లీనింగ్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని సూచించారు. ఎంపీడీవోలు అందరూ తమ పరిధిలోని సంక్షేమ గురుకుల విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీలు చేయాలని, అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తమదృష్టికి తీసుకురావాలని కోరారు. ఆయా విద్యా సంస్థల్లో నీరు నిల్వ ఉండే ఆస్కారం లేకుండా పిచ్చి గడ్డిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, హౌసింగ్ డిఈ విఠోబా, డి డబ్ల్యు ఓ సుధారాణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గురుకుల విద్యాసంస్థలకు సన్నబియ్యం సరఫరా అయ్యేలా చూడాలి

**జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (నినాదం) :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ గురుకుల విద్యాసంస్థలకు నాణ్యమైన సన్న బియ్యం మాత్రమే సరఫరా అయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల సంస్థ డిఎం జగన్ తో కలిసి అన్ని సంక్షేమ గురుకుల విద్యాసంస్థల డీసీవోలతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంక్షేమ గురుకుల విద్యాసంస్థలకు నాణ్యతలేని బియ్యం వస్తే వాటిని వెంటనే వెనక్కి పంపించేయాలని సంక్షేమ గురుకులాల అధికారులకు సూచించారు.ఈ విషయంపై ఆయా వసతి గృహాల ఇన్చార్జిలకు గట్టిగా సూచించాలని తెలియజేశారు. బియ్యం విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే గురుకులాల ఇన్చార్జులు, డీసీవో లు వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతలేని బియ్యాన్ని విద్యార్థులకు పెట్టడానికి వీలు లేదని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ అధికారి అఫ్జలుద్దీన్, డిసీజీవో శుభ లక్ష్మి, డిసిఒలు ఇతర అధికారులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** అభివృద్ధి పనుల్లో అలసత్వంవహిస్తే చర్యలు తప్పవని, ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాలు నిర్మాణంలో జాప్యం చేసే కాంట్రాక్టర్లుకు నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య కళాశాల, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నిర్మాణ పనులు, వైద్య సిబ్బంది సమయ పాలన, ఖాళీ పోస్టులు భర్తీ తదితర అంశాలపై పంచాయతి రాజ్, టిజిఎంఐడిసి, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఆసుపత్రిలో గోడలపై గుట్కా, ఉమ్మి వేస్తున్నారని, దాని వల్ల అపరిశుభ్రంగా ఉంటుందని, వైద్య సేవలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పరిశుభ్రత పాటించాలని తెలిపారు. నిర్మాణంలో వచ్చే వ్యర్థాలు ఎప్పటి కపుడు తొలగించాలని సూచించారు. ప్రధాన ఆసుపత్రిలో విద్యుత్తు టు ఫేస్ నుండి త్రి ఫేస్ కు మార్చాల్సి ఉందని ప్రతిపాదనలు ఇవ్వాలని తెలిపారు. ఆసుపత్రి భవనాలు నిర్మాణంలో జాప్యం జరిగే కాంట్రాక్టర్లు కు నోటీసులు జారీ చేయాలని, స్పందించకపోతే బ్లాక్ లిస్టులో పెట్టాలని తెలిపారు. మహాదేవపూర్ ఆసుపత్రిలో ప్రసూతి వైద్యులు నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రిటికల్ కేర్ కేంద్రం నిర్మాణంలో జాప్యం జరుగుతుందని, ఇప్పటికే 2 నోటీసులు జారీ చేశామని పనులు ప్రారంభించకపోతే మళ్ళీ నోటీసు జారీ చేసి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గత సంవత్సరం పూర్తి కావాల్సి ఉందని ఇప్పటికే సంవత్సరం దాటి పోయిందని చర్యలు తీసుకోవాలని తెలిపారు. చాలా ప్రాధాన్యత పనులని జాప్యం చేయొద్దని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా రాజేంద్రప్రసాద్, టిజిఎంఐడిసి ఈఈ కె ఎస్కె ప్రసాద్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, అదనపు వైద్యాధికారి డా శ్రీదేవి, ఆసుపత్రుల సమన్వయ అధికారి డా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



NINADAM CINEMA

## సిద్దూ జొన్నలగడ్డ.. తెలుసుకదా టీజర్ విడుదల




యువ హీరో సిద్దు జొన్నల గడ్డ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తెలుసు కదా. ఈ సినిమాకు పాపులర్ స్క్రీన్ రైటర్ కోన వెంకట్ సోదరి నీరజ కోన దర్శకత్వం వహిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అక్టోబర్ 17న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను వదిలారు మేకర్స్. ఈ సినిమాలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి, టాలీవుడ్ బ్యూటీ- రాశి ఖన్నా కథానాయికలుగా నటించబోతున్నారు. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి యువరాజ్ సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్నాడు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు.

## ఐశ్వర్య ఫోటోలు వాడడానికి లేదు

**వాడితే కఠిన చర్యలు తప్పవన్న కోర్టు**



ఇకపై ఐశ్వర్య అనుమతి లేకుండా ఆమె ఫొటో లు వాడడానికి వీల్లేదని న్యాయస్థానం ఆదేశించింది. ఐశ్వర్య ఫొటోలు దుర్వినియోగం చేయడం వల్ల ఆమెకు ఆర్థికంగా నష్టం కలిగించడమే కాకుండా ఆమె గౌరవం, ప్రతిష్ఠ ను దెబ్బతీసిన ట్లేనని కోర్టు పేర్కొంది. ఈమేరకు ఆమె ప్రచార, వ్యక్తిగత హక్కులకు రక్షణ కల్పిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ ఎవరైనా విడితే కఠిన చర్యలు తప్పవని ఢిల్లీ హైకోర్టు హెచ్చరించింది. అనుమతి లేకుండా తన ఫొటోలు వాడుతున్నా రంటూ ఇటీవల నటి ఐశ్వర్యారాయ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ కేసులో గురువారం న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఐశ్వర్య పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. అందులో గుర్తించిన యూఆర్ఎల్‌లను తొలగించి బ్లాక్ చేయాలని ఇ-కామర్స్ వైబ్‌సైట్‌లను, గూగుల్ సహా ఇతర ఫార్మ్‌లను ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. నోటీ-సులు అందిన 72 గంటల్లోపు పిటిషన్‌లో ఐశ్వర్య పేర్కొన్న యూఆర్ఎల్ బ్లాక్ చేయాలని పేర్కొంది. ఆ యూఆర్ఎల్స్‌ను ఏడు రోజుల్లో బ్లాక్ చేసేలా ఆదేశాలివ్వాలని కేంద్ర ఐటీ-, సమాచార శాఖకు కోర్టు సూచించింది. ఈ కేసులో తదుపరి విచారణ జనవరి 15న జరగనుంది. ఇక ఇదే విషయంపై ఐశ్వర్య భర్త, నటు-డు అభిషేక్ బచ్చన్ కూడా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

## అగ్ర కథానాయకుడి పాటకు కొరియోగ్రఫీ

**జీవిత కల నెరవేరిందన్న విజయ్**



అగ్ర కథానాయకుడు చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ చేయాలని ప్రతి డ్యాన్సర్‌కు ఉంటుంది. 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో తనకు ఆ కల నెరవేరిందని పొలాకి విజయ్ అన్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న మూవీలో నయనతార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీకి సంబంధించిన ఓ పాటను చిత్రీకరించే పనిలో టీమ్ ఉంది. ఈ పాటకు కొరియోగ్రఫీ చేసే అవకాశం విజయ్‌కు రావడంతో ఎక్స్ వేదికగా భావోద్వేగ పోస్ట్‌ను పెట్టారు. చిన్నప్పటి కల..ఎవరి డ్యాన్స్ చూసి పెరిగానో.. ఎవరి స్టెప్స్ చూసి డ్యాన్స్ మీద ఇష్టం కలిగిందో.. ఎవరి డ్యాన్స్ చూసి నేను ఇండస్ట్రీకి వెళ్లాలి అని అనుకున్నానో.. ఎవరి డ్యాన్స్ చూసి నాకు ఆయనతో ఒక ఛాన్స్ వస్తుందా? అని ఫీలయ్యానో.. అలాంటి డ్యాన్స్‌కు దేవుడైన వన్ అండ్ ఓన్లీ మెగాస్టార్ చిరంజీవి గారికి నేను కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడం నాకు దేవుడిచ్చిన పెద్ద గిఫ్ట్. 2025 నా జీవితంలో ఒక పెద్ద మలుపు. ఈ రోజు మా బాస్‌తో పనిచేసే అవకాశం రావడానికి కారణం అనిల్ రావిపూడి సర్, సుస్మితగారు, సాహు గారు. మీ సహకారానికి ధన్యవాదాలు. ఇది మర్చిపోలేని బహుమతి. మీకెప్పటికీ రుణపడి ఉంటాను. సమీర్ సర్ సహకారానికి కూడా ధన్యవాదాలు. ప్రతి ఒక్క డ్యాన్సర్ కల బాస్‌తో కలిసి పనిచేయడం. మా అమ్మానాన్నలకు కూడా ఆయనంటే అభిమానం. వారి ఆశీస్సులు ఉండటం వల్ల నేను ఈరోజు ఆయన వరకూ చేరుకున్నానని భావిస్తున్నా. చిరంజీవి సర్ మీ ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేను. అని విజయ్ పేర్కొన్నారు. వచ్చే సంక్రాంతి కానుకగా సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## రంగీలా రీ రిలీజ్‌ను ప్రకటించిన రామ్‌గోపాల్ వర్మ




బాలీవుడ్ కల్ట్ క్లాసిక్ సినిమాలలో ఒకటైన 'రంగీలా' సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించాడు ఆ చిత్ర దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. ఈ సినిమా విడుదలై సెప్టెంబర్ 8 నాటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ 'అల్ట్రా మీడియా' ఈ సినిమాను త్వరలోనే 4కే వెర్షన్‌లో రీ రిలీజ్ చేయబోతుందని వర్మ సోషల్ మీడియా వేదికగా తెలిపాడు. రంగీలా' సినిమా 1995లో విడుదలై బాక్సాఫీస్ వద్ద విజయం సాధించింది. ఈ సినిమాలో అమీర్ ఖాన్, ఊర్మిళ మాతోండ్కర్, జాకీ ష్రాఫ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమాతోనే ఏ.ఆర్. రెహమాన్ బాలీవుడ్‌కి సంగీత దర్శకుడిగా పరిచయమయ్యారు. ఈ చిత్రానికి ఆయన అందించిన పాటలు అప్పట్లో సంచలనం సృష్టించాయి. అయితే ఈ సినిమా మళ్లీ థియేటర్లలో ఎప్పుడు విడుదలవుతుందనేది ఇంకా స్పష్టంగా తెలియదు, కానీ అక్టోబరులో రీ-రిలీజ్ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

## నువ్వు యాక్షన్ హీరో అవుతావ్

**కార్తికేయన్‌కు తలైవా ప్రశంసలు**




శివకార్తికేయన్‌పై అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రశంసలు కురిపించారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శివకార్తికేయన్ నటించిన 'మదరాసి' ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి ఆదరణ సొంతం చేసుకుంటోంది. తాజాగా ఈ సినిమా చూసిన రజనీ చిత్రబృందాన్ని అభినందించారు. ఈ విషయాన్ని తెలుపుతూ శివకార్తికేయన్ పోస్ట్ పెట్టారు. తాను దైవంగా భావించే తలైవా నుంచి ప్రశంసలు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సినిమా బాగుంది. నీ నటన మరో స్థాయిలో ఉంది. అద్భుతంగా నటించావు. మదరాసి నాకు చాలా నచ్చింది. నువ్వు యాక్షన్ హీరో అయిపోతావు. నా దీవెనలు నీకు ఎప్పుడూ ఉంటాయి' అంటూ తన ట్రేడ్‌మార్క్ చిరునవ్వుతో రజనీకాంత్ నన్ను ప్రశంసించారు. నా దైవం నుంచి అభినందనలు అందుకోవడం ఆనందంగా ఉందని శివకార్తికేయన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ సినిమా విడుదలైన అనంతరం కోలీవుడ్ సినీ ప్రముఖులు దీన్ని ప్రశంసిస్తూ ఎక్స్ వేదికగా చిత్రబృందానికి అభినందనలు తెలిపారు. దర్శకుడు శంకర్, లింగుస్వామి 'మదరాసి'పై రివ్యూ ఇచ్చారు.మదరాసి కథేంటంటే...తమిళనాడులో తుపాకీ సంస్కృతిని అలవాటు- చేసి సొమ్ము చేసుకోవాలనేది ఒక సిండికేట్ పన్నాగం. విరాట్ (విద్యుత్ జమ్వాల్), చిరాగ్ (షబీర్ కల్లరక్కల్) అనే ఇద్దరు స్నేహితుల్ని రంగంలోకి దించి ట్రక్కులకొద్దీ ఆయుధాల్ని తరలిస్తుంది. అవన్నీ ఓ ఫ్యాక్టరీకి చేరుతుండగా ఎన్.ఐ.ఎ.కి తెలుస్తుంది. ప్రేమ్‌నాథ్ (బిజు మేనన్) నేతృత్వంలోని ఎన్.ఐ.ఎ. ఆపాలని ప్రయత్నించినా అది సాధ్యం కాదు. దాంతో ఆయుధాలు నిల్వ ఉంచిన ఫ్యాక్టరీ మొత్తాన్ని పేల్చివేయాలనే ఒక ఆపరేషన్‌కి నడుం బిగిస్తుంది ఎన్.ఐ.ఎ. అయితే ఈ ఆపరేషన్ అంత సులభమైనదేమీ కాదు. ఒకరి ప్రాణాల్ని పణంగా పెట్టాల్సిందే. సరిగ్గా అదే సమయంలో ఆత్మహత్య చేసుకోవాలనుకున్న రఘురామ్ (శివకార్తికేయన్)ను ప్రేమ్‌నాథ్ కలుస్తాడు. ప్రాణాల్ని ఏమాత్రం లెక్కచేయని రఘురామ్‌ని ఈ ఆపరేషన్‌లోకి తీసుకురావాలని నిర్ణయిస్తాడు. మరి ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తయిందా? అసలు రఘురామ్ ఎవరు? అతనికి ప్రాణాలంటే లెక్కలేనితనం ఎందుకు? మాలతి (రుక్మిణీ వసంత్)తో అతనికి ఉన్న సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరకెక్కించారు.



## నేడు థియేటర్లలోకి మిరాయ్ మూవీ

'హను-మాన్' చిత్రంతో నటుడిగా దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందాడు తేజ సజ్జా సూపర్‌హీరో మూవీ 'మిరాయ్' తో మరోసారి ప్రేక్షకులకు కొత్త అనుభూతి పంచేందుకు సిద్ధమ య్యాడు. ఈ సినిమా ఈ నెల 12న విడుదల కానుంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ విజువల్స్‌తో సినీ ప్రియుల్లో అంచ నాలు పెంచింది. రాముడి పాత్రలో స్టార్ హీరో నటించా రంటూ ప్రచారం జరగ్గా, ఏఐ సాయంతో ఆ క్యారెక్టర్ రూపొందించారని మరోవైపు రూమర్లు వచ్చాయి. ట్రైలర్‌లో రాముడిని పూర్తిగా చూపించని చిత్ర బృందం థియేటర్లలోనే ప్రేక్షకులకు ఆ సర్‌ప్రైజ్ ఇవ్వ నుంది. తనకు బాల్యం నుంచీ సోషియో ఫాంటసీ చిత్రాలంటే ఇష్టమని తేజ చెప్పాడు. నిజ జీవితంలో చేయలేని మ్యాజిక్స్‌ను తెరపై చూపించడంలో థ్రిల్ ఉంటుందని పేర్కొన్నాడు. మిరాయ్ అంటే భవిష్య త్తుపై ఆశ అని తెలిపాడు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో మంచు మనోజ్ విలన్‌గా కొత్త కోణాన్ని ఆవిష్కరించనున్నారు. శ్రియ కీలక పాత్ర పోషిం చారు. రితికా నాయక్ హీరోయిన్.

## నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలవుతున్న సయారా




బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకున్న సైయారా చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ- వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం సెప్టెంబర్ 12 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు- ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాకు మోహిత్ సూరి దర్శకత్వం వహించగా.. ఆహాన్ పాండే, అనిత్ పడ్డా హీరో హీరోయిన్‌లుగా నటించారు. ఆషిఖీ 2, ఎక్ విలన్ వంటి బ్లాక్ బస్టర్ల తర్వాత మోహిత్ సూరి దర్శకత్వంలో ఈ సినిమా రావడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే జూలై 18న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఆ అంచనాలను అందుకుంటూ బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించింది. మొదటిరోజు నుంచే భారీ కలెక్షన్లు రాబడుతున్న ఈ చిత్రం ఇటీవల రూ.581 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టినట్లు- చిత్రబృందం యష్‌రాజ్ ఫిలిమ్స్ ప్రకటించింది. ఈ సందర్భంగా సరికొత్త రికార్డును అందుకుంది. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చి అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా ఈ సినిమా నిలిచింది. కేవలం ఇండియాలోనే రూ.400 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించగా.. వరల్డ్ వైడ్‌గా రూ.169 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. మరోవైపు ఈ సినిమా ఓటీటీ రానుడటంతో ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787